

# అంతిమ సత్యపు మధుర స్వరాలు

# MELODIES OF ULTIMATE TRUTH



కస్తూరి బెహాన్


అంతిమ సత్యపు మధుర స్వరాలు
MELODIES OF ULTIMATE TRUTH
కస్తూరి బెహన్

వ్యక్తిగత వినియోగం కొరకు మాత్రమే

కస్తూరీ బెహెన్ పుస్తకాల కొరకు

K. రామదాస్ - 9440652774

K. సుదర్శన్ - 9247805058

సంప్రదించగలరు.

# అంతిమ సత్యపు మధుర స్వరాలు

# अन्तिम सत्य के मधुर स्वर

# MELODIES OF ULTIMATE TRUTH

కస్తూరీ బెహెన్

# అంతిమ సత్యపు మధుర స్వరాలు

## విషయ సూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | సమర్పణ | 3 |
| 2. | మిమ్మల్ని ఎవరు అర్థం చేసుకోగలరు | 4 |
| 3. | దివ్య ప్రేమ | 10 |
| 4. | సాక్షాత్కారం అనంతరం | 14 |
| 5. | అంతిమ సత్యపు మధుర స్వరాలు | 37 |

# సమర్పణ

అనంతం యొక్క సమర్పణ అద్వితీయమైనదిగా ఉన్నప్పుడు దానికి నేనేమి సమర్పణ చేయాలి!

ఓ బాబూజీ! తమ కుమార్తె అయితే దివ్య సాగరంలో లయమైపోయింది. నామ రూపాలు అను వాటిని ఈ ప్రపంచం తమవద్దనే ఉంచుకొంది. ఆ తర్వాత తమరు ఇంకా ముందుకు తీసుకువెళ్ళి ఈశ్వరీయ శక్తిలో స్నానమాడించి బయటకు తీశాక అస్థిత్వం ఉన్న భావన, ఏదైతే దైవిక పారవశ్యం పొంది అమాయక స్థితిని ప్రాప్తించుకొని, తమరినే తన మాతృభూమిగా తెలుసుకొన్నదో అటువంటి దానిని తమరు తమలోనే లయం చేసుకొన్నారు. మరల ఇంకా ముందుకు తీసుకువెళ్ళి మరచిపోయి ఉన్న అస్థిత్వ దశను కూడా తమరు తమ  దైవిక సంకల్పంలో లయం చేసివేశారు. ఇంతేకాదు, నన్ను ఇంకా దైవిక దశలలో మున్ముందుకు తీసుకుని వెళ్ళుతూ, తమరు నా అస్థిత్వపు భ్రమ యొక్క ముసుగును కూడా తొలగించివేశారు.

ఇంతే కాదు, శ్రీ బాబూజీ "తన అస్థిత్వం తననే గుర్తించలేదు (Identity cannot identify itself)" అని (దైవిక దశ రూపంలో) తెలియజేశారు. ఆపైన ఇంకేమి వర్ణించగలను! చివరకు ఒక రోజున 'వారు' తమ దివ్య సంకల్పంలో లయంచేసి నన్ను స్వీకరించారు. ఎందుకో తెలుసా? ఎందుకంటే, దైవం (Divine) ఒక్కటేగాని రెండు కానేరదు అనేది దివ్య ప్రకృతి (Divine Nature) యొక్క నియమం కనుక. కాని తమ అనంత (భూమా) దేశానికి 'వారు' స్వామి. ఈ కారణంగా, 'వారి' అద్భుత దైవిక సామర్థ్యం మరియు మానవునిపట్ల 'వారి' అనంత ప్రేమ ఎటువంటిది అంటే, తమ (భూమా) దేశపు యాత్రకు అనుభవం అనే ప్రాణాన్ని ఇచ్చి, నా శబ్దరహిత రచనను కూడా అందరి ప్రయోజనం కోసం ప్రకాశవంతం చేశారు. నేను గమనించిన అన్నింటికంటె శ్రేష్టమైన సమర్పణ ఏమిటంటే, బహుశా సమర్పణ కూడా తనను తాను మరచిపోయి, శ్రీ బాబూజీకి అర్పితమైపోయింది అని. ఇప్పుడు దివ్య విభూతి శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య చరణధూళితో పవిత్రమైన నా ఈ పుస్తకం **"అంతిమ సత్యపు మధుర స్వరాలు** (అంతిమ సత్య కే మధుర స్వర్)", అందరి హితం కొరకు దివ్య సందేశం వినిపించి మందహాసం చేసింది.

# 2. మిమ్మల్ని ఎవరు అర్థం చేసుకోగలరు

ఓ బాబూజీ! మీరు ఎవరో తెలుసుకోవటం ఎవరికి సాధ్యం? ఎందుకంటే, మీరు సాధారణ దృష్టికి అతీతమైనవారు. బహుశా అందుకే ఋషులు, మునులు కూడా మిమ్మల్ని గుర్తించలేకపోయారు. ఈశ్వరుని సామీప్యతానుభవాన్ని అయితే మేము పొందగలము. ఎందుకంటే, సాక్షాత్కారం కొరకు భక్తి తత్పరులైన భక్తులకు తన్మయమైన దశతోనే అది సంప్రాప్తమయ్యింది. ఇప్పటివరకు ఈశ్వర సామీప్యతానుభవం లభిస్తూనే వచ్చింది. కాని మిమ్మల్ని తెలుసుకోవటం కోసం మీ సామీప్యతానుభవం మీ దివ్య ప్రేమ ధారలో మునిగిన తర్వాత ఈశ్వరీయ ధారలో స్నానం నిరంతరం చేస్తూ ఉండగా, నాకు తమ కృపవల్లనే లభించింది. మీరు –మీరు (దివ్య పురుషుడు) కాకపోతే, మరి ఆదిశక్తిని ప్రదానం చేసే వారెవరు? ఈ ఆది ప్రశ్నకు జవాబు, ఆదిశక్తి నుంచి అవతరించిన దివ్య విభూతి యొక్క సహజమార్గ సాధన ద్వారా 'తమరి'లో లయ–అవస్థ పొందిన మీదటనే ప్రాప్తిస్తుందని నేను అనుభవంతో గ్రహించాను.

ఈ దివ్య రహస్యం యొక్క యదార్థ దశను పెంపొందించి, 'వారు' మానవుని ఉనికి యొక్క స్పష్టతను నాలో ప్రకాశవంతం చేసి, దాని జాడ కూడా మనకు ప్రసాదించారని నేను గ్రహించాను. ఇంతేకాదు, "చూడటానికి సాధ్యంకాని దాన్ని నీవు దర్శించావు. సాహసం ఉంటే ఇంకా ముందుకు వెళ్ళి చూడు. నీవు (ఇప్పటివరకు) చూసింది, దాని ముందు దిగదుడుపే" అని బాబూజీ నాకు వ్రాసిన వాక్యాన్ని నేడు 'వారి' సంకల్పాన్ని విశ్లేషణ చేసుకోవటం ద్వారా నేను గ్రహించాను. ఎందుకంటే, నా ఎదుట విస్తరించి ఉన్న 'వారి' వైభవోపేతమైన సెంటర్ రీజియన్ అనగా కేంద్రమండలం, అద్భుత శక్తి హెూదాతో గౌరవాన్వితమై ఉంది. అయితే అప్పుడు నా స్పృహ కూడా విస్మృతమైపోయింది. ఎందుకంటే, అంతా నా బాబూజీగానే ఉండి, 'వారు' నన్ను చూస్తున్నట్లుగా అనిపించింది. ఇంకా 'వారు' గ్రహింపజేసే ప్రియ వచనాలతో నాకు చాలా విశదీకరించారు. కాని 'వారి' అభయహస్తం యొక్క స్పర్శను పొంది ఎప్పుడైతే నన్ను చైతన్యపరుచుకుని తల పైకెత్తానో, అప్పుడు బహుశా వారే స్వయంగా 'వారి' గురించి తెలియగలిగే సామర్థ్యాన్ని నా కలానికి ప్రసాదించారు అని నేను గ్రహించాను. నా ఎదుట 'వారి' పావన ముఖారవిందం ద్వారానే, 'వారి' ప్రేమ యొక్క స్వరాలే మాటల రచనతోపాటు ఉప్పొంగినట్లు ఉంది. ఆ శబ్దాలే 'వారి' గురించి తెలియజేయటంలో సమర్థవంతమయ్యాయి. ఇంకా చెప్పాలంటే, నా పుస్తకాలన్నీ దానివల్లనే రచించబడ్డాయి. 'వారి' దివ్య ప్రేమ యొక్క మధుర స్వరాలే మాటలుగా మారి నా పుస్తకాలలోకి దిగివచ్చినట్లుగా నేను గ్రహిస్తున్నాను. దానివలన ప్రియమైన అభ్యాసీ బంధువులు వాటిని చదవటంతోపాటు అర్థం చేసుకోగలరు. వాస్తవంగా నయితే మానవ ఆంతరికాన్ని జాగృతం చేయటానికి శబ్దాలు (మాటలు) అవసరమవుతాయి. అందుకనే 'వారు' తమ దృష్టి యొక్క అద్దాన్ని ధరింపజేసి నా కలానికి స్వయంగా తమ దైవిక హస్తాలపట్టును సమకూర్చారు. అప్పుడింక నా కలం యొక్క రచన శక్తివంతమై లేచి మాట్లాడుతున్నది. ఈ ఆది ప్రశ్నల సమాధానమే నా ఈ పుస్తకానికి **"అంతిమ సత్యపు మధుర స్వరాలు"** అని పేరుపెట్టి ధన్యం చేసింది. "మిమ్మల్ని ఎవ్వరు అర్థం చేసుకోగలరు?" ఎందుకంటే, మీరు (బాబూజీ) ప్రశ్న కాదు కనుక. అలా ఎందుకంటారా, ఎందుకంటే, ఆది ప్రశ్నలకు సమాధానం ఆదిశక్తి యొక్క విశిష్ట వ్యక్తి (Special Personality) మాత్రమే ఇవ్వగలరు. ఎందుకంటే,

మీరు మీరు కాదు, నేను నేను కాదు. కనుక మహాపురుషుల దివ్య అవతరణమే ఈ రహస్యం యొక్క నిజాన్ని అనగా దశను మన అంతరంగంలో ప్రతిష్టించగలదు. అనుభవపూర్వకమైన విశ్లేషణ చేసుకున్నట్లయితే, మీరు ఈ రహస్యం యొక్క ప్రకాశాన్ని తప్పనిసరిగా పొందగలరు. ఏ విధంగా అంటే, నేను ఈ రహస్యాన్ని గ్రహించిన తర్వాత 'వారు' ఎవరంటే, ఇంతకు ముందు ఉన్నది వారే, ఇప్పుడు ఉన్నది వారే, ఇంక ఉండబోయేది కూడా వారే అని తెలుసుకొన్నాను. అప్పుడే నేను 'నేను' యొక్క అర్థం తెలుసుకోగలిగాను. 'నేను' అనేది ఎటువంటి భ్రమ అంటే, అది ఇంతకుముందు లేదు, ఇప్పుడు లేదు, ఇంక ముందు ఉండబోదు. అది ఎలాగో తెలుసా? ఎలాగంటే, నా బాబూజీ సహజమార్గ దైవిక విధానంలో ధ్యానం ద్వారా ఆంతరిక దృష్టికి ఎప్పుడైతే స్వచ్ఛత అనుగ్రహించారో, అప్పుడు భూమా యొక్క అనంత యాత్రకు చెందిన దివ్య ధారలో తేలుతూ ఉన్న 'నేను' యొక్క స్థానంలో పరిపూర్ణ దివ్య తేజస్సు యొక్క ప్రతిబింబంగా ఉందన్న రహస్యాన్ని తెలుసుకోగలిగాను. దివ్య విభూతి యొక్క దివ్య ఆకర్షణలో మునిగి ఉన్న నేను, నేను ఉన్నాను అను దాని రహస్యం యొక్క యదార్థతను దేనినైతే తెలుసుకున్నానో దానిని శ్రీ బాబూజీ "నిన్ను నీవు మరిచిపో (Forget yourself)" అని వ్రాసి ఉన్నారు. ఇప్పుడు మీరే చెప్పండి, ఏమిటంటే, దానితో నాకు సంబంధమే లేదు, కాని మానవ మాత్రునిగా ఉంది అని. అప్పుడే నేను ఈ అనుభవాన్ని శ్రీ బాబూజీకి ఏమని వ్రాశారు అంటే, "అది ఎవరిదో వారివద్దనే ఉంది" అను దశ నడుస్తోంది అని. ఎందుకంటే, నా యొక్క 'నేను'గా ఉన్న ఆవరణను ఎప్పుడైతే 'వారు' భౌతికత్వానికి అతీతంగా చేసివేశారో అనగా శారీరిక స్పృహ (Body consciousnes) నుంచి తొలగించారో అప్పుడు ఇంకా మిగిలి ఉన్నది 'వారి' కృప యొక్క అమితానందం, కనుక దానిని 'వారు' తమ స్వంతం చేసుకున్నారు. ప్రపంచానికి చెందిన శరీరం ఏదైతే ఉందో, దానిని దానికి ఇవ్వబడిన రూపంలోనే ప్రాపంచిక కార్య నిర్వహణకు వదలి ఉంచారు. వాస్తవంగా ఈ దశను పొంది వాణి మౌనమైపోతుంది. శబ్దాలు వాటి అర్థాన్ని మరచిపోతాయి. మరి అటువంటప్పుడు వారిని గురించి ఎవరు, ఏమని, ఎలా వ్రాయగలరు, వారిని ఎవరు అర్థం చేసుకోగలరు. అవును. అందరి ప్రయోజనం కొరకు 'వారి' దివ్య ప్రేమ స్వరాలు వినగలిగే స్థితి నిరంతరం ఎప్పుడు సులభమవుతూ ఉంటుందో, అప్పుడు ప్రతి దశ అభ్యాసీ హృదయంలోకి స్వతహాగానే దిగివస్తుంది. అలాగే ప్రతి స్థానం యొక్క యాత్ర కూడా పూర్తవుతూ ఉంటుంది.

శాపం శీఘ్రంగా పనిచేస్తుంది, వరం యొక్క ప్రభావం చాలా సమయం తర్వాతనే లభిస్తుంది అని నా బాబూజీ చెప్పిన దానిని ఎవ్వరు గ్రహించగలరు? ఈ విషయం ఇప్పటివరకు ఎవరు తెలుసుకోగలిగారు. దీనికి కారణం నేను ఇప్పుడు గ్రహించాను. అది ఏమిటంటే, శపించేటప్పుడు మానవ శక్తి సంపూర్ణమైన (Force) బలంతో ఉంటుంది. అందుచేత ఆ బలం బదిలీ (Force transfer) అయిన కారణంగా వెంటనే ప్రభావమైపోతుంది. కాని దేవుని వరం మనకు వెంటనే లభిస్తుంది. కాని దానిని మనదిగా చేసుకొనడానికి అనగా ఆ శ్రేష్ట వరాన్ని పొందటానికి మన అంతరంగాన్ని అందుకు యోగ్యంగా తయారు చేసుకోవాల్సి ఉంటుంది కనుక, కొంత ఆలస్యం జరుగుతుంది. ఉదాహరణకు నేను గ్రహించింది ఏమిటంటే, ప్రిసెప్టర్‌గా అయ్యే అనుభూతి చెందాక, హృదయానికి దివ్యశక్తి కేంద్రం నుంచి శ్రీ బాబూజీ ద్వారా అనుసంధానం చేయబడిన తర్వాత కూడా ఆ దివ్యశక్తిని స్వయంగా (absorb) జీర్ణింపజేసుకోవటంలో కొంత సమయం

పడ్తుంది, అని. మనం పని చేయటానికి వారి అనుమతి లభించగానే అదే సమయం నుంచి పని చేయటానికి సమర్థులమవుతాము. ఎందుకంటే, ప్రాణాహుతి ప్రవహిస్తోంది (Transmission is going on) అను ధ్యాస కలగ్గానే శ్రీ బాబూజీ ద్వారా సంబంధం ఏర్పడిన ఈశ్వరీయ శక్తి కేంద్రం నుంచి ఈశ్వరీయ శక్తి ధారా ప్రవాహం ప్రవహించ నారంభమవుతుంది కాని ఆ శక్తితో పని చేయించుకునేవారం మనమే కదా! నాకు బాగా జ్ఞాపకం ఉన్న దాని ప్రకారం, ప్రిసెప్టర్ అయిన మూడు సంవత్సరాల తర్వాత నేను బాబూజీకి ఇలా ఉత్తరం వ్రాశాను: “బాబూజీ! నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే, నేను ఇప్పుడు నిజమైన ప్రిసెప్టర్‌గా తయారయ్యాను. అలా ఎందుకు అనుకుంటున్నాను అంటే, ఆలోచన కలగ్గానే ఈశ్వరీయ శక్తి ప్రవాహం, (Transmission) ప్రాణాహుతి ద్వారా నేను నా హృదయం నుంచి అభ్యాసీ హృదయంలోకి ప్రవేశించినట్లు గమనించాను కనుక” అని. అలా ఎందుకో తెలుసా? ఎందుకు అంటే, ఆ కేంద్రం యొక్క మొత్తం శక్తిని జీర్ణించుకున్నాకనే పని చేయాలను తలంపు కలగ్గానే ఆ పని నా నుండియే జరగటం ప్రారంభమవుతుంది అని అప్పుడు గ్రహించాను. ఇంక నా బాబూజీ నాకు తమ శక్తి మీద సంపూర్ణ ఆధికారం ఇచ్చారని అనిపించింది.

ఓ వరప్రదాతా! **మీరు దివ్య వరాల వర్షం కురిపిస్తున్నప్పుడు మీ అభ్యాసీ బిడ్డలకు వాటిని స్వీకరించగలిగే సామర్థ్యంతోపాటు పని నిర్వహించగలిగిన శిక్షణను కూడా అనుగ్రహిస్తున్నారు.** ఇప్పుడు నాకు ఒక విషయం తెలుస్తోంది, ఏమిటంటే, దైవం (Divine) లేదా ఈశ్వరుడు పరిపూర్ణుడు అని నా బాబూజీయే బోధిస్తున్నారు. ఆధ్యాత్మికత యొక్క వ్యాప్తి లేదా ఆధ్యాత్మికత అయితే మాత్రం ‘వారి’ (Covering) ఆచ్ఛాదనంగా ఉంది. మనం దానిని తనదిగా స్వీకరిస్తూ స్వీకరిస్తూ ఉండగానే దివ్య ప్రేమలో మనస్సు మునిగిపోతూ ఉంటుంది. ఇంక అప్పటి నుండి మనం ‘వారి’ దివ్య స్వరూపం, దాని సాంద్రత (లోతు) మరియు ఆధ్యాత్మిక విషయాల వాస్తవాలు మనకు తెలియడం ప్రారంభమవుతుంది. బహుశా అందుకే వాటి రహస్యాలు కేవలం ఆ భక్తులకు మాత్రమే బహిర్గతమవుతూ ఉంటాయని అంటారు. అనగా దాని సారం (తాత్పర్యం) ఏమిటంటే, ఎప్పుడు సహజమార్గం ద్వారా సహజ సాధన యొక్క దివ్యగతితో మన అనుసంధానం కలుగుతుందో, అప్పుడు వారిలో మునిగి ఉన్న ఆంతరిక మనస్సు స్వతహాగానే దైవిక శిక్షణ ప్రాప్తం చేసుకుంటూ ఉంటుంది. ఏ దివ్యగతి అయినా లేదా ఆలోచనలకు చెందిన గ్రంథులైనా వాటంతట అవే (Simplified) సరళీకృతమై బాబూజీ సమక్షంలో వ్యాప్తి చెందుతూ ఉంటాయి. అప్పుడే నేను, ప్రాప్తించిన దివ్య వరాలను మనం మనలో ఎలా అలంకరించుకోవాలో, హృదయంలో ఏ విధంగా అలంకరించుకుంటే మనకు దివ్య సౌందర్యం కలుగుతుందో అర్థం చేసుకున్నాను.

శ్రీ బాబూజీ చాలాసార్లు చెప్పిన మాట “నిన్ను నీవు అర్పించుకో (Offer your Self)” అను దాని అర్థం నేను ఇప్పుడు గ్రహించాను. అలా గ్రహించటానికిగల కారణం బహుశా ఏమై ఉంటుంది అంటే, సమస్త మానవాళిని ‘వారు’ దివ్యత్వంవైపు తీసుకుని వెళ్ళాల్సి ఉంది, అని. దివ్య విభూతి, శ్రీ బాబూజీ మహారాజ్ యొక్క దివ్య అవతరణ మనకు భూమా అనుగ్రహంగా ఉన్నదని నేను చూస్తున్నాను. శ్రీ బాబూజీ నాచేత ఏదైతే వ్రాయిస్తారో, అది అందరి హితవు కోసమే అవుతుంది. నా మనస్సులో Self (‘నేను’ అను భావం)ను (Offer) అర్పించటం ఎలా, అను భావన కలిగినప్పుడు నిదానంగా నేను ఈ విషయం

తెలుసుకున్నాను. అది ఏమిటంటే, వారిని ధ్యానంలో నిలుపుకోవటానికి కొంచెం ప్రయత్నం చేసినట్లయితే, వారే స్వయంగా మన ధ్యానంలో ఉండిపోతూ ఉంటారు, అని. ఆ తర్వాత మన ధ్యానంలో వారిని పొందాలను ఆకాంక్ష హృదయంలో కలుగుతుంది. ఇంక అప్పటినుంచి ఆ తీవ్రమైన కోరిక లేదా తపన క్రమంగా మన ధ్యానం నుంచి ఇతర విషయాలను తొలగించటం ఆరంభిస్తుంది. ఆ తర్వాత మన స్వచ్ఛమైన హృదయమను అద్దంలో 'వారు' మాత్రమే కనిపించునట్లుగా మన ఆంతరికంలో ప్రత్యక్షపరుస్తుంది. అనగా సెల్ఫ్ లేదా అహంకు స్థానం లేనికారణంగా దైవ సామీప్యత దానిని కరిగించి బయటకు విసిరివేస్తుంది. అనగా అహం కరిగిపోతూ హృదయంలో దివ్య ప్రేమ సామీప్యతా ఆనందం ఉప్పొంగుతూ ఉంటుంది. నాకు బాగా జ్ఞాపకం ఉన్న విషయం ఏమిటంటే, అది నేను బాబూజీకి ఉత్తరంలో వ్రాసిన విషయం, "బాబూజీ! నా ఈ దశలో, ఇప్పుడు నాలో నాకంటూ స్థానం లేకుండాపోయింది. అన్ని సంబంధ బాంధవ్యాలు అనగా నా తల్లి అనిగాని, సోదరుడు అనిగాని ఇటువంటివేవీ నా హృదయంలో చోటుచేసుకోకుండా బయటనే ఉండిపోతున్నాయి. అవన్నీ పట్టింపులేనివిగా అయిపోయాయి" అని. అప్పుడు దానికి సమాధానంగా, "బిటియా! ఇప్పుడు నీ ఆంతరికం కేవలం ఈశ్వరీయతను మాత్రమే గ్రహిస్తూ ఉంటుంది. ఇతర విషయాలు ఏవైనా బాహ్యంగానే ఉంటాయి" అని 'వారు' వ్రాశారు. చివరకు బాబూజీకి ఆధ్యాత్మిక పరిశోధన (Spiritual Research) యొక్క అవసరం ఎందుకు వచ్చింది? ఎందుకంటే, అందరి కొరకు ప్రతి స్థానం యొక్క ద్వారం శాశ్వతంగా తెరచి ఉంచాలి కదా! "బిటియా! ఇది ఎటువంటి అందమైన దశ అంటే, మళ్ళీ మళ్ళీ చదవాలని నాకు అనిపిస్తోంది. ఎందుకంటే, దశ స్వచ్ఛంగా చెబుతోంది. నీలో అహం (సెల్ఫ్)కు స్థానమే లేకుండాపోయింది" అని బాబూజీ వ్రాశారు. నిజంగానే నేను ఈ దశను పొంది ధన్యురాలనయ్యాను. మీరు శ్రీ బాబూజీ చెప్పినట్లుగా "నిన్ను నీవు అర్పించుకో (Offer your Self)" యొక్క దశను శీఘ్రంగా ప్రాప్తించుకోగలరు! 'వారు' ఒక్కరికి ఈ దశను కల్పించి ఇప్పుడు అందరి ప్రయోజనం కొరకు ఇటువంటి దశను అందరూ పొందటానికి తమ కృపను ప్రసాదించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.

ఇంతేకాదు, శ్రీ బాబూజీ మహరాజ్ తమ పావన దివ్య ఆహ్వానాన్ని నాకు ప్రత్యక్షం చేసిన తర్వాత ఇంకా ఏం చేశారో చూడండి! అకస్మాత్తుగా ఎటువంటి దివ్య దృశ్యం నా ఎదుట ఉందంటే, ఆకాశంలో ఒక్కపెట్టున మేఘాలు విరుచుకుపడ్డాయి. సమస్త అభ్యాసుల హృదయాలలో 'వారి' దివ్య ఆహ్వానం చేరి ఉండటాన్ని చూసి నేను ఆశ్చర్యంతో ఉప్పొంగిపోయాను. దానిని వింటున్న అభ్యాసుల సమూహం కూడా ఆధ్యాత్మికంగా ఎంతో లాభం పొందిన కారణంగా ఆనందానుభూతి చెంది పరవశులయ్యారు. అయితే అప్పుడే నా హృదయం, ఈ దివ్య ఆహ్వానాన్ని మనం హృదయంలో ఎలా పదిలపరచుకోవాలి అనే ఒక ఉపాయం కోసం వెదకటం ప్రారంభించింది. అంతే! నా మనస్సు ఈ ఆలోచనలోనే 'వారి' చరణాలవద్ద లీనమైపోయింది. చివరకు 'వారు' దానిని నా సమక్షంలో ప్రత్యక్షం చేశారు. అది ఏ విధంగా అంటే, దైవం (Divine) సర్వవ్యాపి కనుక, మానవుల హితం కొరకు శ్రీ బాబూజీ ఏమి చేశారు అంటే, జనుల్లో 'వారి'ని గుర్తించటానికి మరియు వాళ్ళలో 'వారి'ని స్వంతం చేసుకోవాలనే కోర్కె జనించటానికని ఈ మాత్రపు దూర ఆవరణను (Covering of this little distance) కూడా తీసి విసిరిపారేసారు అన్నట్లుగా ఉంది. ఇంక చూడండి! మనందరి హృదయాలలోను 'వారు' స్వయంగా విరాజిల్లుతున్నారు. ఇంక "వారు నా వారే, నా

హృదయంలోనే ‘వారు’ ఉన్నారన్న అనుభూతితో ఆనందమయమైపోయింది” అని మన ధ్యాసలో నిలుపుకోవాలి. ఈ దైవిక దృశ్యాన్ని చూపించి ‘వారు’ మనల్ని తమవైపు ఇంకా దగ్గరగా రప్పించుకొంటున్నట్లు ఉంది. అనగా ఈ విధంగా ‘వారు’ మన హృదయాన్ని బంధ విముక్తంచేసి, తమ దైవిక విరాట్ హృదయంతో అనుసంధానం చేసినట్లుగా ఉంది. మనకు తమ దైవిక సామీప్యత యొక్క ప్రకాశాన్ని ప్రసాదించి, మన అనుభూతికి దైవిక సత్యం (Divine truth) యొక్క ప్రత్యక్షతను అనుగ్రహించి, అయాచితంగానే (ఎటువంటి కారణం లేకుండానే) దివ్య కృపను నింపివేశారు. అప్పుడు ఆనందంతో నా గీతంలోని ఈ పంక్తి ఇలా పాడింది: “నా దృష్టి వారిలోనే మునిగి పులకితమై ఉంది. ఏ అలజడులూ లేని నిశ్చల దశ ఉన్నది” అని.

**భౌతికత్వంతోపాటు హృదయంలో ఒక దివ్య వరం కూడా ఉంటుంది. దాని సంబంధం భగవంతుని శుభాగమనం కొరకైన నిరీక్షణగా ఉంటుందన్న సత్యాన్ని స్వీకరించి తీరవలసిందే. ఆధ్యాత్మికతలో నిరీక్షణ యొక్క అర్థం దైవిక కలయిక యొక్క కోర్కెతోపాటు నిరంతర స్మరణగా ఉంటుంది. ఈ నిరంతర స్మరణ భౌతికత్వం నుంచి విముక్తికి సహాయకారిగా ఉంటుంది.** భక్తితో నిండిన నిరంతర స్మరణ యొక్క స్థానం ఏ విధంగా శ్రేష్ఠమైనదిగా ఉంటుంది అంటే, దీని మూలంగా మన ధ్యానం మిగతా అన్నివైపుల నుంచి తొలగించబడి, హృదయంలో నెలకొని ఉన్న భగవంతునితో యోగం చెందటానికి తపనతో అశాంతిగా ఉంటూ ఉంటుంది. **వాస్తవానికి మన బాబూజీ యొక్క నిరంతర స్మరణ అనేది ఏ విధంగా తయారవుతుంది అంటే, ప్రియుడు (దైవం) కాకుండా ఏ ఇతర ఆలోచనా ధ్యానంలోకి ప్రవేశించకుండా ఉండటానికి, దివ్య సౌందర్యపు ద్వారం సురక్షితంగా ఉంచగలగటానికి, అభ్యాసీ హృదయానికి అది ఒక రక్షణ ఇచ్చే కట్టుగోడలాగా (ప్రహరీలాగా) తయారై రక్షణగా ఉంటుంది.** క్రమంగా ‘వారి’ ధ్యానం నుంచి నిరంతర స్మరణ వరకుగల మార్గాన్ని ఈశ్వరీయ ప్రకాశంతో ప్రకాశింపజేస్తూ ఉంటుంది. దాని ఫలితంగా నిరంతర స్మరణ ఏ ఏ రూపం దాల్చుతూ ఉంటుందో, అదే రూపానికి తగినట్లుగా అభ్యాసీ యొక్క సంపూర్ణ హృదయానికి చెందిన కణకణమూ ఈశ్వరీయ ప్రకాశంతో ప్రకాశవంతమవుతూ ఉంటుంది. అప్పుడు నేను నా బాబూజీకి ఈ విధంగా వ్రాశాను: “నా హృదయంలో ఈశ్వరీయ ప్రకాశం యొక్క స్థానంలో ఇప్పుడు స్వయంగా దైవ సాక్షాత్కారపు పరమానందానుభూతి వ్యాపించి ఉన్నది” అని. ‘వారి’ కృపతో నాకు ఇప్పుడు ఈ విషయం కూడా అర్థమైంది. అది ఏమిటంటే, ‘వారు’ అభ్యాసులకు “నిన్ను నీవు అర్పించుకో (Offer your Self)” అని చెబుతూ ఉంటారు కదా! అయితే (Self) ‘స్వ’ (నేను)ను అర్పించటం జరగదు. కాని ఈ దశ కలిగిన తర్వాత, “నా బాబూజీ! ఈ హృదయం తమరిది, తమరి చరణాలకే సమర్పితమైపోయింది” అనే అనుభూతి ఎల్లప్పుడూ కలుగుతూ ఉంటుంది. యదార్థం ఏమిటంటే, స్వతహాగానే ఇలా అనిపిస్తూ ఉంటుంది. అయితే సోదరులారా! ఈ దశను పొంది ఆనందమయమైన ఆంతరికం స్వతహాగానే ‘వారి’ చరణాలకు స్వయంగా సమర్పితమైపోతుంది. అప్పుడు మనకు మనలో మనస్సు (మైండ్) అనేది ఎన్నడూ లేదు అన్నట్లు గమనిస్తాము. ఇప్పుడు నిరంతర స్మరణ కూడా తన పని పూర్తయిపోగానే ‘వారి’ చరణాలకే స్వయంగా అర్పితమైపోతుంది. అప్పుడు స్వయం (Self) అనగా నేను ఉన్నాను అను భావం నుంచి నన్ను రహితంగా చేసి, అప్పుడు ‘వారే’ తన ప్రేమ మరియు భక్తితో నన్ను శుభ్రపరుస్తూ ఉన్నారన్న అనుభూతిలో నిమగ్నమైనట్లు గమనించాను. బంధువులారా! అలా జరిగితీరవలసిందే కదా! ఎందుకంటే, ‘వారి’కి సమర్పితమైన వస్తువును కనుక, ‘వారే’

సంరక్షించుకుంటున్నారు. ఈ దశను గురించిన ఒక నిగూఢ సత్యాన్ని కూడా వెల్లడి చేయటానికి నేను ఎంతమాత్రం వెనుకాడను. అది ఏమిటంటే, ఈ దశ కలుగుతూ ఉన్నప్పుడు కూడా నా ఆంతరికంలో, నా అహంభావం అనేది దొంగలాగా ఎక్కడో దాగి ఉండి అప్పుడప్పుడు అది నా అస్థిత్వాన్ని ఎక్కడో స్పర్శించి నాకు తెలియకుండానే ఉలిక్కిపడుతోంది. అప్పుడే శ్రీ బాబూజీ తమ ఉత్తరంలో నాకు ఇలా వ్రాశారు: "ఎప్పటివరకైతే ఈ ఉలికిపాటు యొక్క భావన ఉంటుందో, ఎక్కడో ఒకచోట ఆ అస్థిత్వం యొక్క స్పర్శ, ఈ దశకు నీవు ఉన్నావనే విషయం చెబుతోంది (గుర్తు చేస్తోంది). కాని నాకు సంతోషకరమైన విషయం ఏమిటంటే, సమర్థ లాలాజీ సాహెబ్, ఈ ఉలికిపాటు కూడా లయమైపోయి, దశ యొక్క పవిత్రతను పూర్తిగా కలిగించునట్టి దశను అనుగ్రహిస్తారు" అని. ఆ తర్వాత, పూర్తి ఆధ్యాత్మికతా ద్వారం నా ఎదుట తెరచుకొని ఉన్నట్లు, దాని లోపలి దృశ్యం నాలో ప్రవేశించిపోయినట్లుగా అనుభూతి చెందాను. ఇప్పుడు రూప పరివర్తనతో విషయమే మారిపోయినట్లు గమనించాను. ఎందుకంటే, ఈ విషయం నాది కాకుండా, కేవలం లేఖిని (కలం), దశ మరియు దృశ్యానికి చెందినదై ఉంది. దృష్టి కూడా శరీరానికి చెందినది కాకుండా అంతర్ దృష్టికి చెందినదై ఉంది. ఇప్పుడు దానిలో (అంతర్ దృష్టిలో) ఆ దివ్య తేజస్సు ప్రవేశిస్తూ ఉంది.

ఇప్పుడు ఒక అద్భుత రహస్యం, శ్రీ బాబూజీ హస్తకమలాల స్పర్శ యొక్క సంరక్షణలో పోషింపబడుతున్న ఒక దివ్య సత్యాన్ని అందరి ప్రయోజనం కోసం నేడు నేను స్పష్టం చేస్తున్నాను. వాస్తవంగా ఇప్పుడు నా బాబూజీ మహరాజ్ యొక్క కృపా దృష్టి దివ్య రహస్యాన్ని బహిర్గతం చేస్తోంది. ఇంకా దానిని సంపూర్ణంగా స్పష్టంచేయగలిగే సామర్థ్యంగల శబ్దాల ద్వారా వాక్య సమీకరణ ప్రాప్తికోసం నా రచన ప్రార్థన చేస్తోంది. యదార్థం ఏమిటంటే, ఆత్మ పరమాత్మలో లయమవుతుంది, కాని ఈశ్వరునిలో కాదు. ఇప్పుడు నేను, ఇప్పటివరకు ప్రస్తావించిన, ఆత్మతత్త్వం పరమాత్మతత్త్వంలోనే విలీనమవుతుంది అనే సత్యాన్ని స్పష్టం చేస్తున్నాను. అప్పుడు నేను ఇంకా ఏమి గ్రహించాను అంటే, ఈశ్వరునిలో జీవనం లేదా మనస్సు (Life or mind) లయమైపోతుంది అని. సహజమార్గ సాధనలో శ్రీ బాబూజీ మహరాజ్ ద్వారా పొందిన ఈశ్వరీయ ధారా ప్రవాహం, ఆత్మ పరమాత్మలో లయమైపోయిన తర్వాత (Life) జీవనాన్ని ఈశ్వరీయ కేంద్రంవైపుగా ప్రవహింపజేస్తుంది. అప్పుడు నేను దివ్య దశను అనుభూతి చెందాను. అప్పుడు ఈశ్వరుడు ఉన్నాడు అని చెప్పటం జరిగేది కాదు, అలాగని మరిచిపోవటం (లేదనటానికి) ద్వారా జరిగేది కాదు. చెప్పటంతో ఎందుకు జరగదు అంటే, నా బాబూజీ నన్ను ఈశ్వరీయ దశలో ఏ విధంగా లయం చేశారంటే, అప్పుడు ఈశ్వరుడు అంటే నా పేరే అనిపించేది. ఈ దివ్య దేశం (ఈశ్వరీయ దేశం) నాది. ఇంకా ఈశ్వరుడు ఉన్నాడు అనేది ఎందుకు మరిచిపోవటం జరిగింది అంటే, ఈశ్వరుడు తప్పకుండా ఉన్నాడు, 'అతడి' శక్తితోనే నా ఆ దైవిక స్థితి అలంకరించబడింది కనుక. అప్పుడే నేను ఈశ్వరీయ రహస్యం యొక్క ఈ కోర్కెను కూడా స్పష్టమైన అనుభూతిలో నింపబడి ఉన్నట్లు గమనించాను. అది ఏమిటంటే, ఎప్పుడైతే నా బాబూజీ నన్ను ఈశ్వరీయ శక్తి కేంద్రంలో మునక వేయించి బయటకు తీశారో, అప్పుడు అహం యొక్క పదహారు వలయాలు అందులో విలీనమైపోయాయి. అప్పుడు ఈశ్వరుడు (దైవం) ఒక్కడే. 'అతని'లో అహం లేదు, అనే ఈ వాస్తవం బహిర్గతమైంది. ఎందుకంటే, ఈశ్వరీయ కేంద్రంలో మునక వేయించటంతోనే అహం (Ego) యొక్క

పదహారు వలయాలు, వేటినైతే బాబూజీ నా మీద ఆధ్యాత్మిక పరిశోధన (Spiritual Research) కోసం ఇప్పటివరకు బంధించి ఉంచారో, అవి ఈశ్వరీయ కేంద్రంలో మునక (Dip) చెంది ఎక్కడో విలీనమైపోయాయి. నేను బాబూజీకి లేఖలో నా దశ గురించి వ్రాసి పంపాను. ఏమని అంటే, "బాబూజీ! ఇప్పుడు నాకు ఏమి అనిపిస్తున్నది అంటే, ఒక అస్థిత్వం (Identity) లేదా 'నేను' అను భావం మాత్రమే ఉంటున్నది. అది ఎటువంటిది అంటే, అది నన్ను తాకటం లేదు. అయితే ఎక్కడో ఉంది కాని దానిని నాది అని చెప్పలేను" అని. వాస్తవానికి శరీరంతో సంబంధం ఉన్నట్లు సంకేతాన్ని ఇచ్చే 'నేను' అనేది కేవలం భ్రమ మాత్రమే. అది ఇంతకుముందు ఎప్పుడూ లేదు, ఇప్పుడూ లేదు, ఇంకముందు ఉండబోదు. ప్రపంచం అనేది భూమా తేజస్సు యొక్క ఒక్క అణువు మాత్రమే. అది దాని (భూమా) ద్వారానే ప్రకాశిస్తూ ఉంది. యదార్థం ఏమిటంటే, భూమా నుంచి దిగివచ్చిన భూమా అంశయైన దివ్య విభూతి శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క అవతరణయే ప్రపంచం ఎదుట 'అంతిమ సత్యం' అను దాని ప్రశ్నను ఉత్పన్నం చేయటమే కాకుండా అందరి ప్రయోజనం కొరకు దీనిని వికసింపజేసి మనకు దానిని ప్రాప్తించుకొనటానికి సమాధానం కూడా ఇచ్చింది.

ఈ పుస్తకం యొక్క దైవీయ లేఖనం, అందరి హృదయాలను తాకి, సహజమార్గ విధానం ఇప్పుడు మానవ మాత్రులు తమదిగా చేసుకొనాలను ఒక హృదయం యొక్క కోరికతోనే అలంకరించబడి 'వారి' కోరికగా అయ్యింది అని నాకు చెప్పినప్పుడు నాకు ఎంతో ఆనందం కలిగింది. అప్పుడు నా అస్థిత్వం (Identity) ఈశ్వరీయ దర్శన దశలో మునిగి అందరి ప్రయోజనం నిమిత్తం సెంటర్ రీజియన్ (కేంద్ర మండలం)లో ఈత (స్విమ్మింగ్) ద్వారం యొక్క దిశను తెలిపి, భూమా అనగా 'అంతిమ సత్యం' యొక్క నిజ సాక్షాత్కారం యొక్క రహస్యాన్ని గ్రహించి పునరుజ్జీవనం పొందుతుంది అనగా వ్రాయటానికి సిద్ధమవుతుంది. మానవ మాత్రులు తమ పరమానందంలో పరవశించిపోతూ, ఆత్మ నృత్యం పొందే దైవిక సామర్థ్యంతో పులకితమయ్యే దృశ్యం ఎంత రమణీయంగా ఉంటుందో కదా!

## 3. దివ్య ప్రేమ

ప్రేమ యొక్క అనుభూతి ఏదైతే నాలో నిండి ఉందో, ఆ ప్రేమ అభ్యాసీ యొక్క పరమ లక్ష్యం లేదా దివ్య లక్ష్య ప్రాప్తి కొరకైన పట్టుదలకు చిహ్నంగా ఉంది. దివ్య ప్రేమ అనేది ధృఢమైన భక్తి యొక్క ఫలస్వరూపంగా మనకు 'వారి' కృప వలన లభిస్తుంది. ఈ ప్రేమ మన అభ్యాసులకు ప్రాణం వంటిది. దీని సహాయంతోనే మనం ప్రపంచంలో అడుగడుగునా కర్తవ్యాలను నిర్వహిస్తూ ఉంటూ కూడా లక్ష్యంవైపుగా పురోగమిస్తూ ఉంటాము. ఈ దైవిక ప్రాణమే గుండె స్పందనల గురించి చైతన్యాన్ని కలిగిస్తూ ఉన్నప్పుడు మనం జీవించి ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఎప్పుడైతే హృదయ స్పందనకు చెందిన అనుభూతి యొక్క చైతన్యం కూడా మనకు ఉండదో, అటువంటి దశలో నేను ఉన్నప్పుడు "దైవం (Divine)లో నీ లయ-అవస్థ ప్రారంభమైంది" అని నా బాబూజీ నాకు వ్రాశారు. బహుశా ఈ కారణంగానే, నేను వ్రాయకుండానే వారికి నా ఆధ్యాత్మిక స్థితుల గురించి తెలిసేవి. లయ-అవస్థ కారణంగా, ఒక రోజున మన ఉనికి అనగా 'నేను' ఉన్నాననను భావం ఎప్పుడు మనల్ని విడిచిపెట్టి 'అనంతం' యొక్క ద్వారం చేరుకుంటుందో మనకు తెలియదు. అప్పటినుంచి

దివ్య సౌందర్యంతో మనం శోభిస్తూ ఉంటాము. ఇటువంటి దివ్య యోగం (Divine connection) ప్రాప్తించిన తర్వాత మన బాబూజీ దివ్యప్రేమకు మూలం అను దివ్యసత్యం మనకు తెలుస్తుంది.

ప్రేమ యొక్క ఒకే ఒక్క సంబంధం అనంతం లేదా (Divine) దైవంతో ఉన్నది. అందుకే అది అలౌకికం అని నేను నా బాబూజీ కృపవల్లనే గ్రహించాను. ప్రేమ ఉండే స్థానం అనంతంలో ఉండటం వలన దానిని 'దివ్యం' (Divine) అని అంటాము. మనం స్వయంగా దీనిని వెదికి తీసుకు రాలేకపోవటానికి ఇదే కారణం. సంత్ కబీర్ చెప్పిన వాక్యం యదార్థం:

**"ప్రేమ పొలంలో పండించబడేది కాదు**
**ప్రేమ బజార్‌లో విక్రయించబడేది కాదు."**

అంతేకాదు, దైవంతో సంబంధం కలిగి ఉన్న కారణంగా మనం నిరంతర స్మరణ ద్వారా, 'వారి' నిరంతర సామీప్యతానుభూతి పొంది, నిరంతర ధ్యానంలో మునిగి ఉంటూ ఉన్నప్పుడు 'వారి' దివ్య ప్రేమ మనలోకి దిగివస్తున్నట్లుగా అనుభూతి చెందుతాము. నిరంతర స్మరణ ద్వారా ఎప్పుడైతే మన ధ్యానం ఆంతరికంలో నెలకొని ఉన్న దివ్య విభూతి శ్రీ బాబూజీలో కలిసిపోతుందో, ఇంక అప్పటి నుండి నేను 'వారి' దైవిక ప్రేమలో సదా తడిచి ఉంటున్నట్లుగా అనుభూతి చెందాను. దివ్య ప్రేమలో స్నానమాడిన మన ఆంతరికం, ప్రేమలో మత్తెక్కినట్లుగా అయి, శ్రేష్టమైన అవధూతగతిలో మైమరచినదై దైవిక రంగుతో మిళితమైపోతుంది. ఈ దశను ప్రాప్తం చేసుకున్న తర్వాతనే, "ప్రేమ యొక్క స్థానం ఈశ్వరునిలో ఉంది" అనే దివ్య రహస్యాన్ని నేను తెలుసుకున్నాను. అంతేగాకుండా, అప్పుడు "ఈశ్వరుని కంటె కూడా (Divine) దివ్యంతో మన సంబంధం ఎంతో సంపన్నంగా, లోతుగా ఉంటుంది" అనే మరొక దివ్య రహస్యం కూడా నా ఎదుట ఇప్పుడు ప్రత్యక్షమయ్యింది. ఇప్పుడు మీరు "ఈ గాఢ సంబంధం ఎటువంటిది" అని ప్రశ్నించవచ్చు. అయితే వినండి! ఈ ప్రగాఢ సంబంధం దివ్య విభూతి శ్రీ బాబూజీతో ఉన్నటువంటిది 'వారి' అత్యంత ఆత్మీయత (ప్రేమ)లో పెనవేసుకుపోయి వ్యథతోను, మైమరపుతోను ఉన్న ఆత్మ నివేదనగా ఉంటుంది. నిజం చెప్పాలంటే, ఇది అభ్యాసీ యొక్క దివ్య యోగ దశ. ఎప్పుడైతే బాహ్య నేత్రాల పని బాహ్య ప్రపంచం వరకే పరిమితమై ఉంటుందో అప్పుడు సంస్కారాల ప్రతిబింబం ఆంతరికం వరకు చేరలేకపోతుంది. (అనగా సంస్కారాల ప్రభావం ఆత్మ మీద పడదు) మన (Self Surrender) ఆత్మ నివేదన సంపూర్ణంగా వారిచేత స్వీకరించబడుతుంది. మనం అంతా దోచుకోబడినట్లు నిలబడి ఉంటాము. ఇప్పుడింక (Part of our devotion) భక్తిలో మన వంతు (భాగం) పరిపూర్ణమవుతుందని నేను గ్రహించాను. ఈ శూన్యంగా తెరవబడి ఉన్న నేత్రాలలో 'వారే' శాశ్వతంగా నిలిచిపోతారు. నిష్ట (దీక్ష) ఏక చిత్తంగా (Sincerity with one mind) ఉండి సాక్షాత్కారం పొందటం కోసం 'వారి' ద్వారానికి హత్తుకుపోయి తనను కోల్పోతుంది. శ్రీ బాబూజీ గారి పవిత్ర లేఖనమే ఆ దివ్య దశానుభూతిని ఇప్పుడు నా ఎదుట (Refreshing) తాజాగా ప్రత్యక్షం చేస్తున్నట్లుగా ఉంది. దానితో ఈ లేఖనం (రచన) సత్యం యొక్క స్వరూపంగా తయారవుతుంది. కర్మ బంధనంతో విముక్తమైన మన అంతర్ మనస్సు మీద దివ్య సౌందర్యం వ్యాపించటం మూలంగా పూర్వ సంస్కారాలు కూడా కరిగిపోవడం ఆరంభమవుతుంది. ఈ విధంగా చెప్పవచ్చు. ఎలాగంటే, ఊరేగింపులాగా వరుసగా వచ్చే సంస్కారాలు అన్నీ మనల్ని వదలిపెట్టి ఏ విధంగా పోతాయి అంటే, ఆ

తర్వాత, బాహ్యాంతరాలు అన్నింటిలోను దివ్య సౌందర్యపు ఆకర్షణ మనల్ని స్వయంగానే తనలో విలీనం చేసుకుంటూ వెళ్తున్నట్లుగా అనిపిస్తుంది. దాని మూలంగా (Pure life freed condition) విశుద్ధ జీవనముక్తి దశయే క్రమంగా మన స్వరూపంగా తయారవుతుంది. భక్తి గురించిన ఈ లేఖనం ఇప్పుడింక మౌనం వహిస్తుంది.

ఇప్పుడైతే భక్తి యొక్క రెండు అత్యంతమైన దశలు ఒకే రకమైన యోగం (కలయిక)కు చెందిన రహస్యమయ అనుభూతి నా సమక్షంలో విరాజిల్లబడి, **"భగవంతుడు భక్తితోనే లభిస్తాడు"** అని వెల్లడి చేస్తోంది. ఇంకొకవైపున భక్తుని యొక్క ఈ వ్యాఖ్యానం కూడా నా అనుభూతిలో యదార్థమవుతుంది. ఎలాగంటే,

**'బినా భక్తి తా రొ, తబ్ తారి బొ తిహారెహై"**

అనగా "భక్తి లేకుండానే తరింపజేస్తే, ఆ ఘనుడవు నీవే అవుతావు" అనునటువంటి విశుద్ధ దశ ఆరంభమవుతుంది. ఇప్పుడు మనమింక నడవాల్సిన పనిలేదు. ఇంక 'వారి' సంకల్పంలోకి తీసుకొనబడి దైవిక సెంట్రల్ రీజియన్ అనగా కేంద్ర మండలంలో మన ఈత (స్విమ్మింగ్) దానంతట అదే ప్రారంభమవుతుంది. మిషన్ ప్రార్థన యొక్క చివరి పంక్తి యొక్క రహస్యం కూడా ఇప్పుడు మన ఎదుట బహిర్గతమవుతుంది. **"నీ సహాయం లేకుండా నిన్ను పొందటం అసంభవం"** అని. బహుశా ఇటువంటి దశను పొందిన తర్వాతనే ఆంతరికంలో నుంచి గీతంలోని ఈ పంక్తులు గళమెత్తాయి–

**జ్ఞాన్ అవుర్ భక్తి సబ్ తమాశాయీ।**
**ఛోడా ఇన్ కొ తభీ వొ మిల్తేహై॥**
అనగా జ్ఞానం మరియు భక్తి అన్నీ తమాషాలే, వీటి అన్నింటిని వదిలేసాక 'వారు' కలుస్తారు.

నాకు జ్ఞాపకం ఉన్న ఒక విషయం ఏమిటంటే, పైన చెప్పిన దశలో మునిగి ఉన్న నా గీతం యొక్క ఒక పంక్తి ఈ విధంగా వల్లిస్తూ నన్ను కూడా నా బాబూజీలో లయం చేసింది. అది–

**సహజ్ మార్గ్ మే హై మర్–మర్ కె జియె కిత్నీ బార్,**
**లాశ్ కొ అపనే హీ కాంధోమ్ పై ఢోయా కితనీ బార్॥**
అనగా సహజమార్గంలో మరణించి మరణించి జీవించాను ఎన్నోసార్లు. శవాన్ని నా భుజాలపైనే మోసుకొనిపోయాను ఎన్నోసార్లు, అని.

బాబూజీ యొక్క ప్రతి మాటలోను దైవిక శక్తి యొక్క స్థిరత్వ ప్రవాహం ఉంటుంది. దానితో ప్రతి దశ మన అభ్యాసుల హృదయాలలో స్వయంగానే అవతరిస్తుంది. ఇంకా ప్రతి స్థానం యొక్క యాత్ర పూర్తిగా జరుగుతుంది అని నేను నా అనుభవం ద్వారా తెలుసుకున్నాను.

బాబూజీ యొక్క ఆధ్యాత్మిక పరిశోధన ఫలస్వరూపంగా మనకు సెంటర్ రీజియన్ (కేంద్ర మండలం) యొక్క దైవిక యాత్రకు చెందిన సౌభాగ్యం లభిస్తుంది. మనకు లభించిన ఈ సౌభాగ్యం ఎటువంటిది

అంటే, 'వారి' దివ్య సంకల్పంలో ప్రవేశం పొంది, మనం 'వారి' అనంత యాత్రలో ఈదుతూ (స్విమ్మింగ్ చేస్తూ) ఉంటాము. ఎందుకంటే, ఇప్పుడు (ఐడెంటిటీ) అస్థిత్వానికి తన విలువ ఎక్కడ ఉంటుంది. దివ్య విభూతి శ్రీ బాబూజీ యొక్క దివ్య సౌందర్యం అంతటా పొందిన మీదట ఇప్పుడు అర్పణ చేసుకోవటానికి ఏమీ మిగిలి ఉండలేదు. నా కలం కూడా స్వయంగా తనను బాబూజీకి సమర్పితం చేసుకొంది.

ఇప్పుడు భక్తికి చెందిన అనంత యాత్ర యొక్క దివ్య దశకు చెందిన (Little view) లఘు దర్శనం కల్పించిన తర్వాత నేను నా లేఖనిని ధన్యం చేయగలుగుతాను. ఎందుకంటే, ఈ అనుభవపూర్వకమైన లేఖనం పాఠకులకు ఆధ్యాత్మిక క్షేత్రంలో పొందటం సంభవం కాకపోవటమే కాదు, ఇది వ్రాయటానికి అతీతమైనది కూడా. దివ్య విభూతి శ్రీ బాబూజీలో లయ-అవస్థ పొందిన తర్వాత నా అస్థిత్వం (Identity) యొక్క స్థానంలో అంతటా దివ్యత్వం (Divinity) యొక్క ప్రకాశమే వ్యాపించి ఉన్నట్లు నేను అనుభూతి చెందాను. భూమా వైభవ దేశం అనగా సెంటర్ రీజియన్ (కేంద్ర మండలం)లో అభ్యాసీ ఈదటం జరిగాక 'వారి' దివ్య సంకల్పం మరియు 'వారి'లో పొందిన లయ-అవస్థ ఒక రోజున సెంటర్ రీజియన్ యొక్క ముఖ్య కేంద్ర బిందువులో మన (Identity) అస్థిత్వానికి కూడా ప్రవేశం కల్పిస్తుంది. ఆ తర్వాత, ఆ దివ్య క్షేత్రం  యొక్క శక్తిలో మునక వేయించి 'వారు' బయటకు తీస్తారు. ఇంక అప్పటినుంచి మళ్ళీ శ్రీ బాబూజీ మహరాజ్ వ్రాసిన దాని ప్రకారం, అస్థిత్వం తన అస్థిత్వాన్నే గుర్తించలేకపోతుంది (Identity cannot identify itself) వంటి దశ మన స్వరూపంగా అయిపోయినట్లు అనిపిస్తుంది. ఇటువంటి సాటిలేని, అనుపమానమైన అలంకరణ ద్వారా తన ప్రియమైన భక్తుడు, ద్వారంవద్దకు చేరుకున్నాడు అని అంతిమ సత్యం (అల్టిమేట్)కు తెలుస్తుంది.

**"అభ్యాసీ (Attachment) అనుబంధంతో పురోగమిస్తూ ఉంటాడు. అతనికి ప్రేమ అయితే (Divine) దైవంవైపు నుంచి లభిస్తుంది"** అనే శ్రీ బాబూజీ యొక్క ఈ దివ్య వాక్కులోని రహస్యం ఇప్పుడు తెలుస్తోంది. 'వారి' సహజమార్గ విధానం యొక్క సాధనా రహస్యం కూడా నేను అనుభూతి ద్వారా గ్రహించినది ఏమిటంటే, **"నీవు దైవానికి అనుసంధానమైతే, దైవం నీలోనే ఉన్నట్లు చూడగలవు (Attach yourself to Divine and you will see that Divine is in you)**" అని. ఇప్పుడు నేను దివ్య ప్రేమ యొక్క దివ్య రహస్యపు దశలను గురించిన అనుభూతిపూర్వకమైన లేఖనాన్ని 'వారి' దైవిక ఇచ్ఛ యొక్క ప్రసాద రూపాన్నే మీకు సమర్పిస్తున్నాను.

# 4. సాక్షాత్కారం అనంతరం

ఆశ్చర్యం ఏమిటంటే, ఈశ్వర సాక్షాత్కారం తర్వాత (Identity) అస్థిత్వం కూడా ఇంకా ఎక్కడికో పోవటానికి పరవశంతో సంసిద్ధంగా ఉన్నట్లు అనిపించేది. అది ఏమిటో తెలియని పరిస్థితిలో, అప్పుడే దివ్య పురుషుడు శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య ముఖారవిందపు మధుర మందహాసం యొక్క దివ్యత్వాన్ని వెదజల్లుతూ నాకు చెప్పినట్లుగా అనిపించింది. అది ఏమిటంటే, ఇప్పుడు 'వారు' నన్ను తమ దేశంలోకి తీసుకువెళ్ళు సామర్థ్యంలో, అంతిమ సత్యపు దివ్య వ్యాప్తిలో తమ ఈ కుమార్తెను ఆ దివ్య దశలో ఈత (స్విమ్మింగ్)ను అనుగ్రహించి తమ దైవిక ఇచ్ఛా శక్తి (will power) యొక్క సంకల్పమను నావలో, ధ్వంసమైన ప్రదేశం వంటి స్థితికి చెందిన అనుభూతి యొక్క అస్థిత్వం లయమైపోవునట్లుగా తీసుకువెళ్ళాలి, అని. (అనగా ఆ నావలో తీసుకువెళ్ళే సమయంలో ఏమీలేని అయోమయ స్థితి కలగకుండా చేశారు అని అర్థం) ఎందుకో తెలుసా? ఎందుకంటే, అస్థిత్వపు భ్రమ కూడా ఏ విధంగా లయమైపోతుంది అంటే, చివరకు ఆ అస్థిత్వం ఏమిటో, అది ఎవరి అస్థిత్వమో కూడా తెలియనంతగా! బాబూజీ మహరాజ్ దానికి (ఆ దశకు) కూడా ముక్తి కలిగించారని అనిపించింది. ఈ ధ్వంసమైన ప్రదేశం వంటి స్థితి అయితే వైరాగ్యం తీసుకుంది. ఎందుకంటే, దాని అస్థిత్వం కూడా లయమైపోయింది. మరైతే బాహ్య దశ ఇప్పటికే రూపాన్నే మార్చివేసుకుంది. అనగా ఆ దివ్య వైభవ వ్యాప్తియే తాను అన్నట్లుగా అయిపోయింది. లేఖిని వ్రాస్తే కూడా ఏమి వ్రాయాల్సి ఉంటుందో ఇప్పుడు మీరే చెప్పండి! వ్రాయాల్సింది ఆ దివ్య అనంతం యొక్క వ్యాప్తియే. దానిని చదివితే, అదే లయ అవస్థ యొక్క స్వరూపమై శ్రీ బాబూజీ యొక్క పవిత్ర అభయహస్తం యొక్క సహాయం పొంది అనంత పథం అనగా అల్టిమేట్ లేదా భూమా దేశం యొక్క బాటసారి అయ్యే సౌభాగ్యం లభించగలదు. కాని బాబూజీ ఏమి చెప్పారంటే, 'వారు' వచ్చింది "సమస్త మానవ మాత్రులకు అంతిమ సత్య దేశానికి తీసుకువెళ్ళే ఆహ్వానం మాత్రమే ఇవ్వడానికే కాకుండా అందరినీ అక్కడకు చేర్చే బాధ్యతతో వచ్చాను" అని చెప్పారు. ప్రియ పాఠకులారా! నేను కూడా శ్రీ బాబూజీ ఈ ధరణి మీద అవతరించిన రహస్యాన్ని ఎప్పుడు, ఎలా తెలుసుకొన్నానో చెబుతాను వినండి. దివ్య విముక్తాత్మలు (Liberated souls) శ్రీ బాబూజీ మహరాజ్ గురించిన విషయాన్ని మరల మరల ఇచ్చినటువంటి సందేశాలను వినడంవలన, ఇంకా ఎదుట వ్యాపించి ఉన్న దివ్య దేశపు వైభవంలో నా బాబూజీ మహరాజ్ ద్వారానే ఈత గావించిన తర్వాతనే దీనిని తెలుసుకోవటం సాధ్యమయ్యింది. ఇది (Wisdom) జ్ఞానానికి అతీతమైంది. సహజమార్గ సాధనలో అభ్యాసం ద్వారా అనంత యాత్రలోకి తీసుకువెళ్ళే నా పరమ జీవన సర్వస్వం బాబూజీ ఆధ్మాతిక దశ రూపంలో అనుభూతులు నాకు ప్రసాదిస్తూ ఉన్నారు. అప్పుడే ధరణిమీద బాబూజీ అవతరించినటువంటి పై రహస్యాన్ని నేను తెలుసుకోగలిగాను.

వాస్తవంగా సహజ సాధన ద్వారా (Realisation of Divine Vision) దివ్య దర్శనం యొక్క సాక్షాత్కారం సమక్షంలో పొందుతూ వెళ్ళటమే 'అనంత యాత్ర' యొక్క అర్థం. ఆ అనంతమైన భూమా యొక్క దివ్య దేశపు జాడ తెలుసుకుని ఎన్నడూ ఎవ్వరూ వ్రాయటం జరగలేదు. ఆ దివ్య దేశం నుండి, దాని శక్తి మీద ఆధిపత్యం కలిగి ఉన్న దివ్య విభూతి శ్రీ బాబూజీ యొక్క అవతరణ ఇక్కడ జరిగి ఉండకపోతే ఈ పృథ్వి కూడా ఈ అలౌకిక అనంతంలో దాగి ఉన్న ఈ అంతిమ సత్యపు రహస్యాన్ని

తెలుసుకొనగలిగేది కాదు. కాని దీనిని అర్థం చేసుకొనేది ఎవరు? 'వారి' కృప లేకుండా ఆ దైవిక సాక్షాత్కారం యొక్క జాడ తెలుసుకోవడం అసంభవమే. విషయం చెప్పాలంటే, ఎప్పుడైతే గొప్ప గొప్ప విద్వాంసులు సహజమార్గ సాధనను తమదిగా స్వీకరించి భక్తి మార్గాన్ని ఆశ్రయించారో, అప్పుడు నేను "వీరు అనగా శ్రీ బాబూజీ దివ్య పురుషుడు (Divine Personality)" అని అంటూ ఉంటే నేను వింటూ వచ్చాను. కాని నేను విద్యావంతురాలిని కాదు కనుక, ఈ మాటలు వింటూ ఉండేదానను అంతే! 'వారు' తమ ఈ కుమార్తెను ఆధ్యాత్మికత యొక్క లోతైన పరిశోధన కొరకు ఎంపిక చేసుకున్నారు అనే విషయం కూడా నాకు తెలియదు. ఈ మాత్రమే చెప్పగలను. నన్ను 'వారు' తమ దైవిక ఆలోచనలోకి తీసుకున్నారు. అంతే కాకుండా, 'వారు' ఎక్కడ నుండి అయితే ప్రకటితమయ్యారో ఆ దివ్య దేశం వరకు తమ కనుసన్నల్లోనే ఉంచుకుంటూ, తమ ప్రాణాహుతి శక్తి ప్రవాహంలో లయం చేసుకుంటూ ఉన్న శ్రీ బాబూజీ, ఎప్పుడైతే నా ఇంటిలో 'వారి' ప్రథమ దర్శనాన్ని మొదటి రోజున పొందానో, అప్పుడు 'వారి' ఆవిర్భావం నా హృదయంలో ప్రవేశించి, నా ఆంతరికంలో దాగి, ఎక్కడో లోతుగా స్థిరమైపోయినట్లుగా అనిపించింది. సహజమార్గ సాధనలో నిరంతరం దైవ ధ్యానంలో లీనమై ఉంటూ, నేను భక్తి యొక్క (Various stages) అనేక అంచెల్లో లయావస్థను పొందాను. ఇంకా ఇప్పటికీ నాకు స్పష్టంగా జ్ఞాపకం ఉన్న విషయం ఏమిటంటే, ప్రతి అంచెను (stage) దాటిన తర్వాత 'వారి' దివ్య సామీప్యత నన్ను ఏ విధంగా సంరక్షించింది అంటే, ముందుగా నేను ఆధ్యాత్మిక దశలలో మునిగి ఉన్న ఆనందంలో పరవశమైపోయాను. ఆ తర్వాత నా బాబూజీ నన్ను వాటిలో లయ–అవస్థ ప్రసాదించారు అని గ్రహించాను. లయ–అవస్థ పొందిన తర్వాత నేను ఇలా వ్రాశాను: "బాబూజీ! ఈ దశ నా స్వరూపంగా అయిపోయినట్లుగా నాకు అనిపిస్తోంది" అని. సామీప్యతానుభవమైతే మాత్రం, స్థానం, ప్రదేశాల హద్దుల బంధనాన్ని త్రెంచివేసింది. నేను లఖీంపుర్ ఖేరీలో ఉండేదానిని. మరి బాబూజీ మహరాజ్ షాజహాన్‌పూర్‌లో ఉండేవారు. కాని తరుచుగా నేను ఎక్కడ ఉన్నానో, ఆ జ్ఞానం కూడా లేకుండా మరచిపోయి ఉండేదానను. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'వారు' నన్ను ప్రతి దశలోను ఏ విధంగా ఉంచేవారు అంటే, ఆ దశలో ఉంటూ కూడా ప్రాపంచిక జీవనంలో లేదా విషయాలలో ఎటువంటి తేడా లేనట్లుగా ఉండేది.

ఇప్పుడు రెండవ ఆశ్చర్యకరమైన విషయాన్ని నేను నా బాబూజీకి ఉత్తరంలో, "బాబూజీ! కూర్చుని కూర్చుని ఉండగానే నేను ఏదో తెలియని దేశంలో ఉంటున్నట్లుగాను, క్రమంగా అక్కడి అనుభవాలలో నేను స్వయంగా మునిగిపోయి ఉన్నట్లుగాను అనిపిస్తోంది. అంతేకాదు, నా బాబూజీ! ఎప్పుడైనా క్షణికంగానైన స్పృహ కలిగింది అంటే, అది 'నా బాబూజీ దేశం' అనిపిస్తోంది" అని వ్రాశాను. 'వారు' అందుకు సమాధానంగా, "బిటియా! నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే, సాలోక్యత స్థితి నిన్ను తరింపజేస్తోంది. ఈశ్వరేచ్ఛ ఉంటే, ఇంకా ఉన్నతి పొందుతూ ఉంటావు" అని వ్రాశారు.

మూడవది అయిన ఈ ఆశ్చర్యకరమైన దశలో నా (Remembrance) జ్ఞాపకాన్ని లేదా నేను ఉన్నాను అను భావం నుంచి శాశ్వతంగా నన్ను స్వతంత్రురాలిగా చేసినట్లుగా ఉంది. ఆ స్థితి ఏమిటో తెలుసా? నేను నా బాబూజీకి ఇలా వ్రాశాను: "బాబూజీ! మూడు రోజుల నుండి అద్దం ముందు ఎప్పుడూ నిలబడలేక పోతున్నాను. ఎందుకంటే, దానిలో నా ముఖానికి బదులు ఈశ్వరీయ సౌందర్య దర్శనంతోపాటుగానే

తమ దివ్య ముఖారవిందం నాకు కనిపిస్తోంది. అంతేకాదు, స్పర్శలో కూడా తమ యొక్క పవిత్ర దివ్య స్పర్శయే కలుగుతోంది" అని. దానికి ప్రేమతో కూడిన శ్రీ బాబూజీ గారి సమాధానం "ఇప్పుడు నాకు కూడా అద్దంలో, నా ముఖానికి బదులుగా నీ ముఖం కనిపిస్తున్నది. బిటియా! దీనిని ఏమని చెప్పాలి! మన సమర్థ సద్గురు శ్రీ లాలాజీ సాహెబ్ కృప ఎటువంటిది అంటే, నాకు నీలో దివ్య సారూప్యతా స్థితి యొక్క స్వచ్ఛమైన రూపం కనిపిస్తోంది. దైవం నిన్ను ఆధ్యాత్మికోన్నతి శిఖరంవరకు చేర్చుగాక!" అని వ్రాశారు. కాని నా అనుభవం ఏమిటంటే, ఇటువంటి పరమానందమయమైన స్థితి ఒకటి, రెండు రోజుల్లోనే రానున్న (రాబోవు) దశను వెతుక్కుంటూ ఉంది. ఈ విషయం **బాబూజీకి తెలిపితే 'వారు' ఏమన్నారంటే, "బిటియా! అనంతం యొక్క దారిలో విస్తరించిన చిన్న చిన్న పుష్పాలు మాత్రమే అవి. దివ్య ఉద్యానవనం యొక్క సౌందర్యాన్ని ఎప్పుడు చూస్తావో, అప్పుడు నా ఆనందానికి హద్దులు ఉండవు. అది కూడా శీఘ్రంగానే చూస్తావు" అని అన్నారు.**

ఇప్పుడు ఇంటి (ప్రాపంచిక) పనులన్నీ ఆచరిస్తూ కూడా సహజమార్గంలో శ్రీ బాబూజీ ద్వారా చెప్పబడిన దైవ ధ్యానంలో మునిగి ఉంటే, అప్పుడు అనంత మార్గం కూడా సులభమైపోతుంది. నేను గమనించింది ఏమిటంటే, ఈశ్వరీయ ధ్యానం యొక్క తన్మయత్వాన్నికి నేను నచ్చి ఉండాలి లేదా నాకు అది ఎంతగా నచ్చింది అంటే, తర్వాత నేను నా స్థితిని గురించి నా బాబూజీకి లేఖ వ్రాశాను. ఏమని అంటే, "బాబూజీ! ఇప్పుడు దశ అయితే స్వయంగా చెబుతోంది, నేను వ్రాస్తున్నాను. అది ఏమిటంటే, ఇప్పుడు 'ఏ మాయగాని, ఏ భయంగాని, భ్రమగాని లేవు. మీరు దగ్గర ఉండగా మరింక నేను లేనప్పుడు, అద్దానికి నా రూపం ఏమి తెలుస్తుంది' అన్నట్లుగా ఉంది. శరీరంగాని, పేరుగాని నాకు తెలియకుండానే వాటి పని అవి చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. నాకు వాటి గురించి తెలియను కూడా తెలియదు. ఇంతే కాకుండా, బంధనం అని దేనిని అంటారో, ఆ శబ్దానికి అర్థమే నాకు తెలియకుండా ఉంది" అని వ్రాశాను. దానికి సమాధానంగా శ్రీ బాబూజీ, "బిటియా! సాయుజ్యత స్థితి యొక్క కలయికలో ఇప్పుడు నీ స్థితి స్నానమాడుతోంది. ఈ స్థితిలో కూడా నీకు పరిపూర్ణత లభించి తీరుతుంది" అని వ్రాశారు. ఈ 'పరిపూర్ణత' (Perfection) అను శబ్దం యొక్క అర్థం ఇప్పుడు నేను ఏమి తెలుసుకున్నాను అంటే, స్థితి ఉండి పోయినప్పుడు నేను ఉండకూడదు. దీని అర్థం ఏమిటో తెలుసా? నేను ఇప్పుడు వ్రాస్తున్న సమయంలో గ్రహించాను. అది ఏమిటంటే, ఎవ్వరైనా నన్ను చూసినట్లయితే, వారికి నా స్థితియే కనిపిస్తుంది, కాని నేను కనిపించను. ఇప్పుడు నేను అర్థం చేసుకున్నది ఏమిటంటే, స్థితుల యొక్క లయ-అవస్థ అయితే హద్దు దాటిపోయింది. అయినప్పటికి బాబూజీ నాకు ఇప్పుడు వ్రాసిన ఉత్తరంలో ఏమి వ్రాశారు అంటే, "నీ స్థితి ఐక్యంలో ఐక్యం (ఫనాయత్-దర్-ఫనాయత్) కావటం వంటిది కలగబోతున్నది" అని. అనగా లయ-అవస్థ కూడా లయం కావటం ఆరంభమైపోయింది అని.

యదార్థం ఏమిటంటే, స్థితిని గురించి వ్రాసిన తర్వాత, ఎప్పుడైతే శ్రీ బాబూజీ సమాధానం మరియు దశ పేరు వచ్చిందో అప్పుడే ఈ అద్భుత ఆధ్యాత్మిక దశల అనుభూతి వ్రాయటం సంభవమైంది. **"శరీరం గురువు కాదు, శరీరాన్ని గురువుగా భావించేవారు గురు-పశువులవుతారు కాని, గురు-భక్తులు కారు" అనే శ్రీ బాబూజీ గారి ఈ వాక్కు కూడా సత్యదశ (Condition of Reality) పేరుతో నా సమక్షంలో స్పష్టమైంది.**

యదార్థం ఏమిటంటే, "గురువు" అను శబ్దం యొక్క అర్థం నేటివరకు నాకు తెలియనే లేదు. ఎందుకంటే, "గురువు సాధనకు ప్రాణం." ఈ మాత్రం తప్పనిసరిగా చెప్పాలనుకుంటున్నది ఏమిటంటే, శ్రద్ధ మార్గం చూపుతుంది; పైన చెప్పిన దశలు ఆ మార్గంలోని రత్నాలు, అని. **శ్రద్ధ యొక్క పూర్తి సారం తన ఖజానాను ఇచ్చి, భక్తి యొక్క ద్వారాన్ని తెరచి, అభ్యాసీ హృదయంలో ప్రవేశం పొందుతుంది. ఇప్పుడింక భక్తిరసం యొక్క ఉత్పత్తి ప్రారంభమవుతుంది, అని నేను గ్రహించాను.** ఎప్పుడైతే మానవ భావన (అనగా తన ఉనికి యొక్క భావన) తొలగిపోతుందో, అప్పటి నుండి భక్తిరసంలో తడిసిపోయి, అనగా స్వతహాగానే వచ్చే నిరంతర ఆంతరిక ఆనందం, ఈశ్వరీయ (దైవిక) ప్రేమరసంలో శాశ్వత రూపంలో మునిగి ఉంటుంది అని నేను అనుభూతి చెందాను. అనగా (Divine attachment) దివ్య అనుబంధం మన అభ్యాసుల హృదయాల్లో ఆ ప్రేమను పొందటానికి ఉరకలువేస్తూ ఉంటుంది. అంతే, ఇంక అప్పటి నుండే హృదయంలో భక్తి జనిస్తుంది. అది ఆ దివ్యప్రేమను పొందటంలో వివశమైపోతూ ఉంటుంది. దీనిని సహజమార్గ సాధన ద్వారా నా బాబూజీయే నాకు అనుభవింపజేసి శిక్షణ నిచ్చారు. 'వారి'తో మన సంబంధం ఎంత సత్యవంతమైనదో, మనకు ఈ దశ ప్రాప్తించిన మీదటనే గ్రహింపుకు వస్తుంది. ఈ సందర్భంలో నేను, నా బాబూజీకి ఇలా వ్రాశాను: **"బాబూజీ! ప్రాపంచిక నానుడి ఒకటి ఉంది. అది ఏమిటంటే, స్వయంగా తన కాలిపగుళ్ళ బాధను అనుభవించనివారికి ఇతరుల బాధ ఎలా తెలుస్తుంది" అని. కాని ఆధ్యాత్మికత విషయంలో దీని అర్థం తిరగబడినట్లుగా ఉంటుంది. ఎందుకంటే, నా అనుభవం ప్రకారం, కాలిపగుళ్ళు (అనగా కలవాలను తపన) 'వారి'కి కలిగితే, ఆ బాధ నాకు కలుగుతుంది.** అనగా దశారూపం మారిపోయింది. అనుపమేయమైన భక్తిని పొంది "నేను ఎక్కడ ఉన్నాను" అనేది మరచిపోయి ఉన్నాను. అయితే ఎక్కడో ఒక బాధ లేదా నొప్పి గుచ్చుకున్నట్లుగా ఉన్నటువంటిది నన్ను చైతన్యపరుస్తోంది –"నీవు జీవించియే ఉన్నావు, ఇక్కడనే ఉన్నావు" అని. అప్పుడు భక్తిరసంలో మునిగి ఉన్న ఒక కవి యొక్క కవితలోని చిన్న పంక్తి నా జ్ఞాపకంలో మేల్కొని, నన్ను నా దశలో ఎలా జాగృతం చెయ్యాలో వంక (నెపం) వెతుకుతున్నట్లు ఉంది. అనగా బాధ పొంగి పొంగి నీ స్థానం 'హృదయం' అని చెబుతున్నది. రెండవ వైపు హృదయం ఏ విధంగా నిమగ్నమై ఉన్నదంటే, ఇంకొక కవిత స్వానుభవ రూపంలో "ప్రియుని చిత్రం హృదయంలో ఉంది. కొంచెం మెడ వంచి తొంగి చూడు నీకే తెలుస్తుంది" అని చెప్పినట్లు ఉంది. ఇటువంటి లయ–అవస్థలో మునిగి ఉన్న స్థితి, నా గీతంలోని పంక్తిని పరవశిస్తూ ఏమని పాడుతోంది అంటే, "తపన తపించిపోవటం చూశాను, దప్పిక తననే తాగేసింది, ఎటుచూసినా నిన్నే చూశాను, ఇది ఎంత నూతన విషయమో కదా!" అని. నా బాబూజీ మహరాజ్ యొక్క శుభాగమనం యొక్క సత్యాన్ని నేను నా ఎదుట ప్రత్యక్షమైనట్లుగా స్వయంగా చూస్తూ ఉన్నది ఏమిటంటే, "వారు మానవ మాతృలను అంతిమ సత్యం వరకు చేర్చటానికి వచ్చారు" అని. ఎందుకంటే, నేను అనుభవపూర్వకంగా వ్రాసింది ఏమిటంటే, సారూప్యతా దశ అనగా ఈశ్వరీయ సౌందర్యం వెనుక మరియు ప్రతి దశలోను నేను నా బాబూజీ యొక్క మృదుహాసంతో కూడిన ముఖారవింద దర్శనాన్ని పొందాను. మనం 'వారి' పర్యవేక్షణలోనే కొనసాగుతున్నామన్న సత్యం కూడా వెల్లడి కావటం గమనించాను. నేను ప్రతి క్షణమూ 'వారి' సమక్షంలోనే ఉన్నాను అనే ఈ దైవిక సత్యం యొక్క యాదార్థతను కూడా నా బాబూజీ మహరాజ్ కృపవల్లనే స్పష్టంగా గమనించాను. అప్పుడప్పుడు రాత్రి నిద్ర నుంచి లేస్తూనే 'వారి' సాన్నిధ్యం యొక్క సవ్వడిని గ్రహించాను. ఎందుకంటే, 'వారు' మానవ మాతృలను ఆధ్యాత్మికతకు చెందిన

ఉత్తమ స్థాయిలకు తీసుకువెళ్ళటం కోసమే ఈ పృథ్వీమీదకు దిగివచ్చారు కనుక. **'వారు' సర్వవ్యాపిగా ఉన్న జాడను నేను ప్రతిచోట 'వారి' సాన్నిధ్యం యొక్క సవ్వడి ద్వారానే తెలుసుకున్నాను.**

ఇంతేగాకుండా, 'వారి' సహజమార్గ సాధనలో 'వారి' ప్రాణాహుతి శక్తి ధారను పొంది, మన అభ్యాసుల హృదయాలలోనే కాకుండా ఈ పృథ్విలోనూ మరియు వాతావరణంలోనూ కూడా ఆనంద తరంగాలు ఉరకలు వేస్తున్నాయి అని నేను గ్రహించాను. నేను నా ఉన్నతమైన ఆత్మిక దశలలో ఒక రహస్యాన్ని గ్రహించాను. అది ఏమిటంటే, దశ యొక్క అనుభవంలోనైతే నా హృదయం వారిపట్ల ప్రేమలో నిమగ్నమై ఉన్నట్లుగాను, ఇంకా ఎప్పుడైతే హృదయం ప్రేమతో నిండిపోతుందో, అప్పుడు నా హృదయం హద్దులను అతిక్రమించి అంతటా వ్యాపించిపోయినట్లుగాను నాకు అనిపించింది. అప్పుడే బాబూజీ నాకు ఇలా వ్రాశారు కూడా. ఏమని అంటే, "నీ హృదయం హద్దులు దాటి విరాట్ హృదయంలో కలిసిపోయింది" అని. కాని దీనిని వ్రాస్తున్న సమయంలో 'వారి' దివ్య ప్రేమ నన్ను తీర్చిదిద్ది, నన్ను తమలో ఇముడ్చుకున్నట్లుగాను, విరాట్ హృదయంలో ప్రవహింపజేసినట్లుగాను ప్రత్యక్షంగా నాకు స్పష్టమయ్యింది. ఎందుకంటే, 'వారు' మనకొరకే ఈ భువికి తరలివచ్చారు కనుక. నేను సాధనలోని నా అనుభవంలో, అనంత యాత్రలో మధ్యన పొందే ప్రతి దశకు పరిమితి (Limit) ఉండటం వలన అనుభవంలో స్థాయిలు (Stages) మారుతూ ఉంటాయి అనే ఈ యదార్థాన్ని స్పష్టంగా చూశాను. బహుశా అందుకే బాబూజీ ప్రతి రీజియన్ (మండలం)ను పరిశోధనచేసి ఉంటారు. యాత్ర యొక్క ప్రతి స్థాయిలోను తేలికదనం, ఇంకా అక్కడ వ్యాపించి ఉన్న పూర్తి దశ యొక్క అనుభూతులను కలుపుకొని వాటిలో లయమై ఉంటూనే క్రమక్రమంగా అంతిమ సత్యంలో అభ్యాసీ ప్రవేశించటానికి తయారవుతూ ఉంటాడు. ఇంకొక విషయం ఏమిటంటే, శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క కృపా శక్తి యొక్క ధారా ప్రవాహం ప్రతి దశకు చెందిన శక్తిలో మునిగి తేలుతూ ముందుకు సాగిపోతున్నప్పుడే ప్రతి దివ్య దశ ఆధ్యాత్మికతలో అదే రూపందాల్చి ధన్యతనందుతుంది. మన శ్రీ బాబూజీ, ఆదిశక్తి యొక్క అధిపతి అని, 'వారి'లోనే అభ్యాసీని తనలాగ చేసుకునే సమర్థతా సాగరం ఉంది అని నేను గ్రహించాను. కేవలం 'వారి' కృప మూలంగానే, బాబూజీ భూమా నుంచి దిగివచ్చిన (Divine Personality) దివ్య పురుషుడు అనీ, మానవ మాత్రులను అంతిమ సత్యం వరకు చేర్చటమే 'వారి' సంకల్పం అనీ జనుల ద్వారా చెప్పబడిన ఈ మాటలు వినటం జరిగింది. వాస్తవానికి (Divine Research) దివ్య పరిశోధన ద్వారా నాకు ఉన్నతిని కల్పిస్తూ 'వారు' ముఖ్య దశలను కనుగొన్నారు. ఇంకా వాటి శక్తిని, అనుభవాలను నాలో కల్పిస్తూ, ప్రతి దశ యొక్క క్షేత్ర శక్తిని మరియు అనుభవాన్ని అంచనా వేసి, రానున్న అభ్యాసులకు శ్రేష్ఠమైన ఉన్నతిని కల్పించటం కోసం 'వారు' శాశ్వతమైన మార్గాన్ని ఏర్పాటు చేశారు. సహజమార్గం యొక్క సాధన మరియు సామర్థ్యం, (Divine Light) దివ్య కాంతి యొక్క తేజస్సు (Brilliance) తమ దివ్య పురుషుడు (Divine Personality) బాబూజీ యొక్క దివ్య ప్రాణాహుతి శక్తిలో స్నానమాడి మానవ మాత్రులను "రండి, దివ్య దేశం యొక్క ఈ దివ్య మార్గం అందరికోసం శాశ్వతంగా, దైవమే స్వయంగా మనల్ని తీసుకుని వెళ్ళటానికి వచ్చారు అన్నట్లుగా తెరువబడి ఉంది" అని పిలుపు నిస్తున్నట్లుగా ఉంది.

మైండ్ రీజియన్ అనగా హిరణ్యగర్భ మండలం అంటే ఏమిటో నేను ఎప్పుడు తెలుసుకున్నానో చెబుతాను వినండి. నేను ఉత్తరంలో నా బాబూజీ మహరాజ్‌కు **–"బాబూజీ! నాకు ఇలా అనిపిస్తోంది,**

**ఏమని అంటే, నాకు తమ జ్ఞాపకం కలుగుతున్నప్పుడు నేను మాయమైపోతున్నాను. అయితే అనుభవం మాత్రం తమరే నన్ను జ్ఞాపకం చేసుకుంటున్నట్లుగా చెప్తోంది"** అని వ్రాశాను. అప్పుడే నాకు బాబూజీ మహరాజ్ నుంచి జవాబు వచ్చింది. "నాకు సంతోషంతో పాటు పారవశ్యం కూడా కలుగుతోంది. ఎందుకంటే, ఇప్పుడు 'వాని'లో నీ జ్ఞాపకం కలిసిపోయింది కనుక. ఇప్పుడు ఈ జ్ఞాపకం యొక్క జ్ఞాపకం కూడా నీ అనుభవంలో లయం చేసుకుంటున్నావు. ఇదే నీ ధ్యానం. ఇదే నీ ధ్యానం యొక్క స్థానంగా అయిపోయింది" అని 'వారు' వ్రాశారు. ఇంతేగాకుండా, నాలో అపరమిత శక్తి యొక్క అనుభవం ఉండేది. అప్పుడే శ్రీ బాబూజీ, "ఆత్మ పరమాత్మలో లయమైపోయింది కనుక ఇప్పుడు నీవు పరమాత్మ శక్తితో పూర్తిగా నిండిపోయావు. ఇప్పుడు లాలాజీ సాహెబ్ నీకు పురోగతి ప్రసాదిస్తూనే ఉండుగాక!" అని వ్రాశారు. చివరకు 'తథాస్తు' అని తమ దివ్య ఆశీస్సుల ముద్రవేశారు.

భూమా నుండి దిగివచ్చిన దివ్య విభూతి శ్రీ బాబూజీ మహరాజ్ సామర్థ్యం, అనంతమైన మానవ ప్రేమ మరియు ప్రతి దశ మీద ఆధిపత్యం కలిగి ఉన్న 'వారి' సామర్థ్యాల అనుభూతి గురించి నేను ఈశ్వర సాక్షాత్కారం (God Realisation) యొక్క మహర్దశలో లీనమైన తర్వాతనే గ్రహించాను. ఎప్పుడైతే 'వారు' నన్ను ఈశ్వరీయ పరమ శక్తి యొక్క ముఖ్య కేంద్రంలో మునక వేయించి బయటకు తీశారో అప్పుడు నా ఆధ్యాత్మిక డైరీలో, "నాకు ఎలా అనిపిస్తోంది అంటే, నా అస్థిత్వం (Identity) ఈశ్వరీయ శక్తి యొక్క దర్పణంగా అయిపోయింది అన్నట్లుగా ఉంది" అని వ్రాసుకున్నాను. నాలుగువైపులా దివ్య సౌందర్యం యొక్క దైవిక తేజస్సు (ఆరా) ఉండేది. కాని ఉండి ఉండి (Divine Nature) దివ్య ప్రకృతి నాకు ఈ దివ్య సత్యపు స్థితిని కల్పిస్తూ చైతన్యపరుస్తూ ఉన్నట్లుగా ఉంది. ఈ దివ్య సత్యపు స్థితి ఏమిటంటే, "ఎదుట బాబూజీయే తమ అనంత వైభవం యొక్క ఈ మహా క్షేత్రంలో తమ దివ్య సంకల్పమను నావలో కూర్చుండబెట్టి యాత్ర చేయిస్తున్నట్లుగా ఉండటమే." ఈ క్షేత్రం యొక్క ద్వారపాలకుడు ఎవరో తెలుసా? అయితే వినండి. పార్షద్ స్థితిలాగానే లేదా తురీయావస్థ వ్యాప్తియే ఉంది. దీని వివరణ నేను నా ఇతర పుస్తకాలలో కూడా ఇచ్చాను. నా బాబూజీ యొక్క మాధ్యమంలో ఈ దశ యొక్క సంబంధం అనంత శక్తి (భూమా లేదా అల్టిమేట్) యొక్క క్షేత్రంతో ఉన్నట్లుగా ఉంది. ఎటువంటి అలౌకికమైన అనుపమాన స్థితి మరియు ప్రేమను అందరికీ వెదజల్లుతూ ఉన్న దివ్య పురుషులు నా ఎదుట ఉన్నారో కదా! నా సమక్షంలో, ఏ దివ్య దశకు చెందిన దేశమైనా లేదా అనంత దశలలోను ఇమిడి ఉన్న భూమా యొక్క రహస్యం మరియు అనంతం యొక్క ఒడిలో ఉన్న ప్రతి దశ యొక్క శక్తి అంతా నాదే అన్నట్లుగా అనిపిస్తోంది. కాని 'వారు' నా సంరక్షణ కోసం దాని స్పర్శ నాకు కలగకుండా చేసేవారు. అలా సంరక్షించటానికి కారణం ఏమిటంటే, ఆ దివ్య శక్తి మూలం (source) యొక్క స్పర్శ కూడా స్థూల భౌతిక శరీరం సహించలేనిదిగా ఉంటుంది. అలా జరిగితే (స్పర్శ కలిగితే) ఆ భౌతిక శరీరం వెంటనే నశించిపోతుంది. అనగా దశను నా అనుభూతిలో నింపుకొని ఉండి కూడా నేను మాటలతో దీనిని కూర్చలేకపోయాను. కాని మానవుల హితం కొరకు ఈ పుస్తకంలో ఏదో కొంచెంగానైనా వ్రాసాను అంటే, అది 'వారి' దివ్య ప్రేమ యొక్క భిక్ష. అది కూడా అందుకు క్రమంగా సామర్థ్యం 'వారే' నాకు ప్రసాదించారు కనుకనే సంభవమైంది. శ్రీ బాబూజీ ప్రతి దశ యొక్క అనుభూతుల్లో నాకు లయ-అవస్థను కూడా ఏ విధంగా అనుగ్రహించారు అంటే, దాని మూలంగా నేను అనుభూతి

ద్వారా ఎదుట వ్యాపించి ఉన్న దశ మరియు ప్రతి స్థితిలోను ఉన్న శక్తిని గురించి కూడా నా పుస్తకంలో వ్రాసి నా కలం యొక్క శిరస్సును శాశ్వతంగా ప్రతిభావంతంగాను, ఉన్నతంగాను ఉంచగలగాలి అని. ఎందుకో తెలుసా? బహుశా 'వారి' దివ్య అవతరణతో ఇప్పుడు పృథ్వి సదా ఆదిశక్తి యొక్క చరణ చుంబనంతో నిండు కుండలాగా ఉండాలి, అని.

ఈ పుస్తకం వ్రాయటంలో నా కలం, సమర్థ సద్గురు లాలాజీ సాహెబ్ తమ ఏడు నెలల ప్రార్థనను ఈశ్వరీయ రూపంలోకి మలిచి ఆదిశక్తి చరణాల చుంబనం గావించగా, అవతరించిన శ్రీ బాబూజీలోనే విలీనమై, 'వారి'ని దివ్య పురుషులుగా చెప్పిన జనులకు వర్ణిత స్వరూపాన్ని ఇవ్వబోతోంది. అటువంటి మహత్ శక్తి అవతరణ కోసం ఆక్రందనతో కూడిన పిలుపు ఈ యుగానిదీ మరియు దివ్య ప్రకృతి యొక్క ఆదేశం కూడా ఆ పిలుపు యొక్క చైతన్య స్వరూపమే. అయినా కూడా దానిని పరిపూర్ణం చేయటానికి బాధ్యతను తీసుకొని, అది సఫలవంతంగా ఉంచటంలో శ్రీ లాలాజీ ఆది-గురువు, అనగా ప్రక్రియ (నేర్పు, Technique)ను చేపట్టి సమర్థ మరియు సద్గురు అను బిరుదులతో సుశోభితులయ్యారు. **వారి** పూర్తి నామం "ఆదిగురు, సమర్థ సద్గురు"గా అయి, ఈశ్వరప్రాప్తికైన మెళకువ (Technique) మరియు శక్తితో సంపన్నులయ్యారు. "లాలాజీ సాహెబ్ శ్రీ బాబూజీలో విలీనం (మెర్జ్) అయి ఉన్నారు" అను విషయం ఇప్పటివరకు వింటూ వచ్చాను. మరైతే ఒకరి శరీరం మరొకరిలో ఎలా ప్రవేశిస్తుంది? అనే నా ప్రశ్నకు సమాధానం కూడా నాకు ఇప్పుడు నా ఎదుట స్పష్టమై, నా లేఖనంలో ఇమిడ్చి తన కుమార్తె వంటి ఈ శిష్యురాలిపై ఎటువంటి దివ్య ప్రేమ ఉంటుందో తెలిపి, మానవ జీవితాన్ని ధన్యం చేస్తుంది. అయితే వినండి. "నాకు ఆరు రోజులప్పుడు నా లాలాజీ సాహెబ్ నా హృదయంలో ప్రసాదించిన దివ్య శక్తి ప్రవాహం అంతటినీ నేను పూర్తిగా త్రాగివేశాను (జీర్ణించుకున్నాను)" అని బాబూజీ చెప్పినప్పుడు నేను గ్రహించింది ఏమిటంటే, అప్పుడే ఈ బాలకుడు అనంత శక్తి భూమా యొక్క అంశ అని సమర్థ సద్గురువులు శ్రీ లాలాజీ సాహెబ్ కనుగొన్నారు, అని. ఇంక అప్పటి నుండియే **వారి** (లాలాజీ) ఆలోచనలను 'వారి' (బాబూజీ) శరీర రక్షణ కొరకు 'వారి'లో ప్రవేశపెట్టినట్లుగాను, అది కూడా ఎలా అంటే, శక్తి యొక్క పట్టు తన చేతిలో ఉండే విధంగా చేసినట్లు కూడా నేను చూశాను. ఎందుకంటే, అనంత ఆదిశక్తి, తన పట్టు మూలాన్ని మరియు దివ్య బాలుని భౌతిక శరీర సంబంధాన్ని, ఆ బాలుని రక్షణ కొరకు ఆ సమర్థ సద్గురువు యొక్క కమల హస్తాన్ని స్వయంగా పట్టుకునేట్లు చేసింది.

సహజమార్గ సాధనలో విలీనమైపోయిన నా లేఖనాలు, గీత రచనలు 'వారి' ప్రత్యక్షతను పొందుతూ, భూమా నుంచి అవతరించిన నా బాబూజీ దైవిక కార్యంలో సమాహితులైన దివ్య పురుషులు (Divine Personality) అనే రహస్యాన్ని ప్రత్యక్షంగా పొందాను. నా ప్రతి లేఖనం యొక్క అనుభూతి, అందరి హితం కొరకు ఈ దివ్య ఈశ్వరీయ రహస్యాన్ని వెల్లడి చేస్తోంది.

శారీరిక జీవనంలో ఉంటూ కూడా జీవితం నాకు ఎటువంటి అనుభూతిని ఇచ్చింది అంటే, స్వయంగా నా శరీరమే నాకు అనుభూతితో నిండిన ఈ గీతాన్ని వినిపిస్తోంది. అది-

**సహజమార్గ్ మే హై మర్ మర్ కె జిఏ కిత్నే బార్।**
**లాష్ కో అప్నే హీ కాంధోన్ పే ఢోయా కిత్నే బార్॥**

అనగా సహజమార్గంలో మరణించి మరణించి జీవించాను ఎన్నోసార్లు. నా ఈ శవాన్ని నా భూజాలపై మోసుకుపోయాను ఎన్నోసార్లు. ఎవరైన ఇప్పటివరకు ఎప్పుడైనా ఇటువంటి అనుభూతిమయ జీవనాన్ని గడిపారా? బహుశా ఈ కారణంచేతనే పాట యొక్క ఇంకొక పంక్తి–

**జిందగీ జీ రహీ హై, ఆప్ సే రోషన్ హై హూయీ**

అనగా జీవితం గడుస్తోంది మీ నుంచి వెలుగును పొంది, అని మరల మరల పాడుతోంది.

దివ్య పురుషుడు (Divine Personality) అయిన శ్రీ బాబూజీని గురించి ఏమని, ఎంతగా వ్రాయశక్యమవుతుంది! 'వారు' తమ ప్రత్యక్షతను ఎంతవరకైతే (దశల రూపంలో) నాలో కల్పిస్తున్నారో అంతవరకు మాత్రమే అని నేను గ్రహించాను. **కేవలం 'వారి' నిస్వార్థమైన ప్రేమ, 'వారి' దివ్య సంకల్పం యొక్క అనుభూతిలో 'వారి' ప్రత్యక్షతను పొందుతూనే, నా "అనంత యాత్ర" పుస్తకం యొక్క ఐదు భాగాలను వ్రాయగలిగాను.** మొట్టమొదటిగా, సహజమార్గ సాధనలో 'వారి' ద్వారా చెప్పబడిన ధ్యానంలో మునిగి ఉన్న నాకు ఎప్పుడైతే నా స్థానంలో 'వారి' దివ్యత్వం యొక్క అనుభూతి లభించడం ప్రారంభమైందో, అప్పటి నుండి నా హృదయం 'వారి' చరణాలకే సర్వస్వం సమర్పితమైపోయింది. ఈ 'సర్వస్వం' అను దానికి నా దృష్టిలో అర్థం ఏమిటంటే, ఆంతరికంగా గాని, బాహ్యంగా గాని, ఎక్కడైనా సరే, 'స్వ' అనగా నా అస్థిత్వం యొక్క అనుసంధానం అవ్వాలో, అక్కడ స్వతహాగానే 'వారి' దివ్యత్వం యొక్క దర్శనం నాలో ప్రత్యక్షంగా అనుభవంలోకి వస్తూ ఉండేది. క్రమంగా నేను అనుభూతి చెందినది ఏమిటంటే, 'వారి' ధ్యానంలో మునిగి ఉండటం వలన నా అస్థిత్వం కరిగిపోయి, నా అస్థిత్వం యొక్క స్థానం (Divine Beauty) దివ్య సౌందర్యంగా అయి నా ఎదుట వ్యాపించి ఉండేది, అని. నాకు ఒక ఆశ్చర్యం కూడా కలిగింది. ఎలా అంటే, **ఎవ్వరో ఒక అభ్యాసీ ఇలా అడిగాడు– "బాబూజీ! ఎప్పుడైనా మీరు ఎవ్వరినైనా శిక్షించగలరా?" అని. దానికి సమాధానంగా వారు– "లేదు. ఎందుకంటే, జనం కాళ్ళ క్రింద నలిగిపోయే ఒక చీమనే కాని ఎగిరి వారిని కుట్టే కందిరీగనుకాను" అని అన్నారు.** ఇంకొక విషయం ఏమిటంటే, అవతారులు మరియు మహాపురుషుల గొప్పతనం వారి సంకల్పం ద్వారానే తెలుసుకోబడింది. అంతేకాదు, వారి సంకల్పం ద్వారానే వారి దివ్య శక్తి ఎంత శ్రేష్ఠమైనదో కూడా తెలుస్తుంది. ఎలా అంటే, రామావతారం 12 కళల అవతారంగా అంగీకరించబడింది. ఎందుకంటే, పృథ్వీమీద సంచరిస్తున్న మంచి సామాజికులను బాధించే రాక్షసులను సంహరించటం కోసం కాలినడకనే వెళ్ళి అనేకచోట్ల విస్తరించి ఉన్న రాక్షసులను రాముడు వధించాడు. ఇంకా మంచివారిని సింహాసనం ఎక్కించి శాంతి సౌఖ్యాలను ప్రసాదించాడు. కృష్ణావతారాన్ని 16 కళలదిగా చెప్పబడింది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, కృష్ణావతార సమయంలో తపస్సు ద్వారా అనేకానేక శక్తి వరాలు పొంది, దురపయోగించినవారిని సంహరించటానికని, అస్త్రశస్త్రాల ద్వారానే కాకుండా దివ్యశక్తితో సంబంధం కలిగి ఉండటంతోపాటు దివ్య జ్ఞానం కూడా కలిగి ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఇందుకు కౌరవ పాండవుల యుద్ధ రచన (లేఖనం) మన ఎదుట ఉంది. క్షణక్షణం శ్రీకృష్ణ భగవానుడు ఉపాయం

చెప్పి పాండవులను రక్షించాడు. ఎందుకంటే, అది ప్రకృతి విధానం కావటంవల్లనే. ప్రాపంచిక అవసరార్థమే ఎప్పుడైనా గాని ప్రకృతి యొక్క విధానం (నియమం)గానే ఈ ధరణిమీద దైవిక శక్తిని అవతరింపజేయటం జరుగుతుంది. దివ్య పురుషుడు శ్రీ బాబూజీ ఈ అవనిమీద అవతరించటం అన్నింటికి మించిన ఇంకొక నిగూఢ దైవిక రహస్యంగా ఉంది. దీని సంబంధం 'వారి' దివ్య సంకల్పం ద్వారా కూడా అందరికీ ప్రత్యక్షంగా విరాజిల్లుతోందని నేను గమనించాను. ఇది సమస్త మానవాళికి (Blessing of excellence) శ్రేష్టమైన ఆశీర్వాదంతో క్రమంగా నెరవేరుతుంది. "ప్రాణిమాత్రులు (God Realisation) ఈశ్వరీయ సాక్షాత్కారం అయిన తర్వాత అంతిమ సత్యం (అల్టిమేట్) యొక్క ప్రత్యక్షతను పొందాలి" అనేది యుగ పరివర్తనకు ప్రాణమైన శ్రీ బాబూజీగారి దివ్య సంకల్పం. 'వారి' ఇటువంటి దివ్య సంకల్పం ఇప్పుడు భూ భారాన్ని తగ్గించటం కోసమే కాకుండా యుగయుగాల నుండి ఆధ్యాత్మికతను మరుగున ఉంచుతున్న మానవ హృదయంలో, మరచిపోయి ఉన్న ఈశ్వరుని ఉనికి గురించిన జ్ఞానాన్ని కలిగించటం కోసమే. అందువలన **తమ ప్రాణాహుతి శక్తి యొక్క ప్రవాహాన్ని ఇస్తూ ఆ నిద్రాణమై ఉన్న ఈశ్వరుని ఉనికి గురించిన జ్ఞానాన్ని పునరుజ్జీవింపజేసి ఆధ్యాత్మికంగా మలచటానికే 'వారి' దివ్య సంకల్పం జాగృతమైంది.** అనేకరకాల సాధనలు మరియు ధ్యానం, పూజ- అర్చనల యొక్క పరిమితిలోనే కూరుకుపోయిన నేను, శాశ్వతంగా 'వారి' (శ్రీ బాబూజీ) నిపుణత మూలంగానే ఆధ్యాత్మిక అంచులను తాకగలిగాను. ఇంక నా ఆంతరిక మనస్సు యొక్క అన్వేషణ, ప్రేమ మరియు భక్తితో తనను నింపుకొని ఉంచుకుంది. ఎందుకంటే, సాధనల ద్వారా ఏదైతే లభించినదో అది మనం చేసిన వాటి ఫలితం. ఈశ్వరుడు కర్మలకు అతీతుడు. అందుకని ఏదైతే కర్మలకు అతీతమైనదో అదే సాధన అని ఇది సూచిస్తుంది.

ఆ తర్వాత, నేను ఒక రోజున నిజమైన సాధనను పొందాను. ఈ దైవిక తుంపరలు (Sprinkling of Divine) బహుశా నా ఆంతరిక మనస్సు అన్వేషణకు చెందిన ఆర్తి యొక్క ఫలితమేమో. బాబూజీ దైవీయ ప్రాణాహుతి శక్తి ఇస్తూ, నన్ను "ఈశ్వరుడు నా హృదయంలో ఉన్నాడు" అనే ధ్యాసతో ధ్యానంలో ఉండాలి అని చెప్పారు. ఇంకా ఈ ధ్యానంలోనే 'వారి' దైవిక సామీప్యతానుభూతిలో మునిగి ఉండే ప్రయత్నం ఒకసారి చేసి, మళ్ళీ ఆ ప్రయత్నం యొక్క సత్యాన్ని (Truth) హృదయంలోకి దింపుకోవాలి. ఇంతేకాదు, 'వారు' ఇంకా ఏమి చెప్పారంటే, ''బిటియా! ఏది పొందటానికైతే సాధనగా ఉన్నదో, దానిని అనుసరించేటటువంటి సాధననే ఎంచుకోవాలి" అని చెప్పారు. ఇంకేముంది, ఇంక అప్పటినుండియే నా హృదయం సహజంగానే 'వారి' దివ్య చరణాల మీద ఏ విధంగా వాలిపోయింది అంటే, ఇంక ఎప్పుడు కూడా తల ఎత్తటమే కాకుండా తన అస్థిత్వాన్నే మర్చిపోయింది. అప్పుడు నేను ఈ దశ ప్రాప్తించిన తర్వాతనే దాని అర్థం గ్రహించాను. అది ఏమిటంటే, ఎవరి చరణాలైతే నా అస్థిత్వాన్నే స్వీకరించాయో, అట్టివారే దివ్య శక్తికి సంకేతంగా ఉంటారు, అని. ఇంక అప్పటినుండి ఇదే విధంగా సాధనాక్రమం నడుస్తూ అనేక ఆధ్యాత్మిక దశల తర్వాత, ఎప్పుడైతే 'వారు' నాలో దివ్య దశల అనుభూతులతో నింపటం ప్రారంభించారో, అప్పుడు నాకు సృష్టికర్త యొక్క అనుభూతికి సంబంధించిన జ్ఞానం కూడా నాకు, పైన వ్రాసిన విధంగా లభించింది. నేను వారికి ఇలా వ్రాశాను: **"బాబూజీ! సారూప్యతా దశలో ఈశ్వరీయ రూపంలో తమ దర్శనాన్నే పొందాను"** అని. ఆధ్యాత్మిక సాహిత్యం యొక్క అంతం అనగా సాక్షాత్కారంలో 'వారి' కృపతో నా

అస్థిత్వం ఈశ్వరీయ స్థితిలో విలీనమైపోయినట్లు ఎప్పుడైతే అనిపించిందో, అప్పటి నుండే 'ఆధ్యాత్మిక' శబ్దం యొక్క ప్రతిష్ట నాలోనే కలిసిపోయిందని అనిపిస్తోంది. ఇప్పుడు ఇంకా ముందుకు ఎక్కడికి, ఎవ్వరు తీసుకు వెళ్తారు? ఎందుకంటే, సంత్ కబీరు చెప్పారు "హద్దు–హద్దులేమి మధ్యన కబీరు ఆదమరచి ఉన్నాడు" అని. ఎందుకంటే, ఇప్పుడు ఈశ్వరీయ హద్దునైతే పొందాను, కాని ఇప్పుడు ఆపైన ఇంకెక్కడికి వెళ్ళాలో తెలియడం లేదు.

ఆ తర్వాత ఎప్పుడైతే నేను ఈశ్వరీయ స్థితి యొక్క విలీనతకు చెందిన విస్మృతి అవస్థ నుంచి కళ్ళు తెరచానో అప్పుడు, తురీయావస్థకు చెందిన సత్యపద్ మీద నేను ఆసీనురాలనైనట్లుగాను, నా ఎదుట తమ ద్వారం ఎదుట ద్వారపాలుకునిలాగా 'వారు' నిలబడి ఉన్నట్లుగాను అనుభూతి చెందాను. "అంతిమ సత్యపు దేశం (భూమా) యొక్క ద్వారంలోకి ప్రవేశింపజేయటానికి నేను నిన్ను తీసుకు వెళ్ళటానికి వచ్చాను" అని 'వారు' మందహాసంతో నాకు చెబుతున్నట్లు ఉంది. బంధువులారా! ఈ దివ్య విభూతి ఇప్పుడు మానవ మాత్రుల ఉద్ధరణ కోసం 'వారి' వాస్తవిక దేశం (భూమా)లోకి చేర్చటానికే ఈ ధరిత్రి మీద అవతరించారు అని, 'వారి'ని నేను ఎలా గుర్తించకుండా ఉంటానో మీరే చెప్పండి!

**మద్రాసు ఫంక్షన్ తర్వాత ఒక రోజున బాబూజీతో నేను ఇలా చెప్పాను: "మూడు రోజుల నుండి నేను ఇక్కడ చూస్తున్నది ఏమిటంటే, నాపైన దైవీయ శ్వేత పుష్పాలు వర్షిస్తున్నట్లు ఉన్నాయి. నా అనుభూతి ఈ అనుభవాన్ని పొంది ఎంతో ఆనంద మగ్నత చెందింది" అని. వారు గంభీర స్వరంతో ఏమని చెప్పారంటే, "బిటియా! లాలాజీ సాహెబ్‌కి అభివందనాలు నేను ఎలా అర్పించగలను. ఎందుకంటే, ఆధ్యాత్మికోన్నతికి చెందిన ఏ దైవీయ దశలో నీవు ఉన్నావో, అక్కడ ఉన్న ఆ శక్తి నిన్ను ఎంచుకుని నీలో ప్రవేశిస్తోంది. కాని నీ శరీరం బలహీనంగా ఉండటంచేత లాలాజీ ఆ శక్తికి పుష్పాలుగా రూపం ఇచ్చారు" అని.** ఇంకా 'వారు' ఏమి చెప్పారు అంటే, "నీ మీద ఆధ్యాత్మికతకు చెందిన పరిపూర్ణ పరిశోధన చేయాలని కోరుకుంటున్నాను. ఇందుకుగాను అనుభవంతోపాటు ప్రతి స్థితికి చెందిన శక్తి యొక్క ప్రవేశం నీవు పొందుతూ ఉండాలి, అప్పుడే పరిశోధన యొక్క పరిపూర్ణత సంభవమవుతుంది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, నీవు అభ్యాసీ మీద పని చేస్తున్నప్పుడు నీ పనిలో ఎల్లప్పుడూ పూర్ణత్వం ఉండాలి, అని. ప్రతి స్థితి యొక్క శక్తి ఉన్నప్పుడే కదా, నీవు ఆ పని చేయగలుగుతావు" అని. దివ్య శక్తి మీద ఆధిపత్యం ఉండటంలో 'వారు' ఒక అద్భుతమైన, సాటిలేని ఉదాహరణగా ఉన్నారు.

నా అభ్యాసంలోని ఆ రోజు ఎంత ప్రియమైనది మరియు సాటిలేనిదో కదా! 'వారి' దైవీయ ధ్యానంలో మునిగి ఉండటం వలన నేను గమనించినది ఏమిటంటే, మొదట నా భౌతిక లేదా బాహ్య అస్థిత్వంతోపాటుగానే ఆంతరిక మనస్సు సహితంగా పూర్ణ అస్థిత్వం అంతా కరిగిపోయి, దివ్య సౌందర్యంలో ప్రవేశం పొందింది. నేను బాబూజీకి ఇలా వ్రాశాను: "బాబూజీ! నేను ఎవరినో? అస్థిత్వంలేని బొమ్మ దైవిక అస్థిత్వంలో కలసిపోయి, స్పృహను కూడా కోల్పోయినట్లు ఉన్నాను. జనులు ఎవరైనా నన్ను ప్రశ్నలు అడుగుతారు. కాని అవి నన్ను తాకకుండా ఎక్కడికి పోతున్నవో తెలియటం లేదు. దానికి జవాబు నా నోరు చెప్పుతుండగా చెవితో విని ఈ జవాబు ఎక్కడి నుండో వచ్చిందని అనిపిస్తుంది" అని. దానికి సమాధానంగా శ్రీ బాబూజీ ఏమి వ్రాశారు

అంటే, "బిటియా! నీ లయ-అవస్థ ఈశ్వరునిలో ఎంతగా అవ్వాలో అంతగా పూర్తయిపోయినందుకు 'మాలిక్'కు ధన్యవాదాలు. అందువలన నీ యొక్క ప్రతి జవాబు ఇప్పుడు సూపర్-కాన్షస్ మైండ్ అనగా దివ్య మనస్సు ద్వారానే వెలువడుతూ ఉంటుంది" అని. ఎప్పుడైనా, ఎవ్వరైనా ఇటువంటి దివ్య దశ గురించి వ్రాయగలిగారా అనేది మీరే చెప్పండి! అది శ్రీ బాబూజీ మహరాజ్ సహజమార్గ సాధన ద్వారా, 'వారి' ద్వారా పొందబడిన ఈశ్వరీయ ధారా ప్రవాహంలోని దివ్య సౌందర్యంలో స్నానమాడిన ఆంతరిక మనస్సు యొక్క దృష్టి అనుభవంలో కలిగిన అనుభూతుల ద్వారానే అందరి ప్రయోజనం కొరకు లేఖనంలో ప్రత్యక్షమైంది.

ఇంతే కాకుండా, నేను ఇంకా గమనించినది ఏమిటంటే, దైవంలో లయ-అవస్థ పొందిన తర్వాత శ్రేష్ట స్థితియైన సత్యపద్ మీద ఎప్పుడైతే నేను ప్రతిష్టితమయ్యానో అప్పుడే శ్రీ బాబూజీ "నీవు ఆధ్యాత్మికోన్నతికి చెందిన ఉన్నత శిఖరమైన సత్యపద్‌ను ప్రాప్తం చేసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది" అని వ్రాశారు. ఈశ్వరీయ సాక్షాత్కారం (God Realisation) తర్వాత ఏ దివ్యదశ యొక్క వర్ణనను అందరి శ్రేయస్సు కొరకు వ్రాయటానికి నా కలానికి సమర్థత వచ్చిందో అదే తురీయావస్థ. దీని అనుభవం కలిగి ఉండి కూడా, వ్రాయటానికి అతీతంగా శబ్ద విహీనంగా ఉంటుంది. నా శ్రీ బాబూజీ దివ్య పరిశోధనా ఫలితంగా తురీయావస్థ (పార్షద్)ను సెంటర్ రీజియన్ (కేంద్రమండలం) యొక్క ముఖ్యద్వారంగా పేరుపెట్టారు. బంధువులారా! ఇంతేకాదు, అక్కడ నేను పొందిన విశేషానుభవం ఏమిటంటే, ఈ ముఖ్యద్వారం యొక్క ద్వారపాలకుని స్థానంలో మృదుహాసంతో కూడిన నా బాబూజీ ముఖారవిందాన్ని ప్రత్యక్షంగా చూశాను. సెంటర్ రీజియన్ (కేంద్రమండలం) గురించి నేను నా ఇతర పుస్తకాలలో సంపూర్ణంగా వ్రాసే ప్రయత్నం చేశాను. అనగా అదే భూమా లేక అల్టిమేట్ లేక అంతిమ సత్యం యొక్క విశాలమైన వైభవ క్షేత్రంలో వ్యాపించి ఉన్న ఆ స్థితి యొక్క అనుభవాన్ని, ఏదైతే అంతుబట్టనిదై ఉండి కూడా, అది కేవలం దివ్య విభూతి శ్రీ బాబూజీ కృపతో మాత్రమే అనుభవగమ్యమై వ్రాయటం సంభవమైంది. ఈ విషయానికి సాక్ష్యంగా ఇంకొక ఆశ్చర్యకరమైనది కూడా వినండి! ఇటువంటి (Divine Personality's manifestation) దివ్య పురుషుని ఆవిర్భవించగల శక్తి కలిగిన అనంత మూలాధారం ఎవరై ఉంటారో సంకేతాన్ని ఇస్తోంది. ఇంకొక రహస్యాన్ని కూడా నేను బహిర్గతం చేయాలనుకుంటున్నాను. అది ఏమిటంటే, ఆధ్యాత్మిక క్షేత్రంలో వరాలు ఇచ్చేవారు శ్రీ బాబూజీ. ఆనందం యొక్క అనుభవం పొందేది అనగా ఆనందం యొక్క అనుభవభోగం, ఆనందం రూపంలో పొందేది మనస్సు (మైండ్). కాని అనుభవం ఏమి చెబుతోంది అంటే, ఆనందం యొక్క భక్తిరూప రసం హృదయాన్ని పూర్తిగా నింపి వేస్తుంది అని. అనగా ఆనందం యొక్క యోగం మైండ్‌ది కాగా భక్తి రసాన్ని హృదయం గ్రోలుతుంది. అది శాశ్వత శాంతికి చిహ్నంగా ఉంటుంది. దాని ఫలితంగా, శాశ్వత శాంతికి మూలం (Origin of the eternal peace)తో యోగం చెందినమీదట అభ్యాసీ తన ఉజ్వల సత్యపద్ మీద ప్రతిష్టితమవుతాడు.

ఇంకముందు నా కలం ఏమి వ్రాయగలదు, ఎలా వ్రాయగలదు ఈ విషయంలో, ఏమిటంటే, నా దశను గురించి నా కలం బాబూజీకి సమర్పించిన తర్వాత, "అదృశ్యమైన దానిని నీవు దర్శించావు. ఇప్పుడు మాలిక్ కోరుతున్నది ఏమిటంటే, అంతిమ సత్యపు ద్వారం యొక్క గుమ్మాన్ని చుంబించే సమయం కూడా త్వరలో ఆసన్నం కావాలి, అని. నా వైభవ దేశమైన సెంటర్ రీజియన్ (కేంద్రమండలం)లో నీకు ప్రవేశం

కల్పించినప్పుడు, దాని రహస్యాన్ని కూడా నీ సమక్షంలో ప్రత్యక్షం చేశాను. అయితే నేను **నా సంకల్పాన్ని అనుసరించి ఎల్లప్పుడూ అభ్యాసులతోనే ఉంటాను**" అని వ్రాసి ధన్యం చేశారు. ఇంతే కాకుండా, 'వారు' తమ "ఋతువాణి (Voice Real)" పుస్తకంలో దీనిని వ్రాసి తమ అవతరణలోని దైవిక మహత్త్వం యొక్క సంపూర్ణ వివరణ కూడా మానవులహితం కొరకు ప్రదానం చేశారు. అది ఏమిటంటే, **"ఎవ్వరైతే అదృశ్యమైన దానిని దర్శించారో అట్టివానిలో ఇతరులను కూడా ఈశ్వరుని దగ్గరకు చేర్చగల పూర్తి సామర్థ్యం ఉంటుంది"** అని. 'వారు' కేవలం ఒక అభ్యాసీకి మాత్రమే కాకుండా అందరి హితంకొరకు దివ్య విభూతి రూపంలో అనగా సత్యయుగం (ఈశ్వరీయ యుగం)గా మార్చే ప్రక్రియతో ఈ ధరణిమీదకు దిగి వచ్చారు అన్నది కూడా ప్రత్యక్షమైంది. యుగం 'వారి' అవతరణతో ధన్యమైపోయింది. ఇంకా ధరణి యొక్క హృదయం అయితే 'వారి' చరణ స్పర్శను పొంది సదా ఉప్పొంగిపోతూ ఉంటుంది. ఇంతేగాకుండా సమయం (కాలం) 'వారి' దివ్యాగమనపు స్పర్శతో, ఆధ్యాత్మికతా సుగంధంతో పరిమళిస్తూ ఉంటుంది. సృష్టి తన దైవిక అలంకరణను పొంది, అనంత సౌందర్యంతో దేదీప్యమానమవుతుంది. మానవ మాత్రులు ఈశ్వరీయ శక్తి యొక్క దర్పణంలాగా దివ్య సౌందర్యంతో అన్నీ దిశలను మెరిపింపజేస్తారు.

బంధువులారా! ఇంతేకాదు. నా కలం **"ఝలక్ జో సామ్‌నే పాయీ తో థా దేఖా హమ్ నే, ఖుద్ కో భూలే మగర్, మంజర్ న భులాయా హమ్ నే"** అనగా "ఓ నా బాబూజీ! మీ దేశం (భూమా)లో వ్యాపించి ఉన్న అద్భుత దృశ్యాన్ని, మీ దివ్య అనుపమ దర్శనాన్ని సమక్షంలో పొంది, ఆశ్చర్యపోయాను, నన్ను నేను మరచిపోయాను. కాని ఆ దివ్య దృశ్యం నన్ను మరచిపోనివ్వడం లేదు" అనే గీతాన్ని వ్రాసి భక్తితో పులకించి, తన శిరస్సును 'వారి' పాదాలముందు ఉంచాక, నేను చదివి సంతోషంతో ఉప్పొంగిపోయాను. దివ్యానుభూతి యొక్క ఇటువంటి శోభ అనుభవశక్యమైనదాని నీడ కూడా అతీతంగా ఉంది (అనగా అనుభవానికి అందనిది). అందుకే నేను ఇలా వ్రాశాను: స్వయంగా నన్ను మరిచాను కాని దివ్య దృశ్యం నన్ను మరచిపోనివ్వడం లేదు, అని. అనుభవం యొక్క శోభ **తురీయాతీత అవస్థ**, భూమాకు చెందిన దానిని శ్రీ బాబూజీచేత వ్రాయబడిన సప్త వలయాలు (సెవన్ రింగ్స్) యొక్క ముఖ్య దివ్య ద్వారం. దానిలో ప్రతిష్టితమయ్యాకనే, ఇంకా ముందు అంతులేని వ్యాప్తి ఉంది అని నేను తెలుసుకోగలిగాను. బహుశా ఇది భూమాలో ప్రవేశానికి సంకేతమై ఉండవచ్చు.

వాస్తవంగా అంతిమ సత్యం లేదా అల్టిమేట్ (భూమా) రహస్యపు వెలుగు వారి (లాలాజీ) మానసపుత్రుడు లేదా దివ్య పురుషుడు ఈ ధరణిమీద అవతరించటంవల్లనే అందరికీ ప్రకాశవంతమైంది. అది ఎంతగానంటే, వారి ఆధ్యాత్మిక క్షేత్రంలో పూర్తి స్థితుల యొక్క రహస్యం బహుశా ఇప్పుడే అనుభవాల ద్వారా వ్రాయటంలో వెలుగు చూసింది. ఈశ్వర సాక్షాత్కారం యొక్క అనుభవ రహస్యమైతే సంత్ కబీరు, భక్తురాలు మీరాబాయి, సహజోబాయి, సూరదాసు మరియు తులసీదాసు వంటి మహాత్ముల అనుభవాలు ప్రాణిమాత్రుల శ్రేయస్సు కొరకు వెలుగు చూపాయి. కాని బాబూజీ మాత్రం తమ సహజమార్గ విధానంలో ఈశ్వరప్రాప్తికైన రహస్యాన్ని తమ ఈ కుమార్తె యొక్క అనుభవాలలోకి దించి, ధరణి యొక్క శిరస్సుమీద తన అవతరణ యొక్క మకుటాన్ని ధరింపజేసి సహజగతితో అలంకరించారు. "నా కణకణం ఈశ్వరునిగా అయిపోయింది. నేను ఈశ్వరీయ దేశం యొక్క నివాసిగానే అయిపోయినట్లు అనిపిస్తోంది" అని నేను బాబూజీకి లేఖ వ్రాసినప్పుడు,

"నీ ఈ దశ, నాకు అందిస్తున్న శుభవార్త ఏమిటంటే, ఈశ్వర సాక్షాత్కారం తర్వాత నీవు ఇప్పుడు 'ఈశ్వర ప్రాప్తి' అను దివ్య ప్రసాదాన్ని కూడా పొందుతావు" అని 'వారు' నాకు జవాబు ఇచ్చారు. అప్పుడు దైవిక ప్రసాదం రూపంలో 'వారు' నన్ను తమ హృదయంలోకి తీసుకుని ఈశ్వరీయ దేశం (గాడ్లీ రీజియన్) యొక్క శక్తి ముఖ్య కేంద్రంలో ముంచి బయటకు తీశారని అనిపించింది. ఎటువంటి దైవిక అనుభూతిని కల్పించి సాక్షాత్కారాన్ని కూడా ధన్యం చేశారు అంటే, అహం అయితే శక్తి కేంద్రంలో మునగటం జరిగి విలీనమైపోయింది. ఇంకా అది అస్థిత్వహీన దశానుభూతి క్షణాల్లో కూడా బిందువు రూపంలో అస్థిత్వం (Identity) యొక్క స్వరూపమైపోయి, "ప్రేమ తుఫాను చెలరేగి ఒక గడ్డిపోచ (ప్రేమతో నిండిన ఆత్మ) ఆకాశంలోకి ఎగిరింది, గడ్డిపోచ ఎవరిది అయితే వారివద్దకే చేరింది. గడ్డిపోచ ఎవరిదో వారిలోనే కలిసిపోయింది" (మనమంతా వారి అణువులం మాత్రమే, ప్రేమ తుఫాన్‌లో పొంగి, పొరలి వారిలోనే కలిసిపోవాలి అని అర్థం) అంటూ సమక్షంలో మృదుహాసంతో కూడిన బాబూజీ ముఖారవిందానికి అర్పితమైపోయింది. ఇంకా ఏమైంది అంటే, దివ్య ప్రేమ యొక్క వర్షంలో స్నానమాడిన ఈ బిడ్డ 'వారి' దివ్య ఒడిలో (సెంటర్ రీజియన్)లో ప్రవేశం పొంది అస్థిత్వాన్ని కూడా మరిచిపోయిందని తెలిసి, 'వారి' ముఖారవిందం యొక్క దివ్య కాంతిలో మునుగుతూ వెళ్ళిపోయింది. ఇంక అప్పుడే నా పుస్తకం ఐదు భాగాలతో కూడిన **'అనంత యాత్ర'**గా పేరొంది ప్రఖ్యాతి గాంచింది. బంధువులారా! ఇప్పుడు మీకు ఈశ్వర సాక్షాత్కారం మరియు ఈశ్వర ప్రాప్తికి మధ్యగల రహస్యం వ్రాయబడిన అనుభవం ద్వారా స్పష్టమయ్యే ఉండవచ్చు. సహజమార్గం యొక్క ఆహ్వానం మానవమాత్రుల హితం కొరకు ఈశ్వరీయ ప్రకాశంతో ప్రకాశిస్తూ ఉన్న మార్గంలో అడుగు పెట్టిన వెంటనే భౌతికత్వం యొక్క అంధకారం నుండి మన హృదయాన్ని సంరక్షించి, దివ్య కాంతితో ప్రకాశవంతంగా చేస్తుంది. దాని ఫలితంగా ఆలోచనలు శుద్ధి చెందుతూ ఉండటంచేత నిరంతర స్మరణలో ఆలోచనలను గమనించగలగటం సులభమైపోతుంది. క్రమక్రమంగా మనస్సు యొక్క దృష్టి, ధ్యానంలో ఉన్న దైవంమీద కేంద్రీకరించబడుతుంది. అప్పుడే అభ్యాసీ భక్తుడుగా శోభిల్లుతాడు. అనగా **దైవీయ లక్ష్యంపట్ల ఏకాగ్రత దృష్టి కలిగి ఉండటమే భక్తుని దశను సూచిస్తుంది. అలా కాకుండా ప్రాపంచికమైన కోర్కెలపట్ల ఏకాగ్రత దృష్టి కలిగి ఉన్న మానవుణ్ణి కొంగజపం చేసేవాడు అని అంటారు. ఈశ్వర ధ్యానంలో ఏకాగ్రత కలిగి ఉంటే భక్తుడుగా అతడు ప్రభావితుడవుతాడు. భక్తుని కోశాగారం భక్తితో జతకూడిన వెంటనే దైవిక శ్రేష్టగతులనుబడు మణులు, ముత్యాలతో భక్తుని హృదయాన్ని భక్తిరసంతో తడుపుతూ ఉంటాయి. ఇంక అభ్యాసులమైన మనం, ఆధ్యాత్మికత యొక్క ఉత్తమ స్థితులను పొందుతూ నిరంతరం పురోగమిస్తూ ఉంటాము. ఈశ్వరీయ దశల శోభతో పరిపూర్ణమైన ఆ దివ్య కోశాగారం ఈశ్వర సాక్షాత్కారం కోసమని మనల్ని అలంకరిస్తూ ఉంటుంది. అది మానవుణ్ని అతని పరమ ధర్మమైన సాక్షాత్కారానికి చేర్చుతుంది. ఇప్పుడు చూడండి! ఏమవుతుంది అంటే, అనంతం (అంతిమం) వరకు చేర్చగల గ్రంథులన్నీ విప్పారుతాయి. ఇంక మానవుడు తన సహజమైన పవిత్ర సరళరూపం అనగా జీవన్ముక్త దశలో జీవిస్తూ ఉంటాడు అనగా శరీరం భౌతిక ప్రపంచంలో ఉంటూనే మనం ఈశ్వరీయ దేశంలో జీవిస్తూ ఉంటాము.**

నా బాబూజీ ఆధ్యాత్మిక క్షేత్రానికి చెందిన అనంత యాత్రలో పొందిన దైవీయ శక్తి యొక్క గ్రంథులతోపాటు, యాత్ర యొక్క ప్రతి పాయింట్‌కు చెందిన గతులు, దశలతోపాటు, వాటి నిగూఢ రహస్యాలను

కూడా నా ఎదుట ప్రత్యక్షం చేశారు. అందువలన మానవులు దీని దివ్య లాభాన్ని పొంది తమ మానవ జీవితాన్ని సార్థకం చేసుకుంటూ ధన్యులుకాగలరు అని నాకు అనిపిస్తోంది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, సమర్థ శ్రీ లాలాజీ చెప్పిన దాని ప్రకారం తమ ప్రాణాహుతి శక్తి ద్వారా ఈశ్వరీయ ధారా ప్రవాహాన్ని చేకూర్చి, మానవులను అంతిమ సత్యం (భూమా) వరకు చేర్చాలను సంకల్పంతో అనంత యాత్ర యొక్క దివ్య ప్రసాదాన్ని పరిపూర్ణం చేయటానికే 'వారు' అవతరించారు, కనుక.

భగవత్ సాక్షాత్కారం పొందటానికి భక్తియే అన్నింటికి మించిన సహాయకారి అని, అది ఒక్కటే మార్గమని జనులు అనేకమంది అనడం నేను విన్నాను. ఇంకా భగవానులు రాముడు, కృష్ణుడు, విష్ణువు, శంకరుడు మొదలైనవారికి భక్తులుగా సమర్పితమైపోయినట్లుగా నేను గ్రహించాను. భక్త సూరదాసు, భగవానుడు శ్రీకృష్ణుని మీద అమితమైన ప్రేమతో–

**బాహు చూడాయే జాత్ హెూ, నిర్బల్ జానికే మోహి।**

**హృదయ్ సే జబ్ జాహుగే, మర్ద్ కహూన్ తబ్ తోహే॥**

సూరదాసు బావిలో పడిపోతే కృష్ణుడు అతని బాహువులు పట్టుకొని పైకి తీసుకువచ్చి అంతర్థానమైపోయిన సందర్భంలో సూరదాసు అన్న మాటలు– "చేతులు వదిలించుకొని వెళ్ళుతున్నావు. నేను నిర్బలుడనని అనుకుంటున్నావు. నా హృదయం నుంచి పారిపోయి చూడు, అలా చేయగలిగితే నీవు మొనగాడివి అని అంటాను" అని వ్రాసి తన ప్రియ దైవమైన శ్రీకృష్ణునికి అంకితమైపోయాడు. ఈ విధంగానే పరమ భక్తుడు తులసీదాసు మరియు భక్తురాలు మీరాబాయి వారి దర్శనం యొక్క భక్తిరసంతో నిండిన భజనల్లో, భక్తిరసం యొక్క అనుభూతులతో మానవులను పవిత్రంగాను, ధన్యులుగాను చేశారు. అయితే మూడవ భక్తునిగా సంత్ కబీరు, "హద్దు–హద్దులేమికి మధ్య కబీరు సొమ్మసిల్లి ఉన్నాడు" అని వ్రాశాడు. అప్పుడు సాక్షాత్కారమే హద్దు అయితే, హద్దులేమి శబ్దం ఏ మార్గంవైపు సంకేతం ఇస్తూ మనల్ని ప్రేరేపిస్తోంది అని నా హృదయమే నన్ను ప్రశ్నించింది. బాబూజీ మహరాజ్‌గారి పరిశోధనయే నా హృదయం ఎదుట ఈ ప్రశ్న యొక్క రహస్యాన్ని కూడా స్పష్టం చేసినట్లు అనిపించింది. నా శ్రీ బాబూజీ సహజమార్గ సాధనలో మన అభ్యాసులకు ఈశ్వర ప్రాప్తిని లక్ష్యంగా ఇచ్చారని నాకు జ్ఞాపకం వచ్చింది. ఇంకా ఏమి జ్ఞాపకం వచ్చిందంటే, ఎప్పుడైతే ఈశ్వరీయ దేశంలో ప్రవేశం పొందిన తర్వాత మహామాయ స్థానం వచ్చిందో, అప్పుడు నేను బాబూజీకి నా దశను గురించి "నేను రాముడు, కృష్ణుడు, శివుడు మరియు విష్ణుభగవానులందరినీ పొందినట్లుగా అనిపిస్తోంది" అని వ్రాశాను. దానికి **'వారి' సమాధానం ఏమిటంటే, "ఇప్పుడు ఈశ్వరుడు తన రహస్యం ఏదీ కూడా రహస్యంగా ఉండకూడదని భావిస్తున్నాడు. అందుకనే నేను సహజమార్గ సాధనలో ఈశ్వర ప్రాప్తిని దివ్య లక్ష్యంగా ఉంచాను" అని వ్రాశారు.** ఎందుకంటే, సాక్షాత్కారం అనేది ఎదురెదురుగా ఉండటం మరియు ఇంకొకటి ఈశ్వరమయమై ఈశ్వరీయత్వాన్ని కూడా పొందటమవుతుంది. దానిని స్వయంగా ఈశ్వరుడే ప్రసాదిస్తాడు. అది కూడా ఇప్పుడు మనకు ఎటువంటి దివ్య పురుషుడు ఈ ధరిత్రి మీద అవతరించారు అంటే, అందరూ నేడు ఈశ్వరమయం అవ్వడం కూడా సాధ్యమే అని తెలపటం కోసమే తన ఈ రహస్యాన్ని 'వారు' స్పష్టం చేయాలనుకుంటున్నారు. అప్పుడు కబీరు చెప్పిన మాటల వాస్తవికత స్వయంగానే మన ఎదుట ప్రకాశిస్తుంది. అది ఏమిటంటే, ఈశ్వరుడు హద్దుగా ఉన్నదానికి

అవతల ఏదో హద్దులేనిది కూడా ఉన్నది, అది అనంత దేశం. దానినే బాబూజీ 'భూమా' అనే పేరుతో వివరించారు. అప్పుడే ఒక ప్రశ్న దాని జవాబుతోపాటు నా ఎదుట ప్రకాశవంతమై నిలిచింది. అది ఏమిటంటే, ఈశ్వరీయ దేశ క్షేత్రంలో మహామాయ స్థానమే ఈ భూమిమీద భగవంతుడు అవతరించే స్థానం అని. ఇంకొకటి కూడా స్పష్టమైంది ఏమిటంటే, ఏ విధంగానైతే సెంటర్ రీజియన్ (కేంద్రమండలం) భూమా యొక్క వైభవ ప్రాంతంగా విస్తరిల్లిందో, అదే విధంగా మహామాయ స్థానం, ఈశ్వరీయ దేశం (గాడ్లీ రీజియన్) వైభవం యొక్క విస్తరణ అని.

ఇప్పుడు ఇంకొక దైవిక రహస్యం కూడా తన గురించి వెల్లడి చేయాలనుకుంటోంది. అది ఏమిటంటే, ఈశ్వరీయ దేశంలో మహామాయ యొక్క ముఖ్య బిందువు, కేంద్ర శక్తి యొక్క ప్రవాహ రూపకల్పన, పాలన మరియు వినాశానికి ముఖ్య కేంద్రంగా ఉన్నది. ఎందుకంటే, ఈశ్వరీయ వైభవానికి ఇదే కారణంగా ఉంది. **ప్రపంచం యొక్క (Beautification work) సుందరీకరణ కార్యాన్ని (Well organised) సువ్యవస్థితంగాను, (Systematic) సక్రమంగాను నిర్వహించే శక్తిని 'భగవంతుడు' అని అంటారు.** ఈ కారణాంగానే అవతారాలు దీనిని (పృథ్విని) సుఖశాంతులతోను మరియు సౌందర్యంగాను ఉంచటం కొరకే ఈ ధరణిమీదకు అవతరించాయి లేదా అవతరిస్తున్నాయి. అవి అనగా అవతారాలు మానవుల హితం కొరకు ప్రపంచాన్ని సుశోభితం చేయటానికి వచ్చాయి. అనగా దుష్టసంహారం చేసి సుఖశాంతులు ప్రవర్ధమానం చేయటానికే అవతరాలు దిగి వచ్చాయి. భగవంతుని సాక్షాత్కారం మానవుని భక్తి మూలంగా సహజంగానే కలగటానికి ఇదే కారణం. ఎందుకంటే, మహామాయ యొక్క శక్తి ప్రపంచంలోని మానవులకు సుఖశాంతులు కల్పించటానికే వస్తుంది. అందువలన ఈ జగతికి అవసరమైనప్పుడు ఋషులు, మునుల ప్రార్థన ద్వారా అవతారాలు వస్తూ ఉంటాయి. కాని ఆదిశక్తి ఏదైతే సృష్టి నిర్మాణానికి ముఖ్య కేంద్ర స్థానమై ఉన్నదో, దానిలో ఈశ్వరీయ శక్తి ప్రవాహం కోసమని దివ్య సంకల్పాన్ని ఇచ్చి, ఈ ధరణిమీదకు దిగి రావటానికి సమర్థ సద్గురు లాలాజీ సాహెబ్ (ఫతేగడ్)కు, మానవులను ఈశ్వర సాక్షాత్కారం తర్వాత ఉన్న (ఈశ్వరప్రాప్తి కొరకు) అనంతంవైపు తీసుకొని వెళ్ళటానికి, అటువంటి దివ్య పురుషుడ్ని ఈ భువి మీదకు తీసుకు రావటానికి దివ్య ప్రేరణ (దివ్య కార్యం) లభించింది. ఈ అనంతపు రహస్యం యొక్క స్పష్టత ఎప్పుడైతే నా ఎదుట ప్రత్యక్షమైందో అప్పుడు నేను నా గీతంలో అందరి హితార్థం దీనిని ప్రకాశవంతం చేశాను. అయితే ఇప్పుడు నా ఈ పుస్తకం కూడా కొంచెం వెలుగును కోరుతోంది. అది ఏమిటో చూడండి! మొట్టమొదట సమర్థులు, ధరణి మీదకు సృష్టి యొక్క వ్యాప్తి ఎలా వచ్చిందో దాని టెక్నిక్ (సౌలభ్యం) కొరకు వెదికారు. అప్పుడే సంకల్పానికి, **వారి** ప్రార్థన ఎంత లయాలీనతలో మునగబడి ఉందంటే, ఆది-ముఖ్య కేంద్రానికి సంకల్పం యొక్క స్పందన తాకినట్లు వారికి తెలిసింది. అప్పుడింక ఆ అనంత శక్తి యొక్క అవతరణ ఈ భూమిమీద జరిగింది. దీనిని మానవులకు ప్రత్యక్షం చేయటానికని ఈ సత్యం కూడా వెలుగులోకి వచ్చింది. అది ఎలాగంటే, ఎప్పుడైతే నేను 'వారు' బాల్యంలో ధరించిన చొక్కాను చూసి "బాబూజీ! ఎప్పుడైనా మీరు ఇంత చిన్నగా ఉన్నారా?" అని అడిగినప్పుడు వెంటనే తమ గంభీర వాణి వినిపించారు –"నేను ఆరు రోజుల బాలుడిగా పండుకుని ఉన్నప్పుడు సమర్థులు అనంతం యొక్క ధారా ప్రవాహాన్ని నాలో ప్రవేశపెట్టుండగా నేను 'వారి' కృపతో ఆ అనంత శక్తిని త్రాగివేశాను" అని. ఈ విధంగా లాలాజీ సాహెబ్ ఈ రహస్యాన్ని

కూడా వెల్లడి చేశారు. అది ఏమిటంటే, **వారు** దివ్య ఆదిశక్తికి శక్తిప్రవాహాన్ని ఇచ్చి ఆ బాలకుని పరీక్షించారు. ఆ శక్తిని 'బాలుడు' త్రాగటంతో, **వారు** తన పనిలో సమర్థులయ్యారు. ఆ దివ్య విభూతి మానవ మాత్రులకు శాశ్వత దివ్యానందం కల్పించటానికి, ఈశ్వర ప్రాప్తి అను సంకల్పంతో దివ్య పూర్ణ శక్తికి ప్రతిరూపమై అవతరించారు. అప్పుడే దివ్య ప్రకృతి లాలాజీ సాహెబ్ పేరుకు ముందు 'ఆదిగురువు', 'సమర్థ సద్గురు' అను బిరుదులను ఇచ్చి జగతికి దివ్య ప్రకాశాన్ని ప్రసాదించింది.

దృష్టి పెట్టడానికి యోగ్యంగా ఉన్న ఇంకొక రహస్యం  ఏమిటంటే, ఏ ఆధ్యాత్మిక లేదా ధార్మిక గ్రంథాలలో కూడా శ్రీ బాబూజీ మహరాజ్ ద్వారా వ్రాయబడిన సెంటర్ రీజియన్ (కేంద్రమండలం) మరియు సత్యపద్ (సెంటర్ రీజియన్‌లో ప్రవేశ ముఖద్వారం)ల పేర్లు ఎక్కడా లేనేలేవు. ఎందుకంటారు? ఎందుకంటే, మానవ మాత్రులకు 'ఈశ్వరప్రాప్తి' అను లక్ష్యాన్ని ఇచ్చి ఈశ్వరీయ శక్తి యొక్క ప్రాణాహుతి ప్రవాహ సామర్థ్యం మీద ఆధిపత్యం కలిగి ఉన్న వారెవ్వరూ ఈ భూమిమీదకు రానేలేదు. ఎప్పుడైతే ఈ భూమిమీద ఈశ్వరీయ శక్తి యొక్క (Concept) భావనయే ప్రాణిమాత్రల దృష్టి నుండి కనుమరుగైపోయిందో, అప్పుడే దివ్య ప్రకృతి, మానవోద్ధరణ కొరకు, మానవ మనస్సులో "ఈశ్వరుడు నెలకొని ఉన్నాడు" అను స్పృహను కల్పించి, 'ఈశ్వరప్రాప్తి' పొందాలను కోర్కెను మేల్కొల్పాలి అనే దివ్య సంకల్పాన్ని ఈ భువిమీదకు తెచ్చింది. ఎందుకంటే, దివ్య ప్రకృతి యొక్క ఈ సంకల్పాన్ని పూర్తి చేయటానికి సృష్టి రచనా శక్తి మీద ఆధిపత్యం కలిగినవారి అవతరణయే అవసరమైంది. దాని ఫలితంగా, అటువంటి శక్తి యొక్క పరమ దివ్య అవతరణను పూర్తి చేయటానికి దివ్య ప్రకృతియే శ్రీరామచంద్రజీ మహరాజ్ (లాలాజీ, ఫతేగఢ్ ఉ.ప్ర)ను ఎంపిక చేసింది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, **వారు** మాత్రమే సమర్థులు కనుక! లాలాజీ సాహెబ్ దివ్య విభూతి శ్రీ బాబూజీని ఆదిశక్తితో అలంకరించి మానవ మాత్రుల ఉద్ధరణ కోసం ఈ భూమి మీదకు తీసుకు రావటంతోపాటుగానే మన కోసమే ఈ భూమిమీద సెంటర్ రీజియన్ (కేంద్ర మండలం) పేరును కూడా తీసుకువచ్చారు. ఎందుకంటే, ఆదిశక్తి యొక్క క్షేత్రం నుండి పృథ్వీమీదకు ఎవరైనా అవతరించినప్పుడు మాత్రమే అనంత శక్తి అనేది పృథ్వీమీదకు వచ్చి అది వెల్లడయ్యే మార్గం ప్రకాశవంతం అవుతుంది.

నిజమైన సాధన మన హస్తగతమవ్వటానికి ఏం చేయాలి అనే ప్రశ్న నా సమక్షంలో కూడా ఎప్పుడైనా వచ్చేది. సాధు మహాత్ములు వచించిన సాధనలు నన్ను ఎక్కడికి తీసుకువెళ్ళాయో నా పుస్తకంలో వ్రాశాను. అవి, నేను సాధించుకోవలసిన దాని సామీప్యతను కూడా సమకూర్చలేకపోయాయి. ఎందుకంటే, ఆ సాధన చేస్తున్నంతవరకు ఆనందం కలుగుతుంది. ఆ తర్వాత యథాస్థితికి వచ్చేస్తున్నాను. ఈ విధంగానే ఆ సాధనలతో నాకు అనుభవమవుతూ ఉండేది. అనేక సంవత్సరాలు గడిచినా, ప్రియమైన భగవంతుని సామీప్యతను ఇచ్చే ఆనందం ఏదైతే శాశ్వతం అని చెప్పబడిందో, ఆ ఆనందం ఎలా ఉంటుందో వాటి ద్వారా పొందలేకపోయాను. మరి పొందటం ఎలా? ధ్యాస కలిగినప్పుడు నిరంతర అన్వేషణ మరియు మానసిక భక్తికి చెందిన మెరుపు ఉండేవి. అనగా రామాయణంలో భక్త సుతీక్షణ్, భక్త హనుమాన్ మరియు భరతుడు వంటి రామభక్తులు, ఇంకా శబరి, మీరాబాయి వాళ్ళ పాటలు పాడుతున్నప్పుడు మనస్సు పులకించిపోయేది. సామీప్యతానుభవం యొక్క అనుభూతిలో దృశ్యమానం అయి మనస్సు ఉప్పొంగిపోయేది. ఈ అన్వేషణ, నేను ఈ సహజమార్గ సాధన ద్వారా పొందే ఇప్పటి ఆనందం ఇంతకుముందు సాధనల ద్వారా ఎందుకు

పొందలేకపోయానో తెలియజేస్తుందని ఆశతో ఇప్పుడు సమస్త మానవాళి హితం కొరకు వ్రాయబడింది. ఇప్పుడు విని జాగ్రత్త వహించండి. మన సాధన అంతా దివ్య లక్ష్యంతో అనుసంధానమై ఉండాలి. అంతేకాని కేవలం "ఇది చేయాలి, అది చేయాలి" అనే వాటితో మాత్రం కాదు. ఎందుకంటే, నేను ఒక సత్యాన్ని గ్రహించాను. అది ఏమిటంటే, చెయ్యడం అనేదానితో సంబంధం పెట్టుకుంటే, మరి చేయలేకపోతే ఏమి లభిస్తుంది? రెండవది ఏమిటంటే, సాధన యొక్క లక్ష్యం సాక్షాత్కారం కానంతవరకూ మనస్సు ఎక్కడ నిలుస్తుంది? మనస్సు నిలబడి ఉంటేనే కదా, కొంచెం ఆనందపు వాయువుల ఆనందాన్ని అది స్పర్శించడం మొదలుపెడుతుంది. అంతే! అప్పుడింక ఆ ఆనందం యొక్క ఆ స్పర్శయే మన ధ్యాసను మరల మరల అక్కడికే (లక్ష్యంవైపు) తీసుకుపోతూ ఉంటుంది. క్రమంగా మరల మరల దృష్టిని అక్కడకు తీసుకువెళ్ళుతూ ఉండే అవుసరం కూడా ఉండదు. అంతే కాకుండా, అది స్వతహాగానే లక్ష్యంతోపాటు ఉండిపోవాలనే కోరుకొంటుంది. అలా ఉండగా ఒకానొక రోజున దైవ సామీప్యత యొక్క వెచ్చదనం పొంది మన మనస్సు ఉప్పొంగిపోతుంది. నేను ఈ విషయం శ్రీ బాబూజీకి వ్రాసినప్పుడు, "దైవ సామీప్యత యొక్క వెచ్చదనంతోనే నీ మనస్సు తన్మయమైపోతూ ఉండిపోతోంది. మరి ఆ దైవిక కలయికతో నీ దశ ఎలా ఉంటుందో కదా! అప్పుడు పరవశించిపోతావు" అని 'వారు' జవాబు ఇచ్చారు. ఇంకొక విషయం ఏమైంది అంటే, "కాకుంటే / లేకపోతే" అను శబ్దం ఎక్కడ, ఎప్పుడు అంతమైపోయిందో కూడా తెలియదు. ఎందుకో తెలుసా? ఎందుకంటే, సాధన యొక్క యోగం సాక్షాత్కారం అయినప్పుడు నేను గమనించినది ఏమిటంటే, క్రమంగా 'చేయటం'తోపాటు చేయువాని స్పృహ కూడా ఎగిరిపోవటం ప్రారంభమైంది. ఎందుకంటే, చెయ్యటం అనేది లేనప్పుడు చేసేవాని స్థానం కూడా దోబూచులాడుతూ ఉంటుంది. **"దైవిక ధ్యానంలో ఎటువంటి ఆకర్షణ ఉందో గాని, అది 'నేను ఎవరు' అనేది కూడా మరపింపజేస్తోంది"** అని బాబూజీకి వ్రాశాను.

దానికి బాబూజీ సమాధానం– "నీకు మరుపుస్థితి కలిగినందుకు ఈశ్వరునికి ధన్యవాదాలు. అనగా Forget yourself నిన్ను నీవు మరచిపోవటం గురించిన ఈ దశను చూసి నేను కూడా చాలా సంతోషంగా ఉన్నాను. ఇది ఆధ్యాత్మిక క్షేత్రంలోకి ప్రవేశం పొందావు అనే శుభవార్తను అందిస్తోంది" అని వ్రాశారు. ఇంక ఎవ్వరైనా ఏదైనా క్షేత్రంలోకి ప్రవేశం పొందినప్పుడు మార్గమింక దానంతట అదే నిర్దేశించుకుంటూ పోతుంది. దైవాకర్షణ స్వయంగా మన సహజమార్గంగా ఏర్పడి ఎదుట విస్తరించినట్లుగా అవుతుంది. ఇంకేముంది, ఏ అదుపు, ఆటంకం లేకుండా దైవాకర్షణ దిశగా ముందుకు వెళ్ళుతూ ఉండాలి. అప్పుడింక ఒక రోజున ఎక్కడి నుండి అయితే ఆ ఆకర్షణ వస్తుందో, ఆ క్షేత్రం దిశగా (వైపుగా) మన అడుగు వేగంగా పడుతుంది. ఎందుకంటే, (Sweet Divine drink of Devotion) భక్తిరస పానం కొరకైన దాహం తీరనంతగా స్వయంలో కలిసిపోతూ ఉంటుంది. ఆంతరిక మనస్సు ప్రియమైన భగవంతునితో కలయిక కొరకు ఆక్రందనతో "ప్రియుడు ఎక్కడ, ప్రియుడు ఎక్కడ" అని ఎలుగెత్తుతుంది. ఇంతేగాకుండా, అప్రయత్నంగానే ప్రేమతో కూడిన సవాలు విసురుతుంది. ఏమని అంటే, "భక్తి లేకుండా తరింపజేసినట్లయితే అప్పుడు నీవు తరింపజేసిన ఘనుడవవుతావు" అని. అయితే ఈ వాస్తవిక దశ నన్ను ఎందుకు విడిచిపెట్టి పోతోంది? అని మీరు తెలుసుకోవాలని అనుకుంటారు కదా! అయితే వినండి! ఇప్పుడు "నిన్ను నీవు మరచిపో (Forget yourself)" అను స్థితి ఎంతవరకు చైతన్యంగా ఉంటుంది. అందువలన తనకు

తెలియకుండానే 'వారి' వద్దకు చేరాలను ఆకర్షణ, ప్రార్థనలోనే ఆనందపడుతూ "నేను ఇప్పుడు నా వశంలో లేను, కనుక మీరే సంరక్షించాలి" అని తననుతాను అర్పించుకుంటున్నట్లుగా ఉంటుంది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, 'వారి' దివ్య కాంతి నా అస్థిత్వం యొక్క గుర్తింపును (Recognition of Identity) కూడా తనలో విలీనం చేసుకున్నందువల్లనే! ఈ దివ్య కాంతి యొక్క దశ నా అనుభవానికి "నేను ఎవరి కాంతినో వారే నిన్ను జ్ఞాపకం చేసుకున్నారు" అని చెప్పింది. ఇంకేముంది, ఈ పవిత్ర మధుర సందేశం నా కణకణంలోను, రోమరోమంలోను వ్యాపించి, ఆత్మ నృత్యం చేసినట్లు అనిపించింది. ఇంతేగాకుండా, నా ప్రతి కణం "అన్‌హద్ డోలు" (శరీరంలోని ప్రతి కణం ఇష్టుని పేరుతో ప్రకంపించే ఒక ఆధ్యాత్మిక స్థితి) స్పందన ఝుంకారంగా మారి అంతర్ మనస్సును తాకింది. అప్పుడు ఆత్మ, పరమాత్మలో కలిసే సమయం వచ్చింది అను సందేశం వచ్చినట్లుగా అనిపించి ఉప్పొంగిపోయింది. ఈ విషయం శ్రీ బాబూజీకి వ్రాసిన మీదట 'వారి' సమాధానం ఈ విధంగా ఉంది: "నీకు నేనేమి వ్రాయగలను! నీ ఈ స్థితిని చూసి, నేను స్వయంగా ఆనందంతో పులకించిపోయాను. ఆధ్యాత్మిక క్షేత్రంలో దీనిని నేను నా సహజమార్గంలో 'ఆత్మ యొక్క నృత్యం' అని పేరు పెట్టాను. నీవు దిన దిన ప్రవర్ధమానంగా ఆధ్యాత్మిక అభివృద్ధి చెందుతూ, అహంకార రహిత దశలో ఉన్నావనే శుభ సమాచారాన్ని ఈశ్వరుని అనుగ్రహం వలన త్వరలోనే అందిస్తావు" అని వ్రాశారు. నిజం చెప్పాలంటే, నా బంధువులారా! "ఓ బాబూజీ! ఆ అమూల్యమైన దశ యొక్క ఆనందం అందరికీ లభించాలి" అనే ప్రార్థనతో నా హృదయం నిండిపోయింది. దిశలు అన్నీ కూడా సంతోషంపట్టలేక నాట్యం చేస్తూ "వాహ్వా, వాహ్వా (శభాష్, శభాష్)" అన్నట్లుగా నాకు వినిపించింది. ఇది ఎవ్వరిది, ఎటువంటి దివ్య మహిమయో ఇప్పుడు మీరే చెప్పండి! **ధరిత్రిలో ఒక సాధారణ మనిషి రూపంలో సంచరిస్తూ కూడా 'నేను' నుండి ఎల్లప్పుడూ అతీతంగా ఉంటూ, ఈ దివ్య ఈశ్వరీయ దశ యొక్క పరమానందంలో మునిగి ఉన్నట్లు ఉంది ఈ అనుభవం. 'వారు' నన్ను ఎలా జీవింపజేశారో కదా! పాదాలు భూమిని స్పర్శించకుండా ఉంచుతూ, భూమి యొక్క సహజ గుణావగుణాలకు అతీతంగా పోషిస్తూ, 'వారు' నన్ను ఎలా తీసుకు వెళ్తున్నారో కదా!** ఎవరు, ఎలా ఇటువంటి ఆధ్యాత్మిక శ్రేష్ట దశ యొక్క రహస్యాన్ని అర్థం చేసుకుంటారు? ఎవ్వరైతే 'వారి' (బాబూజీ) సహజమార్గం యొక్క భక్తి మార్గంలో, భక్తి రసంలో మునిగి ఉంటూ 'వారి' కమల హస్తాల స్పర్శను పొందుతూ ఉంటారో నిజంగా వారు (అభ్యాసులు) మాత్రమే అర్థం చేసుకోగలరు. అందరి దివ్య సౌభాగ్యాన్ని మేల్కొల్పటానికే ఇటువంటి దివ్య విభూతిని సమర్థ సద్గురువు మన కోసం ఆదిశక్తి యొక్క స్వామి రూపంలో అవతరింపజేశారు.

ప్రియ బంధువులారా! బహుశా ఈ దివ్య ప్రకృతి యొక్క ప్రశ్నకు సమాధానం, నా లేఖిని, నా బాబూజీ యొక్క పరమ కృప ద్వారా అందరికి అందజేయాలని ఎందుకు తొందరపడుతూ ఉందో నాకు తెలియటం లేదు. అయితే వినండి. సృష్టి ఆరంభం నుండి ఇప్పటివరకూ రామావతారం, కృష్ణావతారం ఈ భూమిమీద అవతరించాయి. కాని ఇంతవరకూ ఆధ్యాత్మిక క్షేత్రానికి సంబంధించిన ఏ గ్రంథంలోను, ఎక్కడ కూడా భూమా (అల్టిమేట్), మైండ్ రీజియన్ (మనో మండలం), సెంట్రల్ రీజియన్ (కేంద్రమండలం), బ్రైటర్‌వరల్డ్ (తేజోమండలం), తురీయావస్థ మరియు తురీయాతీత అవస్థల గురించిన ప్రస్తావనే రాలేదు. అయితే తురీయావస్థ, తురీయాతీత అవస్థల పేర్లు మాత్రం చెప్పబడ్డాయి. అయితే ఎప్పుడు, ఎక్కడి వరకు

ఉన్నతి చెందిన తర్వాత ఈ అవస్థ మనకు ప్రాప్తిస్తుంది అని చెప్పటంలో కాని, ఆ దశను గురించి అనగా అనుభూతి విషయంలోగాని గ్రంథాలన్నీ మౌనం దాల్చాయి. కాని ఇప్పుడు సమయ మాసన్నమైంది. ఎందుకంటే, శ్రీరామచంద్ర మిషన్ యొక్క సహజమార్గ సాధనయే దివ్య ప్రకృతి యొక్క ఈ ప్రశ్నకు మానవ మాత్రుల హితార్థం అనుభవపూర్వకంగా వివరించింది. దీనికి కారణం ఏమిటంటే, ఇప్పటివరకు ఏ దివ్య పురుషుడు భూమా (అల్టిమేట్) నుండి అవతరించలేదు కనుకనే. **శ్రీ బాబూజీ కృపతో నేను భగవానులు రాముడు మరియు కృష్ణుడు యొక్క అవతరణల గురించి ఈశ్వరీయ మండలం (గాడ్లీ రీజియన్) యొక్క దశలో వర్ణించాను. అంతేగాకుండా, అనుభూతి ద్వారా ఏ విధంగానైతే బహిర్గతం చేశానో అదే విధంగా ఇప్పుడు సహజమార్గ సాధన ద్వారా ఆరంభం నుండి, ఆధ్యాత్మిక దశలలో ఎక్కడెక్కడికి, ఎలా నా దివ్య విభూతి (దివ్య పురుషుడు) శ్రీ బాబూజీ అనంత దేశానికి తీసుకువెళ్ళారో, వాటి అనుభూతిలోనే ముంచబడిన శబ్దాలను యధాతథంగా పుస్తక రూపం కల్పించటం కోసం దివ్య ప్రకృతి యొక్క ప్రశ్నకు సమాధానం, కేవలం 'వారి' ప్రేరణతోనే నిండిపోయి ఉన్న కారణంగా, అనుభవం అను కాగితం మీద వ్రాయటానికి నా కలం సంసిద్ధమైంది. ఇతర దైవిక ఈశ్వరీయ దశలు మరియు అంతిమ సత్యం యొక్క ప్రత్యక్షతను అందరి కోసం దేదీప్యమానం చేయటానికే నా బాబూజీ నా డైరీలో వ్రాయబడిన దశలకు ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా 'అనంత యాత్ర' పేరుగల పుస్తకం యొక్క అయిదు భాగాలలో అంతిమ సత్యం (అల్టిమేట్) యొక్క అనంత రహస్యాలను మానవులు చదవటానికి మరియు వారికి సహాయపడటానికి విశదం చేశారు.**

దీనికి ప్రధాన కారణం ఏమిటంటే, అంతిమ సత్యం యొక్క ఆదిశక్తితో పరిపూర్ణులైన దివ్య పురుషుడు (Divine Personality) ఇంతకుముందు ఎప్పుడూ ఈ పృథ్వికి తన చరణచుంబన సౌభాగ్యం కల్పించలేదు. అటువంటప్పుడు ఆ దివ్య సహజమార్గంలో వచ్చునట్టి దివ్య దేశాల దివ్య దశల పరిచయం మనకు ఎవ్వరు కల్పిస్తారు? అలా ఇవ్వగలిగేది సమర్థ సద్గురు శ్రీ లాలాజీ సాహెబ్ (ఫతేగఢ్ వాసి) మాత్రమే. వీరిని శ్రీ బాబూజీ మహరాజ్ 'ఆధ్యాత్మిక మహాబలుడు' (Spiritual Gaint) అని తమ రచనల్లో ప్రస్తుతించారు. కాని సాధన విషయంలో మున్ముందు 'వారి' వ్రాత కూడా మౌనం దాల్చింది. చివరకు **'వారి' కృపయే ఈ దివ్య రహస్యాన్ని బహిర్గతంచేసి అందరికీ ప్రకాశవంతం చేసింది. నా పుస్తకాల్లోను మరియు పాటల్లోను దీనిని పూర్తిగా వర్ణించాను. ఎందుకో తెలుసా? ఎందుకంటే, లేఖనం వివశతతో ఉండిపోయింది. (వ్రాయకుండా ఎలా ఉండగలదు అనే భావం) సహజంగానే చేతివ్రేళ్ళు వ్రాయటానికి ఆరాటపడ్డాయి అంటే, దివ్య పృకృతియే లేఖనం (వ్రాత) ద్వారా ఈ రహస్యాన్ని బహిర్గతం చేయాలనుకుంది. అందువల్లనే నేను దీనిని సంపూర్ణంగా వ్రాయగలిగాను. ఎందుకంటే, ఎదుట శబ్దాలను వెదజల్లేవారు సిద్ధంగా ఉన్నప్పుడు వ్రాయకుండా ఎలా ఉంటాను!** ఆదిశక్తి సహితంగా ఇటువంటి దివ్య మూర్తిమత్వం (డివైన్ పర్సనాలిటీ) ధరిత్రిమీదకు అవతరింపజేయటం దివ్య ప్రకృతి (Divine Nature) యొక్క కార్యం. ఆ దివ్య మూర్తిమత్వమే మానవ మాత్రులను ఈశ్వరునితో అనుసంధానంచేస్తూ అంతిమ సత్యం యొక్క ద్వారానికి నమస్కరింపజేయటంతో సమర్థత కలవారు. సోదరులారా! అందువల్లనే శ్రీ లాలాజీ సాహెబ్ సమర్థ సద్గురువుగా పిలువబడ్డారు.

ఇప్పుడు దీనిలోనే దివ్య ప్రకృతి యొక్క ప్రశ్నకు పూర్తి సమాధానం నిబిడీకృతమై ఉంది. అయితే చూడండి! **అంతిమం నుండి ఏ దివ్య పురుషుడు భూమిమీదకు దిగి రానట్లయితే దాని పేరు మరియు అక్కడి స్థితిని ఎవరు చెప్పగలరు? ఇంకా ఇటువంటి శిక్షణ మరియు సహాయం, ఏవైతే అభ్యాసిని శ్రేష్టగతులవైపు దృష్టిని మరల్చటానికి ప్రేరణ మరియు శక్తిని ప్రదానం చేస్తాయో వాటిని ఎవ్వరు సమకూర్చేవారు? ఈ కారణంగానే శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య అవతరణకుముందు దివ్యశక్తి ప్రవాహం మానవ హృదయానికి లభించటం సాధ్యం కాలేదు. అంతేగాకుండా, శ్రీ బాబూజీ దివ్య అవతరణ ధరణిమీదకు వచ్చే మార్గమే మానవుడు అక్కడకు వెళ్ళటానికి సహజమైన మార్గంగా ఏర్పడింది. ఎటువంటి దేదీప్యమానమైన సహజమార్గం 'వారు' చూపారో కదా!** ఎందుకంటే, దివ్య పురుషుడు శ్రీ బాబూజీ యొక్క దివ్య ప్రకాశంతో మన సహజమార్గం సహజంగానే ప్రకాశిస్తోంది. 'వారి' దివ్యాకర్షణ, ఏదైతే మనల్ని మన మాతృదేశం వరకూ చేర్చటానికి సహజమార్గంలో స్వతహాగానే నిండి ఉన్నదో, అది మనల్ని పైకి తీసుకువెళ్ళే ప్రేరణా శక్తితో పూర్తిగా నిండి ఉంది. ఇంకా సర్వశ్రేష్టమైన విషయం ఏమిటంటే, 'వారి' దివ్య కార్యం పూర్తి చేయటానికై, మానవ మాత్రులకు ఈశ్వర ప్రాప్తిని కలిగించి, అంతిమ సత్యం వరకు చేర్చాలను దివ్య సంకల్పం, దివ్యాకర్షణ మరియు దివ్య శక్తితో సంపూర్ణ ధరిత్రి అలంకరించబడి ఉన్నది. ఇప్పుడు ఇంకా వినండి. ఈ దివ్య ప్రకృతి స్వయంగా ఒక దివ్య రహస్యాన్ని వెల్లడి చేయాలని అనుకుంటున్నది.

ఎప్పుడైతే దివ్య విభూతి మానవ హితారంభంకోసమని దివ్య సహజమార్గాన్ని ప్రవేశపెట్టి, ఈ మార్గంలో వారికి ఎక్కడ, ఏమేమి లభించాయోనని తెలుసుకోవటానికి ఒకసారి తిరిగి అటువైపు ముఖం మరల్చి దృష్టి సారించారో, అప్పుడు 'వారి' పరిశోధన గురించిన లేఖనం, ఆ లేఖనాన్ని ఆ ప్రదేశాలకు చెందిన పేర్లతో సరిదిద్ది అలంకరించింది. ఇంత శీఘ్రాతి శీఘ్రంగా అభ్యాసుల యాత్రను తక్కువ సమయంలో ఎక్కడ, ఏ విధంగా మరియు ఎటువంటి శాంతి సహకారంతో, ప్రాపంచికంతో లీనమై ఉన్న మానవ మనస్సును ఈశ్వరునిలో లయ-అవస్థను అనుగ్రహించటానికి, ప్రప్రథమంగా దివ్య హృదయ మండలం (హార్ట్ రీజియన్) యొక్క ఆధ్యాత్మిక యాత్రకు దశల అనుభవం కల్పించి, భక్తిమయ రసాస్వాదనం అనుగ్రహిస్తూనే, మనో మండలం (మైండ్ రీజియన్) యొక్క ఈశ్వరీయ పరమ క్షేత్రంలో మనల్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మొట్టమొదట అభ్యాసుల దైవిక ఉన్నతి కొరకు 'వారి' పరిశోధన గురించి వ్రాయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మొదటి పరిశోధన దైవిక హృదయ మండలం (హార్ట్ రీజియన్) యొక్క విశాల క్షేత్రానిది. రెండవది మైండ్ రీజియన్ (మనో మండలం)కు చెందిన మహనీయ క్షేత్రానిది. ఈ క్షేత్రంలో నేను అనుభూతి చెందినది ఏమిటంటే, ఈ దివ్య మండలం ఆత్మ పరమాత్మలో విలీనమయ్యే దశను తెలియజేస్తుంది. ఈ క్షేత్రంలో జీవనంలేని జీవనం (Lifeless life) యొక్క దశలో శ్రీ బాబూజీ మనకు క్రమంగా లయ-అవస్థను అనుగ్రహిస్తారు. మూడవది ఏమిటంటే, పరమ శ్రేష్టం మరియు అపరిమిత భక్తి, ఇంకా దశల జ్ఞానం అనగా అనుభూతికి చెందిన లయ-అవస్థలో పరిపూర్ణం చేస్తూ సాక్షాత్కారపు హద్దును కూడా దాటిస్తూ మనల్ని ఈశ్వరీయ శక్తి యొక్క ముఖ్య కేంద్ర బిందువులో ముంచి లేదా స్నానమాడించి సత్యపద్ మీద ప్రతిష్టించినప్పుడు నేను వారికి ఉత్తరంలో ఈ దశను గురించి ఇలా వ్రాశాను: "బాబూజీ! నా దశ ఇప్పుడు ఎలా ఉంది అంటే, ఒక నవశిశువును స్నానం చేయించి, పరిశుభ్రపరచి, మరుపుస్థితి (Forgetful State)

యొక్క దివ్య దశలో లయంచేసి సెంటర్ రీజియన్ ద్వారమైన 'సత్యపద్' మీద ప్రతిష్టించినట్లుగా ఉంది. ఇంకా తల్లి అనగా నా బాబూజీ, సెంట్రల్ రీజియన్ అనగా భూమా లేదా అల్టిమేట్‌తో, ఆ స్థానం యొక్క గౌరవాన్ని సంరక్షిస్తూ, తన ఈ శిశువును దానిలో ప్రవేశింపజేయటానికని సమాచారాన్ని ఇవ్వటానికి వెళ్ళినట్లుగా ఉంది" అని వ్రాశాను.

ఇంకొక నిగూఢ రహస్యం కూడా అందరికొరకు ప్రకాశవంతం చేయాల్సియే ఉంది. అది ఏమిటంటే, భూమా లేదా ఆదిశక్తి నుంచి అవతరించిన దివ్య పురుషునితో పృథ్వి అలంకరించబడటం వల్లనే మానవ మాత్రుల దివ్య సౌభాగ్యం మేలుకొంది. ఇప్పుడు వారికి (మానవులకు) సెంట్రల్ రీజియన్ అనగా భూమా యొక్క దివ్య వైభవ కేంద్రంలో కూడా ప్రవేశపెట్టే మార్గమే కాకుండా 'వారు' తమ దివ్య ఈశ్వరీయ ధారా ప్రవాహాన్ని (Transmission) ఇచ్చి, దివ్య పవిత్రతో నింపి, దానిలో ఈదిస్తున్నారు (స్విమ్మింగ్ చేయిస్తున్నారు). ఇప్పుడు సెంట్రల్ రీజియన్‌లో ప్రవేశం యొక్క అర్థం, ఆ దివ్య కేంద్రం యొక్క యాత్రను 'వారు' ఎలా కల్పించారు మరియు అక్కడి ప్రతి క్షేత్రం యొక్క అనుభవ జ్ఞానాన్ని (అనుభూతి) కలిగిస్తూ 'వారు' నన్ను ఎలా తీసుకువెళ్ళారో వినండి. అక్కడి యాత్రా స్థితిలో నేను బాబూజీకి వ్రాసినట్లుగా నేను నా ఇతర పుస్తకాలలో కూడా వ్రాశాను. అది ఏమిటంటే, "బాబూజీ! నాకు ఏమి అనిపిస్తుంది అంటే, తమ దివ్య సంకల్పం, నన్ను అని చెప్పాలో లేదా నా (ఐడెంటిటీ) అస్థిత్వాన్ని మాత్రమే అని చెప్పాలో– దానిని తమలోనికి సంగ్రహించటమే కాకుండా ఒక నావలాగా ఆ విశాల భూమా వైభవ కేంద్రంలో ఈదిస్తూ ఉన్నట్లు ఉంది" అని. అప్పుడు బాబూజీ దీని యాత్రను 'ఈదటం' (Swimming) అని ఎందుకు అన్నారో నాకు అర్థమైంది.

ఇంతేకాదు, ఇంకా ముందున్నది వినండి. ఏమిటంటే, ఒక స్థానంవద్ద నేను ఎటువంటి దశ పొందాను అంటే, బాబూజీ నాకు ఆ క్షేత్రపు తీరం యొక్క స్పర్శను కల్పిస్తూన్నట్లుగా అనిపించి, నన్ను ఏ విధంగా తీసుకువెళ్ళారంటే, మర్యాద పురుషోత్తములు అనగా గౌరవనీయులైనవారు ప్రతి ఒక్కరి మర్యాదను సంరక్షిస్తున్నట్లు ఉంది. అది ఏమిటో కూడా వినండి. అది (Liberated souls) విముక్తాత్మలు ఉండే స్థానమైన దివ్య బ్రైటర్‌వరల్డ్ (తేజో మండలం). ఇంకా ఈ దైవీయ పరమ క్షేత్రం మధ్యవరకు జరిగిన యాత్ర తర్వాత ఎప్పుడైతే ఇంకా ముందుకు తీసుకువెళ్ళారో అప్పుడు బహుశా అనంత శక్తి యొక్క వత్తిడిలేని వ్యాప్తికి చాలా సమీపంలో ఉన్న కారణంగా అసలు నా ఈత కొనసాగుతున్నట్లు కూడా తెలియనే లేదు. (ఇంతటి బృహత్తరమైన ఈ కార్యం అంత చక్కగా 'వారి' ద్వారా జరిగిందని భావం) కాని నా లేఖనం అనంత యాత్ర ఎలా ఉన్నదో అలానే వర్ణించాలి కనుక నా బాబూజీ మహరాజ్ యొక్క సాన్నిధ్యం నాకు తోడుగా ఉండి ఎల్లవేళలా నాకు స్పృహ కలిగిస్తూ ఉంది. సోదరులారా! అప్పుడే ఇది సాధ్యపడింది. దాని ఫలితంగా సాధనకు చెందిన ఆది నుంచి అంతం వరకు **"అనంత యాత్ర"** యొక్క వర్ణన ఇప్పుడు ఐదు భాగాలుగా అందరికీ సమర్పితమైంది. ఇది ఆ దివ్య పురుషుడు శ్రీ బాబూజీకి చెందిన దివ్య పరిశోధనా పరిణామం మూలంగానే జరిగింది. అనుభూతిరసంలో మునిగి ఉంటూ కూడా 'వారి' వరం ఇచ్చే హస్తాల పవిత్రత మరియు దివ్య స్పర్శ పొందుతూ నా లేఖిని ధన్యమై 'వారి' దివ్యచరణాల స్పర్శలోఎలా మునిగిపోయింది అంటే, మళ్ళీ లేఖనం కోసమని 'వారు' దానికి స్పృహ కలిగించినప్పుడే అది సచేతనమైంది. సోదరులారా! సహజమార్గం యొక్క అద్భుత శిక్షణ ఎలుగెత్తి గర్వంగా చెబుతోంది అనగా అనుభవంలో నిమగ్నమై చెబుతోంది.

అప్పుడు కలం వ్రాస్తోంది. ఇప్పుడు ఇది ఆశ్చర్యమే. ఎందుకంటే, లేఖినికి ఏమి వ్రాయాల్సి ఉంటుందో దాని స్పృహను కూడా మన బాబూజీయే కల్పిస్తున్నారు. వాస్తవిక సత్యం ఏమిటంటే, ఆ దివ్య సౌందర్యంలో మునగకుండా 'వారి' విషయంలోగాని లేదా దివ్యానుభూతుల విషయంలోగాని ఎవ్వరు మాత్రం ఎలా వ్రాయగలరు! ఆదిశక్తి యొక్క అనంత క్షేత్రం నుండి అవనిమీద అవతరించేవరకు గల స్థితి అందరి హితం కొరకు ఎంత వీలైతే అంతగా స్పష్టంగా వర్ణించటానికి, దానిని చిత్రం ద్వారా కూడా వివరించటానికి నేను ప్రయత్నిస్తాను.

నాకు ఏమి అనిపిస్తోంది అంటే, నా బాబూజీ, తమ దివ్య దేశాల అన్వేషణను అందరికీ విశదం చేయాలను దివ్యేచ్ఛతోనే ఈ అవనిపైన అవతరించారు. అందుకే నేను అనంత యాత్రలో 'వారు' తీసుకువెళ్ళే ప్రతి క్షేత్రంలో ముఖ్య బిందువు యొక్క యాత్ర, దశల వర్ణనను వారికి నా లేఖలో వ్రాసి పంపుతూ ఉండేదానను. ఇప్పుడు ఆ దశలన్నీ అద్దంలాగా పారదర్శకంగా ఉండి పుస్తకం వ్రాసే సమయంలో నా ఎదుట వెదజల్లబడి ఉన్నాయి. 'వారి' దైవీయ ఇచ్ఛ అన్నట్లుగా 50 సంవత్సరాలకు పూర్వం నేను పొందిన ప్రతి క్షేత్రం యొక్క ముఖ్య దశను నా సమక్షంలో ఎలా ఉంచుతున్నారు అంటే, అనుభవం స్వయంగా తన గురించి చెబుతూ ఉంటే, దానిని కలం వ్రాస్తూ ఉంటుంది. ఎలా అంటే, అవధూతగతి అనగా దేనికైతే తన స్పృహ కూడా ఉండదో అటువంటి దానిని కూడా వ్రాయటం కోసమని చైతన్యపర్చి నా సమక్షంలో ఉంచారు. ఈ దశలో (హార్ట్ రీజియన్) హృదయ మండలపు యాత్రను దాటిన తర్వాత, ఎప్పుడు బాబూజీ దైవీయ విరాట్ హృదయంలో మనకు ప్రవేశం కల్పిస్తారో, అప్పుడు మనం వాస్తవంగా స్పృహను కోల్పోతాము. ఇదే అవధూత గతి వ్యాపించి ఉండే స్థానం. కారణం ఇదే అనిపిస్తోంది. ఏమని అంటే, మన మానవ హృదయాలకైతే ఒక హద్దు అంటూ ఉంటుంది. కాని ప్రాణాహుతి ప్రవాహం పొంది అనుభవం యొక్క చైతన్యం నా లేఖనంలో జాగృతమవుతుంది. కాని దివ్య హృదయంలో ప్రవేశం పొందుతూనే మనం మన నుండి బయటకు వచ్చేస్తాము. అప్పుడింక ఆ దివ్య దశ యాత్రయే మన హృదయం అన్నట్లుగా ఉంటుంది. బహుశా అప్పుడే నేను బాబూజీకి దశ గురించి వ్రాసినట్లు జ్ఞాపకం ఉంది. ఏమిటంటే, **"ఎట్టి మాయ, భయం, భ్రమ మిగలనే లేదు; ఎట్టి పరదా, సంశయం మిగలనే లేదు; అద్దానికి నా రూపం ఏమి తెలియును, నీవు దగ్గరలో ఉన్నప్పుడు 'నేను' ఉండను"** అని. అది నిజమే కదా! నా హృదయంలో 'నేను' ఉన్నంతవరకు "నేను ఉన్నాను" అను భావం యొక్క నీడ ఉండేది. కాని ఎప్పుడైతే నా బాబూజీ నాకు తమ విరాట్ హృదయంలో ప్రవేశం కల్పించారో, అప్పుడు ఆ అద్దంలో (Divine) దైవీయ ప్రతిబింబం యొక్క వ్యాప్తియే ఉండేది. ఒక విషయం వ్రాయాల్సిన అవుసరం ఎంతైనా ఉంది. అది ఏమిటంటే, అప్పుడే నా బాబూజీ నాకు వ్రాసిన ఉత్తరంలో "నీ లయ-అవస్థ ప్రారంభమైపోయినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది" అని వ్రాశారు. అప్పుడే నేను, భక్తి మౌనం దాల్చుతున్నట్లుగాను, నిరంతర స్మరణ 'వారి' స్మరణలో మునిగిపోతూ తాను వేరు అను మాట (ద్వైతం)ను కోల్పోయినట్లుగాను అనుభూతి చెందాను. దివ్య కలయిక కోసం తపన (క్రేవింగ్) మైండ్‌ను వదలి విరాట్ హృదయంలో ప్రవేశం పొందింది అని అనిపిస్తోంది. నేను బాబూజీకి నా ఉత్తరంలో ఈ దశను గురించి ఏమి వ్రాశాను అంటే, "ఎక్కడో బాధ అయితే ఉంది. కాని మందు ఎక్కడ రాయలో తెలియటం లేదు" అని. దానికి 'వారి' జవాబు- "ఇప్పుడు మనో మండలం (మైండ్ రీజియన్)

గురించి ఏమని వ్రాయను! హృదయం బాధను తీసుకొని, విరహ వేదనను కూడా త్రాగి వేసింది. ఇప్పుడు ఇది మాత్రమే వ్రాస్తున్నాను. ఏమని అంటే, 'హృదయంలో ప్రియుని స్వరూపం ఉంది. కొద్దిగా మెడ వంచి చూడు' అని. యదార్థం ఏమిటంటే, నీ హృదయ బాధ నా ఆనందంగా తయారైంది" అని. ఇంతే కాకుండా, 'వారు' ఇంకా ఏమి వ్రాశారంటే, "ఇది ఎంతగా వృద్ధి చెందాలంటే, అది ఆకాశపు ఎత్తును కూడా మించిపోవాలి, అని లాలాజీ సాహెబ్‌ను ప్రార్థిస్తున్నాను" అని. ఇప్పుడు ఇంత కాలం తర్వాత, ఇది వ్రాసేటప్పుడు, ఈ వాక్యం యొక్క అర్థం నా సమక్షంలో ఉన్న దానిని వ్రాస్తున్నాను. ఏమిటంటే, 'వారు' అలా వ్రాసి, నాకు దైవీయ మైండ్ రీజియన్‌లో ప్రవేశం కల్పించారు. హృదయ మండలం (హార్ట్ రీజియన్) యాత్ర తర్వాత ఇక్కడ మనో మండలం (మైండ్ రీజియన్) దశ ఉంది. శ్రీ బాబూజీ మహరాజ్ కృప ద్వారా ఏదైతే వ్రాయబడిందో, అది 'వారి' దివ్య పావన చరణాలకు అర్పితమై, 'వారి' స్పర్శను పొందుతూ ఉన్న నా కలం ద్వారా మానవుల హితం కొరకు ఆధ్యాత్మిక క్షేత్రంలోని దశల యొక్క లోతును కూడా సహజత్వం ఉట్టిపడేలాగ సరళభాషలో ప్రకాశింపజేయాలి అనేది 'వారి' దైవీయ వరం. అది అంతా సంపూర్ణంగా వ్రాయగలిగే దివ్య ప్రసాదంలో మునిగి ఉన్న నా కలం, ఇప్పుడు దేనిలోనైతే యావత్తు ప్రపంచం లేదా సృష్టి అంతర్నిహితమై ఉందో, ఆ మహత్తరమైన మనో మండలం (మైండ్ రీజియన్)లోని విషయాలను అనుభవాల ఆధారంగానే వ్రాయటంలో సమర్థం కాగలిగింది. ఇప్పుడు శూన్య హృదయం యొక్క బృహత్ ఈశ్వరీయ క్షేత్రంలో ప్రవేశింపజేసి, **నా బాబూజీ నన్ను ఎప్పుడు విరాట్ (మైండ్ రీజియన్) మనో మండలంలో ప్రవేశపెట్టారో అప్పుడు నేను వారికి నా లేఖలో ఇలా వ్రాశాను: "బాబూజీ! ఇక్కడైతే కేవలం తమ కృప మరియు శక్తి మాత్రమే నన్ను నడిపించగలవు. నాకు మాత్రం కేవలం తమరే నా ఎదుట కనిపిస్తున్నారు. ఇక్కడ విశ్వం యొక్క సృజనాత్మక శక్తి క్రియాత్మకంగా ఉన్నట్లు ఉంది. అందువలన తమరే నన్ను ఇక్కడ నడిపించగలరు" అని వ్రాశాను. కాని? నా ఉత్తరం వారిని చేరటానికి ముందుగానే 'వారు' నాకు తమ ఉత్తరం పంపించివేశారు. 'వారు' తమ ఉత్తరంలో "నా లాలాజీ సాహెబ్‌ను ఏమి ప్రార్థిస్తున్నాను అంటే, నీకు ఇవ్వబడిన ధైర్యం నిన్ను ఎక్కడా కూడా ఆగి ఉండనివ్వదు. ఇంతే కాకుండా, ఇక్కడ నీ యాత్ర ప్రారంభమైపోయింది కూడా" అని వ్రాశారు. అయితే సోదరులారా! ప్రేమతో నిండిపోయిన 'వారి' దివ్యశక్తి మరియు అభ్యాసులపట్ల 'వారి' ప్రేమ పిచ్చిని చూడండి! ఎలా అంటే, ప్రపంచ పాలనార్థం దైవీయ రచనాత్మక క్రియాన్విత శక్తి అధోముఖంగా (క్రిందివైపుగా) ఉన్నది. దానికి విరుద్ధంగా నన్ను పైకి తీసుకు వెళ్ళుతూ ఉండగా ఒక స్థానం వచ్చింది. అది ఎటువంటి స్థానం అంటే, అక్కడ యాత్ర చేయటానికి తగిన సమర్థత కలిగిన కేంద్రంగా ఉన్నది. వారిలో పొందిన లయ-అవస్థలో దివ్య శక్తి ద్వారా ఈ అద్భుత క్షేత్రంలో నన్ను ప్రవేశింపజేశారు.** ఇంకా వినండి! ఆ తర్వాత 'వారు' తమ ఉత్తరంలో -"బిటియా! నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే, నీ భక్తి కూడా నీలో తన సమాధి చేసుకుని లయ-అవస్థలో ప్రవేశం పొందింది. అటువంటప్పుడు నేను ఎక్కడ శ్రమపడ్డానో నీవే చెప్పాలి. నేనయితే నీకు కొద్దిపాటి ఆధారం మాత్రమే అందిస్తున్నాను. నీవు ఈశ్వరుని అనుగ్రహం వలన ఇంకా పురోగమించాలి. **వేలకొద్దీ సముద్రాల ఈశ్వరీయ జ్ఞానం త్రాగివేసినా గాని నోటి నుంచి 'ఇంకా తీసుకురా, ఇంకా తీసుకురా' అను మాటలు వెలువడునంతగా నీ దాహం పెరగాలి" అని వ్రాశారు. నాకు జ్ఞాపకం వస్తోంది బహుశా అప్పుడే నా లేఖిని ఇది వ్రాయటానికని తపన చెందినట్లు ఉంది. ఏమిటంటే, "తపన అమితంగా పెరిగి తపించిపోతోంది. దాహం అమితంగా**

**పెరిగి దాహాన్నే త్రాగి వేస్తోంది. అన్నివైపులా నిన్నే చూశాను, ఈ విషయం ఏదో క్రొత్తగా ఉంది" అని.** ఇంకొక విషయం కూడా వ్రాస్తున్నాను. ఏమని అంటే, **ఈ అద్భుత దేశంలో యాత్ర చేయగల సామర్థ్యం యొక్క కేంద్రంలో నా అనుభవం కూడా మౌనందాల్చి లయమైపోతూ ఉండేది. కాని లయం కావటానికి ముందు, ఆ రోజు నుంచి ఆత్మ పరమాత్మలో విలీనమైపోయినట్లుగా నేను అనుభూతి చెందాను. ఇంకేముంది, ఈ పేరు, శరీరం మాత్రమే ఉండిపోయాయి. దానికి ఆత్మ స్వయంగా 'వారు'గా అయ్యారు. శరీరం పేరు 'వారి' కుమార్తెదిగా అయిపోయింది.**

ఇప్పుడు ఇక్కడ ఒక దివ్య రహస్యాన్ని కూడా వ్రాయకుండా ఉండలేను. అది ఏమిటంటే, ఎవరైనా **అభ్యాసీ ఉన్నతి చెందుతూ ఈ క్షేత్రంలో ప్రవేశించినప్పుడు అతనికి క్రియాన్విత శక్తి ప్రవాహం ఇక్కడి ఈత (స్విమ్మింగ్) యొక్క వ్యతిరేక గతిలో (Reverse motion) కూడా ఆగనివ్వదు. ఎందుకో తెలుసా? ఎందుకంటే, 'వారి' శక్తి ఇక్కడ నుండి అవతలికి తీసుకు వెళ్ళటానికని ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది. ఎందుకంటే, 'వారు' అందరినీ తీసుకు వెళ్ళటానికే ఆవతరించారు కనుక.** అందువలన అభ్యాసీ ఎక్కడ కూడా ఆగి ఉండలేడు. ఎందుకంటే, నేను ఇంకొక దివ్య రహస్యాన్ని కూడా గ్రహించింది ఏమిటంటే, (మనో మండలం) మైండ్ రీజియన్ యొక్క శక్తికి చెందిన ముఖ్య కేంద్ర బిందువే ఆత్మ పరమాత్మలో కలిసిపోతున్నట్లుగా మనల్ని స్వయంగానే తనదిగా స్వీకరిస్తుంది.

## 5. అంతిమ సత్యపు మధుర స్వరాలు

ఒక నూతన రహస్యాన్ని వెలుగుచూపే సమయంలో నా కలం ఎందుకు స్పృహ కోల్పోయిందో తెలియటం లేదు. అంతిమ సత్యపు దశను కూడా అందరి కోసం ప్రకాశవంతం చేయటానికి మధుర మందహాసంతో నా బాబూజీ దీనిని దివ్య చైతన్యంతో నింపినప్పుడే నా పాట యొక్క ఈ పంక్తి గళమెత్తినట్లుగా నేను గ్రహించాను. అది –

**"శేష్ కా అవశేష్ భీ, చల్మాన్ మె జాకే ఛుప్ గయా।**

(ఎటువంటి ఆశ్చర్యకరమైన అనుభూతి పొందాను అంటే, నేను శూన్యమై (జీరో) మిగిలి ఉండగా, దాని స్థానంలో అవశేషం ఏదైతో ఉన్నదో, అది మాలిక్ కృప ద్వారా బహుమతిగా పొందబడింది. నేను ఈ గీతాన్ని వ్రాస్తున్న సమయంలో ఒక్కొక్క దశ యొక్క చిత్రం నా సమక్షంలో ప్రత్యక్షంకాగా అది విశిష్టమైంది, ఆదిసత్యం అనిపించింది. ఈ ఆదిసత్యం, భూమా యొక్క పలుచని ముసుగు నుండి తొంగి చూస్తున్నట్లు అనిపించసాగింది.)

**"జడ్ సమాధి జడ్ హుఈ, జబ్ రూప్ దేఖా వో నిరాలా"**

(నేను దాటింది జడసమాధి అని తెలుసుకొన్నాను. అకస్మాత్తుగా ఇది ఏమైంది! నా సమక్షంలో శ్రీ బాబూజీగారి దైవిక స్వరూపం ఉండగా అది నన్ను నిశ్చేష్టతను గావించి, వివశను చేయటం వలన, జడ సమాధి కూడా జడమై ఆపైన వేరొక దివ్య స్థితిలోకి దారి తీసిందని తెలుసుకొన్నాను.)

విభ్రాంతమైన అస్తిత్వం (Stunned existence), అస్తిత్వ విహీనమైపోయి చెల్లాచెదరైపోయింది. పృథ్వి యొక్క ఒడి సాటిలేని ఆధ్యాత్మిక పుష్పాలతో సుగంధభరితమైంది. నా ఈ కలం అంతిమ సత్యపు ద్వారాన్ని తాకటంతో మరల మరల చైతన్యవిహీనమై అస్తిత్వవిహీనమైపోయినట్లుగా అయ్యింది. అప్పుడే నా బాబూజీ అంతిమ సత్యం నుంచి వెలువడుతున్న దివ్య తేజస్సులో నా దశను అనుసంధానం చేశారు. ఎందుకో తెలుసా? ఎందుకంటే, నేను దారిలోనే విలీనమైపోకూడదు అని. నా అస్తిత్వవిహీన అస్తిత్వాన్ని అంతిమ సత్యం యొక్క తేజోవంతమైన దివ్య ఒడిలో ప్రవేశం కల్పించారు. ఈ ప్రవేశంతోపాటుగా, **"స్వయంగా అర్పితమైపోయి, 'వారి' దివ్య ఈశ్వరీయ ధారలో మునిగి ఉండి స్పృహ కోల్పోయిన అభ్యాసీ ఎప్పుడు ఇక్కడ వరకు చేరినా, అతని దశ భూమా నుండి వచ్చు తేజస్సులో స్వతస్సిద్ధంగానే యోగం చెందుతుంది" అనే దివ్య వరం ప్రసాదించారు. ఎందుకంటే, 'వారు' అందరినీ తీసుకువెళ్ళటానికే ఈ అవనిమీద అవతరించారు కనుక.** శాశ్వత శాంతికి దివ్యానందమయ అనగా "రుచిలేని ఉప్పు" (లేదా ఉప్పదనంలేని ఉప్పు) దశలో విశ్రాంతిని అనుగ్రహించి, తర్వాత 'వారి' దివ్య ప్రేమతో తడిసిన వరదాన స్వరూపమైన మధుర స్వరం ఏమి చెబుతోందో వినండి– **"నేను ఎవ్వరిని కూడా ఆధ్యాత్మికత కొరకు దీనునిగా ఉంచలేదు"** అని.

**భూమా యొక్క దివ్య అమూల్య రత్నం (బాబూజీ) ప్రసాదించిన ఈ దైవిక వరం పృథ్విని ఎల్లప్పుడూ ఈశ్వరీయ యుగం పేరుతో ధన్యం చేస్తూ ఉంటుంది; దివ్య సౌందర్యంతో అలంకరిస్తూ ఉంటుంది. ప్రతి మానవుని (Heart beat) హృదయపు స్పందన –"వారు లేకుండా ఎవ్వరూ జీవించలేరు, ఈ పృథ్వి ధన్యమైంది" అని పలుకుతూ ఉంటుంది. ఎందుకంటే, దివ్య విభూతి యొక్క అవతరణ మరియు దివ్య ప్రేమ యొక్క మధుర స్వరం ఈ ధరణిని అంతిమ సత్యపు ప్రతిష్ఠ, హోదాలతో గౌరవప్రదం చేసింది.**

అకస్మాత్తుగా, "అంతిమ సత్యపు మధుర స్వరం" పలికిన దానిని నేను విన్నాను. ఏమని అంటే, "చూడశక్యం కానిది నీవు చూశావు. ఇప్పుడు భూమా ద్వార ప్రవేశపు దివ్య దృశ్యాన్ని కూడా చూడు" అని. శాంతి రూపంగా ఉన్న హృదయ ప్రాంగణంలో ఆంతరిక పరమానందం కూడా పరవశించిపోయినట్లు అనిపించింది. హృదయం ఆ దివ్య స్వరాన్ని తనలో ఎలా భద్రపరుచుకుంది అంటే, ఒక రోజున ఆ దైవిక స్వరాలను అందరి హితంకొరకు ప్రకాశింపజేయటానికా అన్నట్లుగా ఉంది. ఒక నానుడి ప్రకారం హృదయంలో కోరిక ఉంటే, శక్తి మరియు భక్తి కలుగుతాయి అను దాని యదార్థతను నేను గ్రహించాను. కాని దీనికిమించి ఇప్పుడు నేను ఏమి గ్రహిస్తున్నాను అంటే, **"దివ్య ప్రేమలో తనదిగా నింపుకున్న ఆకర్షణ ఎలా ఉంటుంది అంటే, అది వాతావరణాన్ని 'నీవు నాకు చెంది ఉన్నావు' అను దివ్య సందేశంతో నింపుతుంది"** అని.

ఒక రోజున ఈ దివ్యాకర్షణయే, మానవుని 'వారి' కొరకైన వ్యథ యొక్క సందేశాన్ని 'వారి'కి చేర్చుతుంది. అందుకే నేడు ప్రేమపూర్వకంగా నిండి ఉన్న 'తల్లి' రూపంలో ఉన్న బాబూజీ అంతిమ సత్యం నుండి ఈశ్వరీయ ధారా ప్రవాహాన్ని తీసుకొని పృథ్వి మీదకు దిగి వచ్చారు. దాని ఫలితంగా నేడు నాలుగు దిశలా ఈశ్వరీయ ధారా (ట్రాన్స్‌మిషన్) ప్రవాహం మావన మాత్రుల హితార్థం పని చేస్తూ ఉంది. కాని సహజమార్గ సాధనలోని ధ్యానంలో మునిగి ఉన్న భక్తి ఎప్పుడు మనస్సును భక్తి రసంతో పరిపూర్ణం చేస్తుందో, అప్పుడు

హృదయం, తనలోని బాబూజీ దర్శనం పొంది వారిని చేరుకోవాలను తపనతో పరవశించిపోయి ఏమని పాడుకుంటుంది అంటే, **"హృదయంలో ఉంది ప్రియుని స్వరూపం, ఎప్పుడైనా కొంచెం తల వంచి చూడు"** అని.

**ఒక నూతన సత్యాన్ని వెలుగులోకి తీసుకు రావడానికి నా కలం ఎంతో అశాంతిగా ఉంది. అది ఏమిటంటే, నా పుస్తకం కలంతో "నీవు నాలో ఏమి వ్రాశావు; ఎలా వ్రాశావు" అని అడిగినప్పుడు అది మోసపోయినదానిలాగా విస్మృత అవస్థలో మౌనంగా ఉండిపోయేది. అలా ఎందుకంటారు? ఎందుకంటే, దివ్య విభూతి (డివైన్ పర్సనాలిటీ) యొక్క దివ్య ప్రేమతో నిండిపోయిన స్వరాలే శబ్ద రచనగా తయారై సహజంగానే పుస్తకంలో పెల్లుబుకుతాయి. ఈ విధంగానే నా పుస్తకం యొక్క నామకరణం కూడా జరుగుతుంది. అంతే కాకుండా, దానితోపాటు మనకు వాత్సల్యపూరితమైన దివ్య ఆహ్వానం కూడా లభిస్తుంది.**

అంతిమ సత్యం యొక్క ఈ మధుర స్వరాలను ఆ అనంత దేశపు యాత్రను చూపించిన తర్వాతనే మరియు దానిని చదివి గ్రహించగలిగే సామర్థ్యం ప్రసాదించటానికి మాత్రమే, నా శ్రీ బాబూజీ నాకు తమ దేశపు యాత్రను అనుగ్రహించారు. ఇంతే కాకుండా, దివ్య విభూతి అవతరణ యొక్క సాక్షాత్కారాన్ని కూడా కల్పిస్తూ నాకు ఈ పుస్తకం **"అంతిమ సత్యపు మధుర స్వరాలు"** వ్రాయగల సామర్థ్యాన్ని అనుగ్రహించారు. 'వారి' ఈ కృప ద్వారానే సత్యత్వం యొక్క సహజ ప్రకాశంతో ఈ పుస్తకం శోభించింది. ఇంకా 'వారి' దివ్య దేశపు యాత్రా వర్ణన చేసే ఈ గీతంతో నా పుస్తకం సజీవంగా నిలిచింది.

## పర్యటన గావించారు బాబూజీ

1. పర్యటన గావించారు బాబూజీ, అద్భుతం వారిది ఇదే,
   చూశాను సత్యం ఏదో ఇక్కడ, రహస్యం 'అసలు'ది అదే.
2. జరగలేదు ఇట్టిది ఎన్నడూ, జరగబోదు మరి ఎన్నడూ
   భూమా ఇచ్చింది ప్రేమతో, రత్నం శ్రీ బాబూజీని
   అలసిపోయినట్లుగా, శ్వాస నీరసించినట్లుగా ఉంది భూమా.
3. ప్రకృతి బాబూని ఒడిలోకి ఎప్పుడు స్వీకరించిందో
   కళ్ళు చెమ్మగిల్లాయి హృదయంలో ఎప్పుడు హత్తుకుందో
   పొదివికొని కొంగులో, బాలుడు బాబూపై అర్పితమైంది.
4. తడిసింది రసంలేని రసంలో, దేశం నా బాబూజీది
   చూశాను సౌందర్యం, స్పృహ కోల్పోయాను, స్వయంగా స్వామిది
   కాంతి అది వ్యాపించింది, సహజ కాంతి యొక్క సౌందర్యమది
5. ఒయ్యార మిది చూసి, ఎవ్వరూ నిలువలేకుండిరి
   జల్లుల ప్రాణాహుతిని, శక్తి నెవ్వరూ భరించలేకుండిరి
   సహజ తుషారములు సహజ సౌందర్యంలో కలిసిపోయాయి.

6. అర్పితం చరణాలకు, అనుభవాలతో కూర్చిన హారములివి
కూర్చారు తమదే అయిన దివ్యత్వపు దారాలతో
జీవితం జీవిస్తోంది, తమ నుంచి వెలుగు పొందుతూ.

7. సమయం ఉవ్వెత్తున ఎగసింది, వికసించింది మహి అంతా
అదృశ్యం మేల్కొంటుంది, సహజ ధార ప్రవహించగా
అంగములు శ్వాసల యోగం, దివ్య ప్రాణాహుతికి చెంది ఉండె.

8. లాలన యుగానికి ఇచ్చాడు నేడు ఈశ్వరుడే స్వయంగా
నూతన చరిత్ర వ్రాసింది సహజమార్గం ఇదే
భూమి శిరముపైన, ఛత్ర ఛాయ లాగున దివ్య జ్ఞాన మదే.

9. వ్రాయటమైనది పుస్తకం, కాగితం, కలం ఏమీ లేకుండానే
అనుభవ కార్య చమత్కారమది, ఏమీ శబ్దాలు వ్రాయకుండానే
లేఖనం కలయికది, ప్రేరణ మాత్రం దానిదే.

10. భూమా హృదయపు ఆనందం పంపింది సందేశం
అందరికి అందజేయాలని 'సంధ్య', సంతసాలు నింపిన కానుక
భూమా ఒడియే అదృష్టంకాగా అభినందనలు అందరికీ
బాబూజీ ఒడియె అదృష్టంగా అయింది, అభినందనలు నాకు.

## పాట సారాంశం

1. ఓ బాబూజీ! తమరు అనంతమైన కృపతో నాచేత తమ దివ్య దేశ పర్యటన పూర్తి చేయించటం అనేది ఒక అద్భుతమే. ఇప్పటివరకు నేను దివ్య దేశమైన భూమా గురించి నా అనుభూతితో కొంచెంగానే వ్రాశాను. కాని నేడు ఈ గీతంలో భూమా గురించిన సత్యాన్ని, అనంత దేశం యొక్క రహస్యాన్ని తమరు ప్రసాదించిన దివ్య దృష్టితోనే వ్రాయగలుగుతున్నాను. దీనిని వ్రాయటానికి తగిన పదాలు, సామర్థ్యాన్ని కూడా తమరే ప్రసాదిస్తున్నారు.

2. నా జీవన సర్వస్వమా! భూమిమీద అవతారాల ఆవిర్భావం అయితే జరుగుతూనే వచ్చింది. కాని భూమాయే మానవ మాత్రుల హృదయాలను దివ్యత్వంతో అలంకరించటానికి ధరణికి ఈ రత్నాన్ని (శ్రీ బాబూజీని) ప్రదానం చేసింది. ఈ విధంగా ఎప్పుడూ జరగలేదు, ఎప్పుడూ జరగదు కూడ. దివ్య రత్నమైన తమ దర్శనాన్ని పొంది భూమా కూడా తనను తాను మరచి, క్షణ కాలంపాటు చలనరహితమైంది.

3. నా బాబూజీ! తమరు ఎటువంటి సాటిలేని దివ్య దర్శనాన్ని నా ఎదుట వ్యాపింపజేశారు అంటే, భూమా ప్రసాద స్వరూపమైన ఈ దివ్య బాల రత్నాన్ని తన ఒడిలో ఉండటాన్ని చూసి, హృదయానికి హత్తుకొన్న దివ్య ప్రకృతి (Divine Nature) యొక్క నేత్రాలు ప్రేమతో చెమ్మగిలినట్లుగా నేను దర్శించాను.

4. ఓ మాలిక్! ఈ ఆధ్యాత్మిక యాత్రలో తమరు అనుగ్రహించిన "ఉప్పదనంలేని ఉప్పు" అను స్థితి యొక్క వాస్తవికతను కూడా తమరే తెలియజేశారు. కొన్ని రాళ్ళు తెల్లదనం వలన ఉప్పులాగే కనిపిస్తాయి, కాని వాటిలో ఉప్పదనం ఉండదు. అలాగే తమ (శ్రీ బాబూజీ) దేశంలో అంతటా పరమానందమే నిండి ఉన్నట్లు ఉంటుంది. కాని నిజానికి ఏ ఆనందం లేదనిపించే స్థితి ఇది. పరమానందంలేని పరమానంద స్థితి ఇది. ఈ దివ్య దేశం రసంలేని దివ్య రసంతో నిండిపోయి ఉన్నది. ఇక్కడ దివ్య విభూతి అయిన తమరే అంతటా వ్యాపించి ఉన్నారు. ఇక్కడి సాటిలేని సౌందర్యం చూసి సృష్టి సౌందర్యం కూడా స్పృహతప్పి కళావిహీనమై పోయినట్లుగా ఉంది అను యదార్థం కూడా నా ఎదుట వ్యాపించి ఉంది. ఈ దివ్య సౌందర్యాన్ని చూసి పరమాత్ముడు కూడా తనను తానుమరచిపోయాడు. ఇంతే కాకుండా, 'తమ' దివ్య దేశంలో వ్యాపించి ఉన్న అనుపమ దివ్య ప్రకాశమే దివ్య విభూతి అయిన తమ బాహ్య సౌందర్యంతో అలంకరించబడి ఉన్నది అని అనుభూతి చెందాను.

5. నా బాబూజీ! భూమిమీద అవతరించిన దివ్య విభూతి అయిన తమ దివ్య శోభా సౌజన్యాన్ని చూసి ఎవరికైనా సరే మనస్సు వసంతమవుతుంది. ఎవరికైన దివ్య ప్రాణాహుతి శక్తి యొక్క మూల ప్రవాహ శక్తిని భరించటం అసంభవం, కాని సహజమార్గం ద్వారా సర్వవ్యాపియైన తమరు, తమ సంకల్ప శక్తి ద్వారా దివ్య ప్రాణాహుతి ధారను సన్నటి జల్లులులాగా సహజంగానే మానవ హృదయాలలో ప్రవహింపజేసి అతిసారళ్యతను ప్రసాదించారు. దివ్యానందం అంతటా వ్యాపించి ఉండి, అందరూ ఆ దివ్య శోభలో మునిగిపోవటాన్ని నేను చూస్తూ ఉన్నాను.

6. ఓ సర్వేశ్వరా! తమ దివ్యత్వానికి చెందిన దారాలతో, తమ కృప ద్వారానే పొందబడిన దివ్యానుభవాల రూపంలోని పూలమాల నేడు తమ పావన చరణాలకు సమర్పించటమైంది. ఇంతకన్నా తమకు నేను ఏమి సమర్పించగలను? తమ దివ్య సౌందర్యం యొక్క ప్రకాశమే నా జీవితానికే వెలుగును ఇస్తున్నది. తమరే నా ప్రాణం.

7. ఓ నా మాలిక్! వాతావరణం అంతా ఉల్లాసభరితమైంది. ధరిత్రి ఆనందంతో పులకిస్తున్నది. తమరు అనుగ్రహించిన సహజ ధార ప్రవహించటంతో జాగృతి చెంది, దైవాన్ని ప్రార్థిస్తూ, ప్రతి అంగం, ప్రతి శ్వాస, దివ్య ప్రాణాహుతిలో అనుసంధానం పొందిన అనుభూతి కలుగుతుంది.

8. నా బాబూజీ! తమ దివ్య దేశపు ఈ రాజ్యాన్ని తెరచేవారు లేకపోవడం వలన ఈ దివ్య దేశపు దివ్య అద్భుతాన్ని వీక్షించునట్టి సౌభాగ్యాన్ని ఇప్పటివరకు ఎవ్వరూ ఎప్పుడూ పొందలేదు. ఏ భక్తుడు అయినా దైవంపట్ల ప్రేమతో మంత్రముగ్ధుడైపోతాడు అనే వాస్తవం ఋజువైంది. కాని నేడు యుగ ప్రవర్తకుని అవతరణ వలన స్వయంగా ఈశ్వరుడే యుగానికి ప్రేమను అందిస్తున్నాడు అనేది నేను చూస్తున్నాను. అంతే కాకుండా, సహజమార్గ విధానం ఆధ్యాత్మికతలో ఒక నూతన తత్వశాస్త్రం అనగా దర్శన (Philosophy) రూపంలో దివ్య రహస్య బహిర్గతానికి చిహ్నంగాను, ఆధ్యాత్మిక యుగానికి జననిగాను అయ్యింది. రానున్న తరాలవారు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందగలరు. సహజమార్గం ఇప్పుడు పృథ్వి యొక్క శిరస్సు మీద ఆధ్యాత్మికతా సూర్యుని దివ్య ఛత్రంగా శోభాయమానమై ఉన్నది.

9. ఓ బాబూజీ! తమ దివ్యావతరణ నేడు అనుపమానమైన ఈ సత్యాన్ని కూడా అందరి ఉపయోగార్థం ప్రకాశవంతం చేసింది. ఏమిటంటే, తమ ప్రేరణతో, అనుభవాల వాణితో, ఏ శబ్దం, కాగితం లేకుండానే రచించాను. తర్వాత చూడగా దివ్యమైన కాగితంలో నా ముందు ఉంచబడిన నా ఆధ్యాత్మిక అనుభూతులు మాట్లాడుతున్నట్లు ఉన్నాయి. అది సర్వత్రా వ్యాపించి ఉన్న దివ్య విభూతి (శ్రీ బాబూజీ) అయిన తమ దివ్య దర్శనం ఫలితమే.

10. దివ్య ప్రేమకు చిహ్నమైన ఓ బాబూజీ! స్పృహయే స్పృహ కోల్పోయిన స్థితిలో ఈ గీతం పూర్తి చేయబడింది. అవని మీద తన సహజ స్వరూపపు అవతరణను గాంచిన భూమా, ఆనందం పట్టలేక సంతోషభరితమైన హృదయంతో దివ్య చైతన్యం ద్వారా ప్రాణిమాత్రుల హితం కొరకు దివ్య కానుకను అందజేయమని చెబుతోంది. ఆ దివ్య కానుకను అందరికీ అందజేయాలని 'సంధ్య' కోరుకొంటున్నది. సోదరులారా! వినండి. అది ఏమిటంటే, "భూమా నుండి పృథ్వి మీదకు శ్రీ బాబూజీ దిగి రావడం వలన ప్రాణిమాత్రు లందరికీ భూమాను స్పృశించే సౌభాగ్యం కలిగింది మరియు ప్రేమాన్వితమైన బాబూజీ ఒడిని పొందే హక్కు, అదృష్టం లభించాయి" అని. ఈ శుభతరుణంలో అందరికీ నా శుభాకాంక్షలు.

మన అభ్యాసులకు ఈ దివ్య కానుక ఇంకా సులభమైనట్లుగాను, సహజమైనట్లుగాను ఉంది. ఎందుకంటే, మనం ఆ దివ్య విభూతి నా శ్రీ బాబూజీ యొక్క ఛత్రం నీడన సంరక్షించబడుతున్నాం కనుక. వాస్తవంగా భూమా యొక్క ఒడి నేడు మనదైపోయింది అనేది దివ్య కానుక రూపంలో నాకు 'వారి' ప్రియమైన దేశ పర్యటనలో గ్రహించాను. ఆ బహుమతితో మనకు దివ్య అదృష్టం లభించింది. ఈ ధరణికి చెందిన ప్రాణులమైన మనవైపు నుంచి, 'వారి' ప్రేమలో మునిగిన అభ్యాసుల వైపు నుంచి, కానుకలు ఇచ్చినందుకు భూమాకు ధన్యవాదాలు తెలుపుతున్నాను కూడ. ఇప్పుడు మన బాబూజీకి పూర్తిగా శరణాగతులమై మనం మౌనం వహించినట్లుగా ఉంది.

------

# PRAYER

O, Master!
Thou art the real goal of human life,
We are yet but slaves of wishes,
Putting bar to our advancement,
Thou art the only God and Power,
To bring us upto that stage.

# ప్రార్ధన

ఓ నాధా !

నీవే మానవ జీవనమునకు యదార్ధ లక్ష్యము,

మా కోరికలు ఆత్మోన్నతికి ప్రతి బంధకములై యున్నవి

నీవే మా ఏకైక స్వామివి - ఇష్టదైవమవు

నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము.